3-8Pg1exHMNWJQE.qxd OK:3-8Pg1exHMNWJQE.qxd 1/1/02 8:08 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

3-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 185 పేజీలు: 12 వెల: 6.50


పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1 5లో

వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం: రాహుల్

## ఒక్క రోజులో 97.54% పింఛన్లు పంపిణీ

### సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒక్క రోజులోనే 97.54శాతం పింఛన్లు పంపిణీ జరిగిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇది తన కెంతో సంతృప్తినిచ్చిందని, మిగిలిన కొద్ది శాతం మంది లబ్దిదారులకు శుక్రవారం మిగిలిన పెన్షన్లు అందించి, నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధిస్తామని నమ్ముతు న్నట్లు తెలిపారు.'ఎక్స్' వేదికగా చంద్ర బాబుచేసిన పోస్టింగ్‌లో ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకటో తేదీనే ఇంటి వద్ద రూ.2,737కోట్లతో 64 మందికి పెంచిన ఫించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజు లో రికార్డు స్దాయిలో పెన్షన్లు అందించినట్లు తెలిపారు.వృద్దులు,దివ్యాంగులు, ఇతర లబ్దిదారులు ఆర్దిక భద్రత తమ బాధ్యత అన్నారు.వృద్దులు, దివ్యాంగులు ఇతర లబ్దిదారుల ఆర్దిక భద్రత తమ బాధ్యత అన్నారు.పెరిగిన పింఛను పేదల జీవి తాలకు భరోసా కల్పిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులందరికి చంద్రబాబు మనస్పూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే, >>2

## మెట్రో రైల్ ఎండిగా రామకృష్ణా రెడ్డి



**విజయవాడ, ఆగస్టు2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ ఎండీగా రామ కృష్ణారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావడంతో ఏపీలో మెట్రోరైల్ ప్రాజెక్టును పట్టా లెక్కించేందుకు సన్నా హాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మెట్రో రైల్‌కు కొత్త ఎండీని ప్రభుత్వం నియమించింది.

## వైఎస్సార్సీనేత వల్లభనేని వంశీ అరెస్ట్



**విజయవాడ, ఆగస్టు2. ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ సీనియర్ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. గన్నవరం దగ్గరలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గన్నవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి ఘటనలో ఆయనను అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి గన్నవరం వస్తుండగా వాహనాన్ని అనుసరించి అదుపులోకి తీసుకున్నారు. వంశీ ఇంటికి సమీపంలోనే పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ నుంచి వేర్వేరు కార్లలో గన్నవరం వస్తున్నట్టుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆయనను పోలీసులు ట్రాక్ చేశారు. వంశీ వేరే మొబైల్ నంబర్ ఉపయోగిస్తున్నాడని పోలీసులకు తెలిసిపోయింది. >>2

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స ఎంపిక

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి విశాఖజిల్లా స్దానిక సంస్దల వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్దిగా బొత్స సత్య నారాయణ ఎంపికయ్యారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహ నరెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి విశాఖజిల్లా వైకాంగ్రెస్‌పార్టీ నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం జగన్ తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్దిగా బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించారు. బొత్స గత ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా పని చేసారు.ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఆయన చీపురుపల్లి నుంచి శాసనసభకు పోటీ చేసి ఓటమి పాలయ్యారు, ఉమ్మడి విశాఖ జిల్లా స్దానిక సంస్దల ఎమ్మెల్సీ స్థానానికి ఆగస్టు 30న ఉపఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 6న నోటిఫికేషన్, అదేరోజు నుంచి ఆగస్టు 13వరకు నామినేషన్ల స్వీకరణ, >>2



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన గవర్నర్ల సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచాలి

### గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ముర్ము

హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రభృతులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** కేంద్రరాష్ట్రాలమధ్య సమన్వయం పెంచుకుంటూ మరింతగా సంక్షేమ పాలన అందించేందుకు కృషిజరగాలని రాష్ట్రాల గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ న్యాయ చట్టాలను అవగాహన చేసుకోవాలని కూడా ఆమె సూచించారు. కేంద్ర సంస్థలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం కూడా రాష్ట్రాలపై ఉందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్రాల గవర్నర్ల సదస్సును రాష్ట్రపతి >>2

## 'క్రడా' పరిధి పెంపు

### గత ప్రభుత్వం తగ్గించడంతో తిరిగి 2015 స్థితికి తెచ్చిన సిఎం చంద్రబాబు

8352 చ.కి.మీ పరిధిలోనే అమరావతి

జాతీయ రహదారులకు అనుసంధానం చేస్తూ ఆరువంతెనలు, ఐకానిక్ బ్రిడ్జి



**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** సీఆర్డీయే (క్రడా)పరిధిని పెంచాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.గత ప్రభుత్వం క్రడా పరిధిని తగ్గించిన పరిస్దితుల కారణంగా చోటు చేసుకున్న అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన నిర్ణయించారు2015లో తమ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబరును అనుసరించే సీఆర్డీఏ పరిది ఉంటుందన్నారు.సచివాలయంలో శుక్రవారం సీఆర్డీయే అథారిటీ 36వ సమావేశ: జరిగింది.గతంలో 130 సంస్దలకు జరిగిన భూకేటాయింపులు,వాటి ప్రస్తుత పరిస్దితిపై సీఎం చంద్రబాబు చర్చించారు.గతంలో భూమి పొందిన వాళ్ళు మళ్ళీ ఎన్ని రోజుల్లో నిర్మాణాలు చేపట్టాలనే అంశంపై లోతుగా అధికారులతో సమగ్రంగా విశ్లేషణాత్మకంగా మాట్లాడారు.మొత్తం 12 అంశాలు ఈ సమీక్షా సమావేశంలో ప్రస్తావించారు.సంపదసృష్టి కేంద్రంగా అమరావతి ప్రాంతాన్ని మార్చే వారికి భూకేటాయింపులు జరపాలని సీఎం సూచించారు.గతంలో జరిపిన భూకేటాయింపులపై పునఃసమీక్ష చేయాల న్నారు.ఆసక్తి చూపించే వారికి,పెట్టుబడులు పెట్టగలిగే సంస్దలకే అవకాశం ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హాబ్‌గా మార్చేందుకు ఎలాంటి సంస్దలను ఆహ్వానిం చాలన్నారు. ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై చర్చించారు.సంస్దలు తమ కార్యాలయాల ఏర్పాటుకు గడువు రెండేళ్ళ పొడిగిస్తూ సమావేశంలో చర్చించారు.దేశంలో టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, అనుపత్రులు అమరావతిలో ఏర్పాటు కావాలన్నారు.2015లో తెచ్చిన జీవో నెంబరు 207 ప్రకారం 8352 చదరపు కిలో మీటర్ల పరిధిలో రాజధాని ఉంటుందని సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో గుర్తించిన విస్తీర్ణమే సీఆర్డీయే పరిధి అని సీఎం స్పష్టం చేసారు. మంగళగిరి పురపాలక సంఘంలో కలిపిన గ్రామాలకు మళ్ళీ వెనక్కితేవాలని అధికారులకు సూచించారు. కుట్రపూరితంగా తెచ్చిన ఆర్-5 జోన్‌పైనా తగిన నిర్ణయం తీసుకుందామన్నారు. నాలుగులైన్లుగా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం. కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఆర్డీయే కోసం 32 కన్సలటెంట్లును తీసుకోవాలని నిర్ణయించారు.హ్యాపీ నేస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. సీఆర్డీయేలో కొత్తగా 778 మంది ఉద్యోగులను నియమించుకుంటామన్నారు. సీఆర్డీయే కోసం 32 మంది కన్సల్టెంట్లును తీసుకోవడానికి అథారిటీ నిర్ణయించిందన్నారు. సీడ్ క్యాపిటల్ >>2

## ఐటిడిఎ, ఐసిడిఎస్‌ల ప్రక్షాళన

### మహిళా శిశు సంక్షేమానికి ప్రాధాన్యం

శిశుమరణాలు తగ్గిస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా, శిశు సంక్షేమశాఖలో మంచి ఫలితాలు సాధించే దిశలో నవ్యాలోచన చేస్తున్నామని, ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సంక్షేమ పథకాలు అందించడమే కాదు,వాటి ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికతో పనిచేయాలని మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సచివాలయంలోని సమావేశం ప్రాంగణంలో శుక్రవారం మహిళా.శిశు సంక్షేమశాఖపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత,మాత శిశుమరణాలు, మిషన్ వాత్సల్య కింద చేపట్టే చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు.గర్భిణులు,బాలింతలకు అమలవుతున్న పథకాలు, పిల్లలకు అందించే పౌష్టికాహార పథకాలపై సమీక్షలో ప్రస్తావించారు. రాష్ట్రంలో మొత్తం 55,607 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు.అందులో ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు 48770 ఉండగా, మినీ అంగన్వాడీలు 6,837 ఉన్నాయని అధికారులు సీఎం చంద్రబాబుకు తెలవపారు.2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వం హయంలో 12,496 కేంద్రాలు నిర్మించాలనే లక్ష్యంతో పనులు మొదలు పెట్టామన్నారు.2019 నాటికి అందులో 6,119 నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. మరో 2800లు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు.అయితే గత ఐదేళ్ళలో అంగన్వాడీ కేంద్రాలపై దృష్టిని పెట్టలేదన్నారు.గత ప్రభుత్వం 2,048 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసి,కేవలం 18 కేంద్రాలనను మాత్రమే పూర్తి చేసిందని అధికారులు వివరించారు.అంగన్వాడీల ఆఫ్ గ్రెడేషన్‌ల్లో కుడా పురోగతి లేదని వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికి 14,597 అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.ఈ కేంద్రాల్లో మరుగుదొడ్లు వెంటనే అందుబాటులోకి రావాలన్నారు.8,455 కేంద్రాల్లో విద్యుత్తు సదుపాయం లేదని,వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో వీలైనన్ని ఉమెన్ హాస్టళ్ళు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు.పథకాలు అందించడమే కాదని,వాటి ఫలితాలు స్పష్టంగా కనిపించేలా శాఖ పనితీరు ఉండాలన్నారు.ఈ మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖలో సమగ్ర ప్రణాళిక సమూల మార్పులు తీసుకునిరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.రాష్ట్రంలో నవజాత శిశు మరణాలను గణనీయంగా తగ్గించే దిశలో ప్రభుత్వ చర్యలుండాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో మంచినీరు, సాగునీరు, విద్యా,వైద్యం తమ ప్రథమ ప్రాధాన్యతాంశాలని స్పష్టం చేసారు..స్త్రీలు,పిల్లల్లో పౌష్టిక విలువలు పెంచే దిశలో ఆహారం,వారి మంచి ఆరోగ్యం ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఐటీడీఏ.ఐసీడీఎస్‌లను కచ్చితంగా ప్రక్షాళన చేస్తున్నామన్నారు.అంగన్‌వాడీ సమస్యలు ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామన్నారు. ఇప్పుడు గిరిజ పాఠశాలల్లో డ్రాప్ అవుట్లు ఎక్కువ అయ్యాయన్నారు. మంచినీరు >>2



శుక్రవారం మహిళా,శిశు సంక్షేమంపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి గుండు సుధారాణి

## విస్తృత స్థాయిలో సౌర విద్యుదుత్పత్తి

### -సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతాంగానికి పగటిపూటే 9గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంధన శాఖ అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఆయా ఫీడర్ల సామర్థ్యాన్ని మోరుగుపరచడంతో పాటు ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి వంటి పరిస్థితులను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెలగపూడి సచివాలయంలో సీఎం విద్యుత్ శాఖపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉందని, ఆ దిశగా ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరాలకు అనుగుణంగా విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ ఉత్తత్తికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీలను పూర్తి స్థాయిలో >>2



శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలిస్తున్న మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బి.సి.జనార్ధన్ రెడ్డి, అధికారులు

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### 3 నెలల్లో జువ్వలదిన్నె హార్బర్ పెండింగ్ పనుల పూర్తిపై దృష్టి

మంత్రులు బి.సి.జనార్ధన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

**బిట్రగుంట, (నెల్లూరు) ఆగస్టు 2 ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్రరోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద నిలిచిపోయిన పనులు, పూర్తయిన పనులను పరిశీలించేందుకు మంత్రి శుక్రవారం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్దకు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) ఘనస్వాగతం పలికారు.అనంతరం మంత్రి జనార్దన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2014-19 ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు, ప్రాజెక్టులు తెచ్చారన్నారు. వాటిలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఒకటన్నారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంతంలో అనేక మంది మత్స్యకారులు ఉపాధి కోల్పోతారనే ముందుచూపుతో చంద్రబాబు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు శంఖుస్థాపన చేశారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం జువ్వలదిన్నె హార్బర్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ హార్బర్‌ను వేరొక ప్రాంతానికి మారుస్తామని చెప్పి మత్స్యకారులను మనోవేదనకు గురి చేశారన్నారు. 5ఏళ్ళ పాటు పనులను ఎక్కడికక్కడ నిలిపివేశారన్నారు. 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయిలో దృష్టి పెటారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి సంబంధిత వర్గాలకు వాటిని అందించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ హార్బర్ వద్ద నిలిచిపోయిన ప్రతి పనిపై అధికారుల వద్ద పూర్తి స్థాయిలో వివరాలు సేకరించామన్నారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. రానున్న మూడు నెలలో పెండింగ్ పనులు ఏ విధంగా పూర్తి చేయాలో కసరత్తు చేస్తామన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను అతి తక్కువ సమయంలోనే మత్స్యకారులకు కానుకగా అందించేందుకు ముఖ్యమంత్రి సంసిద్ధంగా వున్నారన్నారు. దేవాదాయ, ధర్మాదాయ >>2

## అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

### సిఎం చంద్రబాబు

ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.మద్యంపాలసీ.,ఎక్సైజ్ శాఖలో చోటు చేసుకున్న అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మద్యం విధానం రూపకల్పనపై ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్త విధానం రూపకల్పనకు వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఆరు రాష్ట్రాల్లో అధ్యయనం కోసం అధికారులతో కూడిన నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున అధికారులు ఉండనున్నారు. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక , తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు నాలుగు బృందాలు వెళ్లనున్నాయి. ఆయా రాష్ట్రాల్లోని ఎక్సైజ్ పాలసీ, మద్యం షాపులు, బార్లు, ధరలు, మద్యం కొనుగోళ్లు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ఈ బృందాలు అధ్యయనం చేయనున్నాయి. ట్రాక్ అండ్ ట్రేస్ డీఅడిక్షన్ సెంటర్ల నిర్వహణ వంటి అంశాల పైనా దృష్టి సారించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలపై ప్రభుత్వానికి బృందాలు నివేదిక ఇవ్వనున్నాయి. ఈ నెల 12 లోగా నివేదికలు సమర్పించాలని నాలుగు అధ్యయన బృందాలకు ప్రభుత్వం ఆదేశించింది. అక్టోబరు 1 నుంచి కొత్త ఎక్సైజ్ విధానం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోంది.పొరుగు రాష్ట్రాలతో పోల్చిస్తే ధరలు విపరీతంగా పెంచారన్నారు.అయినప్పటికి మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయిందన్నారు.ఎందుకు ఏపీలో భారీ ధరలు పెంచినా, వినియోగం పెరిగినా మద్యంపై ఆదాయం తగ్గిందో అర్దం చేసుకోవాలన్నారు.ఎందుకని ఆలోచిస్తే పెరిగిన ఆదాయం వైకాంగ్రెస్‌పార్టీనేతల జేబుల్లోకి వెళ్ళిందన్నారు.దేశంలో ఎక్కడైనా దొరికే లిక్కరు ఏపీలో లభ్యం కాలేదు.అయిదు టాప్ బ్రాండ్లు తరిమేసారు.చెల్లింపులో ఆలస్యం చేయడం, ఆర్డర్లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో ఆ కంపెనీలను వేదించుకుతిన్నారు.లోకల్ బ్రాండ్లు తీసుకుని వచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవీ అమ్మితే అవే తాగి పరిస్దితికి మద్యం తాగేవారిని తీసుకుని వచ్చారు..మద్యం అనేది ఒక వ్యసనం,పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు.వారి అలవాటును బలహీనంగా మార్చి జగన్ దోచుకున్నాడన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు.దాంతో ఆయా శాఖలను దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. సరైన పాలసీలు తీసుకొచ్చి >>2



## అమరావతిలో భవనాలను పరిశీలించిన ఐఐటి బృందం

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవన సముదాయాలను హైదరాబాద్ ఐఐటీ నిపుణుల బృందం పరిశీలించింది. అనంతరం ఐఐటీ ప్రొఫెసర్లు సుబ్రహ్మణ్యం, మున్వర్ బాషా మీడియాతో మాట్లాడారు. " భవనాల పటిష్ఠత, సామర్థ్యం నిర్ధరణకు మరికొంత సమయం పడుతుంది. భవనాల ప్రస్తుత స్థితి, నిలిచి ఉన్న వర్షపు నీటి ప్రభావం, నిర్మాణ సామగ్రి తాజా స్థితిగతులను అంచనా వేయాల్సి ఉంటుంది. సాంకేతికంగా వాటిని పూర్తిగా పరిశీలించాక ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం. నివేదికకు ఎంతకాలం పడుతుందన్నది ఇప్పుడే స్పష్టంగా చెప్పలేం. సాధ్యమైనంత త్వరగానే ప్రభుత్వం, సీఆర్డీఏకు అందిస్తాం" అని తెలిపారు.

3-8pg2exHMNWJQE.qxd:3-8pg2exHMNWJQE.qxd 1/1/02 8:02 AM Page 1





శుక్రవారం స్పీకర్ ఓంబిర్లాను కలుసుకున్న పలువురు మంత్రులు, ఎంపీలు, జడ్జిలు

# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

>> శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. గత ఐదు ఏళ్లలో ఒక్క ప్రాజెక్టును కూడా జగన్ పూర్తి చేయడానికి ఇష్టపడలేదన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కొన్ని వేల మందికి జీవనాధారమన్నారు. దీన్ని కూడా జగన్ ప్రభుత్వం మంటగలపాలని ప్రయత్నం చేసిందన్నారు. నెల్లూరు జిల్లాలో గతంలో చంద్రబాబు దగదర్తి విమానాశ్రయానికి శ్రీకారం చుట్టారన్నారు. దీన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి నిలిపివేశాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయడంపై తప్ప, పూర్తి చేయడంపై ఏనాడూ దృష్టి సారించలేదన్నారు. నెల్లూరు జిల్లాలో రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, దగదర్తి విమానాశ్రయం, కృష్ణపట్నం పోర్టు వంటి అనేక గొప్ప ప్రాజెక్టులు వున్నాయన్నారు. ఈ జిల్లాకు మూడు జాతీయ రహదారులు అనుసంధానమై వున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నెల్లూరు జిల్లాకు అనేక పెట్టుబడులు వస్తాయన్నారు. ఈ విషయాలన్ని ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు.

**పెండింగ్ పనులపై అధికారులతో మంత్రులు సమీక్ష**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పెండింగ్ పనులపై మంత్రులు రోడ్డు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీద రవిచంద్ర, స్థానిక టిడిపి నేతలు, తదితరులతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో వున్న పనులు, పూర్తయిన పనుల వివరాలన్నింటిపై కూలంకషంగా చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన వివరాలన్నింటిపై రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మెరుగైన బోట్లు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. దీని కోసం ప్రభుత్వం నుంచి ఏమేమి మత్స్యకారులకు చేయగలమో అవన్నీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైన మార్పులు, చేర్పులపై అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు.

# నిద్రలోనే నలుగురు సజీవ సమాధి

## ఏ కాకిగా మిగిలిన మరొక బాలిక ప్రసన్న కూలిన మట్టి మిద్దె

**నంద్యాల, ఆగస్టు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వాగలమర్రి మండలంలోని చిన్నవంగలి గ్రామంలో శేఖరెడ్డి(45) భార్య దస్తగిరమ్మ(38) కూతుర్లు పవిత్ర(16) గురులక్ష్మి(10)మరో అమ్మాయిందగా మొత్తం ఐదుగురు కుటుంబ సభ్యులతో జీవిస్తున్నారు. ఇందులో ఒక బాలిక మాత్రం ప్రొద్దుటూరులో చదువుతుంది. ఇంటాటి తింఇంలో గురువారము రాత్రి భోజనము చేసి ఇద్దరు కుమార్తెలు, భార్య భర్తలు నిద్రించారు. అయితే రాత్రి వివ వర్షీకరించి మృత్యువు వ కుటుంబానికి మిద్దె పై కప్పు రూపంలో పెకిలించింది,మట్టి మిద్దె కావడంతో మొత_ం పై కప్పుము విరిగి వారిమీద పడటం జరిగింది.



దీనితో నలుగురు మట్టి కింద పడి పోయారు. తెల్లవారిన పిదప చుట్టు పక్కల వారు చూసి లబో దిబో అన్నారు. దీనితో గ్రామస్తులంతా కలిసి శిథిలాలను తొలగించి నలుగురుని మారని బయటకు తీశారు. అయితే ఆ కుటుంబంలో మిగిలింది ఒక్క అమ్మాయి మాత్రము నేడు ఆ బాలిక ఒంటరిగా మిగిలి తల్లిదండ్రులు, తోబుట్టువులు కోసం విలపిస్తున్న తీరు అక్కడకు చేరిన వారిని కంట తడి పెట్టిస్తుంది.పోలీసులు కేసు నమోదు చేసుకుని శవపంచానామా చేయించారు.

# ‘క్రడా’ పరిధి పెంపు

>> నిర్మాణం విషయంలో సింగపూర్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని గత ప్రభుత్వం రద్దు చేసిందని మండిపడ్డారు. ఈ విషయంలో తిరిగి సింగపూర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలని నిర్ణయించామన్నారు, రాజధాని నగరం ఎంతవరకు ఉంటే అంతవరకు కరకట్ట రోడ్డు నిర్మాణం ఉంటుందన్నారు. అమరావతిలోని ఈ-5, 11,13,15 రోడ్లను ఎన్‌హెచ్‌కు కలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు.అమరావతికి ఈజర్‌లెర్, ఓఆర్‌ఆర్‌లు ఉంటాయన్నారు. అమరావతిని కొలకత్త చేసేలా కృష్ణానదిపై ఆరు బ్రిడ్జిలు వచ్చేలా చర్యలు చేపట్టనున్నారు.ఈ సమావేశంలో పురపాలక శాఖమంత్రి పి.నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఐకానిక్ బ్రిడ్జిల నిర్మాణంకి చేపట్టనున్నట్లు తెలిపారు.ఆర్-5జోన్ అంశం ప్రస్తుతం కోర్టులో ఉందన్నారు. న్యాయపరిశీలన అనంతరం దానిపై తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు. స్టార్టప్ ఏరియాపై సింగపూర్ ప్రభుత్వాన్ని తిరిగి సంప్రదించాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. సమావేశ నిర్ణయాలను సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

# ఐటిడిఎ, ఐసిడిఎస్‌ల ప్రక్షాళన


>> సాగునీరు, విద్యారి గిరిజన ప్రాంతాల్లో మా ప్రథమ ప్రాధాన్యం అన్నారు.గిరిజన హాస్టళ్లలో వర్షాలు కురిసి నప్పుడు జబ్బులు జారిన పడుతున్నారు. దీనితో ఎన్‌ఎలంను గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వేస్తున్నామన్నారు.544 పాఠశాలలలో వారిని నియమిస్తున్నామన్నారు.ప్రస్తుతం దగ్గరల్లో ఉన్న ఏఎన్ఎంలను డిప్యూటేషన్‌పై హాస్టళ్లకు పంపుతామన్నారు.తనకు ఇచ్చిన శాఖలు చాలా కీలకమైనవన్నారు.శాఖలో ఇబ్బందులుంటే తెలియచేస్తే పరిష్కరిస్తానన్నారు.ఇప్పటికే దార్శనీకుడు చంద్రబాబు క్షణం తీరిక లేకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టారన్నారు.గిరిజన ప్రాంతాల్లో ఎవ్వరికైనా అనారోగ్యం వస్తే డోలీలపై మోసుకుని రావడం ఇప్పటికి ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో చూస్తున్నామన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాలకు అత్యవసరసేవా వాహనాలు ఏర్పాటు చేస్తామన్నారు.అవసరమను బట్టి ద్విచక్ర అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారులు పాల్గొన్నారు.

# విస్తృత స్థాయిలో సౌర విద్యుదుత్పత్తి

>> సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో విస్తృత స్థాయిలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కార్యచరణ అవసరమన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి సరఫరా, యూనిట్ విద్యుత్ తయారీకి అవుతున్న వ్యయం, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. అదే విధంగా కర్నూల్, జల విద్యుత్, సోలార్, విండ్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల త్వరలో అందుబాటులోకి రానున్న విద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితులపైనా సమీక్షించారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ విధానంపై ప్రణాళికలు రూపొందించి చాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పవన్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితులను సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎం కార్యదర్శి ఏ.వి.రాజమౌళి, ఏపీ జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్ కో జె ఎండీకీర్తి ఆరి శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, కెపెంజి ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క రోజులో 97.54% పింఛన్లు పంపిణీ

>> ప్రభుత్వంలో భాగం, ప్రజలకు ఏ మంచి చేయాలన్నా వారే కీలకం,అలాంటి వర్గానికి కూడా ఒకటో తేదినే జీతాలు అందజేసాం, రిటైర్డ్ ఉద్యోగులకు ఫింఛన్ చెల్లించామన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా,అనేక సమస్యలు ఉన్నా రూ.5300 కోట్లు విడుదల చేసి,వారికి దక్కాల్సిన జీతం ఒకటో తేదినే చెల్లించామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉద్యోగులు,అధికారుల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఉద్యోగులతో పనిచేయించుకోవడమే కాదు,వారి సంక్షేమం చూసే,గౌరవం ఇచ్చే ప్రభుత్వం మాది,కలిసి కష్టపడదామన్నారు.రాష్ట్ర భవిష్యత్తును మారుద్దామని పిలుపునిస్తున్నామన్నారు.



చందనా జయరామ్‌తో సీఎం చంద్రబాబు

# చందనా జయరాంకు సిఎం చంద్రబాబు అభినందన

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం ఎంకెపురానికి చెందిన చందనా జయరాం మిస్ యూనివర్స్- ఇండియాకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యారు.ఆమె శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో కలుసుకున్నారు.ఆమెను చంద్రబాబు సముచిత రీతిన సత్కరించి, అభినందించారు. మిస్ యూనివర్స్ ఇండియాలో టైటిల్ గెలుచుకోవాలని ఆకాంక్షించారు. చందనా జయరాం హైదరాబాద్‌లో జరిగిన మిస్ యూనివర్స్-ఇండియా అర్హత పోటీల్లో ఆంధ్రా నుంచి ఎంపికయ్యారు. ముంబయిలో మిస్‌యూనివర్స్- ఇండియా టైటిల్ పోటీలో చందన పాల్గొంటారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డికి గుండెపోటు

## తృటిలో తప్పిన ప్రాణాపాయం

## స్టంట్లు వేసిన డాక్టర్లు

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డికి తృటిలో ప్రాణాపాయం తప్పింది. గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో హుటాహుటిన చేర్పించి శస్త్ర చికిత్స చేసి స్టంట్లు వేసి ప్రాణాపాయం నుంచి వైద్యులు గట్టెక్కించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో జెసి ప్రభాకర్‌రెడ్డికి శస్త్ర చికిత్సలు చేసినట్లు తెలియవచ్చింది. 15 రోజులపాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ శివారులోని ఓ రిసార్ట్‌లో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. జెసి ప్రభాకర్‌రెడ్డికి గుండె నొప్పి రావడంతో సాదాసీదాగా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి గుండెకు సంబంధించి వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఆ పరీక్ష రిపోర్టును బట్టి పరిస్థితి తీవ్రంగా ఉందని



గుండెకు స్టంట్లు వేయాలని వైద్యులు చెప్పడంతో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి స్వయంగా జెసి ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ లోని టిడిపి నేతలు జెసి అస్మిత్‌రెడ్డి, జెసి ప్రభాకర్‌రెడ్డి ఇళ్లల్లో జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉంచితే తాడిపత్రి ప్రాంతం నుంచి అభిమానులు, నాయకులు వస్తారన్న కారణంతో రహస్యంగా ఒక రిసార్ట్‌లో జెసి ప్రభాకర్‌రెడ్డిని ఉంచినట్లు తెలియవచ్చింది. ఓ వీడియో ద్వారా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆరోగ్యం బాగుందని 15 రోజుల పాటు డాక్టర్లువిశ్రాంతి తీసుకోవాలనిచెప్పారని, అందులో భాగంగా విశ్రాంతిలోఉన్నానని,నన్ను కలిసేందుకురావద్దని చెప్పడం గమనించ దగ్గ విషయం.

# అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం విధానం

>> పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చూడటంతో పాటు డీఆడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సల హాలు,సూచనలు ఇవ్వాలన్నారు. తప్పుచేసిన వాళ్ళను కఠినంగా శిక్షిస్తేనే మళ్ళీ తప్పకుండా ఉంటుందన్నారు. మంత్రులు అంతా వారి శాఖల్లోని అవకతవకల్ని బయటకు తీయాలని చంద్రబాబు సూచించారు.మద్యం అమ్మకాల్లో ఇల్లీగల్ కలెక్షన్ల ద్వారానే మొత్తం రూ.3వేల కోట్లుకుపైగా నష్టం జరిగిందన్నారు. రూ.లక్షకోట్ల మద్యం అమ్మకాలు జరిగితే కేవలం రూ.630కోట్లు మాత్రమే డిజిటల్ అమ్మకాలు జరిగాయన్నారు.నాసిరకం మద్యం ద్వారా కిడ్నీ వ్యాధులు 54శాతం, లివరు వ్యాధుల 52శాతం పెరిగాయన్నారు.మద్యం నిషేదిస్తామన్నారు. మద్యం ఆదాయం తాకట్టు పెట్టారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మద్యం కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.

**పౌరసరఫరాల శాఖలో అవినీతి తిమింగాలను వదిలిపెట్టం:** పౌరసరఫరాలశాఖలో అవినీతి తిమింగాలను వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.సచివాలయంలో పౌరసరఫరా శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.గత ప్రభుత్వం హయంలో ఒకే కుటుంబ రేషన్ బియ్యం విషయంలో చేసిన ఆర్థిక అరాచకత్వాన్ని నియంత్రిస్తామన్నారు.దోషులు ఎంతటి వారైన బయటకు లాగుతామన్నారు. పౌరసరఫరా వ్యవస్థను గాటిలో పెట్టే దిశలో మంత్రి నాదెండ్ల చేస్తున్న కృష్టిని సీఎం చంద్రబాబు అభినందించారు. నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో తీసుకుని వచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. బియ్యం, కందిపప్పు,స్టీమ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది.బహిరంగ మార్కెట్లో కిలో కంది పప్పు రూ.160ఉండగా, ఆ ధరను రూ.150కి తగ్గిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు.బియ్యం ధరను రూ.48నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్లు తెలిపారు.తగ్గించిన ధరలను వెంటనే అమలులోకి వచ్చే విధంగా జిల్లా కలెక్టర్లు. జాయింట్ కలెక్టరు.ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర వస్తువులను తగ్గించడం ఇది రెండవ పర్యాయం. ప్రస్తుతం బియ్యం,కండిపప్పు ధరలను అదు పులో చేసిన ప్రభుత్వం ఉల్లి,టమోటో, మం చినూనె చింతపండు ధరలను తగ్గించి విక్రయించే దిశలో చర్యలు తీసుకుంటుంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స ఎంపిక

>> ఆగస్టు 14న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఆగస్టు 16వరకు నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంటుంది. ఆగస్టు 30న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిదిలో విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల మున్సిపల్ కార్పొరేషన్లు, జెడ్పీ, ఎంపీపీ సభ్యులు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. సెప్టెంబరు 3న కోట్ల లెక్కింపు ఉంటుంది.

## వైఎస్సార్సీనేత

# వల్లభనేని వంశీ అరెస్ట్

>> దీంతో వంశీ వాహనాన్ని పోలీసులు గమనించారు. వాహనాన్ని అనుసరించి ఇంటికి సమీపంలోనే అరెస్ట్ చేశారు. కాగా గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసులో వల్లభనేని వంశీ ఏ 71 ఉన్నారు ఈ కేసులో ఇప్పటివరకు 21 మందిని పోలీసులు అరోస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో చాలా మంది దాడికి ప్రోద్బలం ఇచ్చింది వల్లభనేని వంశీయేనని వాంగ్మూలం ఇచ్చారు. దీంతో వంశీని ఈ కేసులో ఏ-1 గా మార్చాలని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయనని అరెస్ట్ చేశారు.

# సమన్వయం పెంచాలి

>> ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతిభవన్‌లో ప్రారంభించారు. జాతీయ లక్ష్యాలు చేరుకునేందుకు నిర్దేశించుకున్న అంశాలను జాగ్రత్తగా పాటించడంలో గవర్నర్లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి సూచించారు. రెండురోజుల సదస్సులో ఆకళింపు చేసుకున్న అంశాలు వారి పనితీరుకు కొంత సాయం చేస్తాయనిగవర్నర్లకు ఎంతో మేలుచేయగలమని ఆకాక్షించారు. కొత్తన్యాయ చట్టాలను అమలుచేయడంద్వారా న్యాయవ్యవస్థలో ఒక కొత్తశకం ప్రారంభించినట్లయిందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు వివిధ కేంద్ర సంస్థలు మరింత సమన్వయంతోపనిచేయాలని, అన్ని రాష్ట్రాల్లోను ఇది అనివార్యం అవుతుందని, అందుకు గవర్నర్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఉన్నత విద్యలో నాణ్యతాప్రమాణాలు పెరగడం మనకు ఎంతో గర్వకారణమని, దీనివల్ల వ్యక్తులు తమంత తాము అభివృద్ధిలోకి వెళ్లేందుకు దోహదం చేస్తుందని, సామాజిక మార్పులు సంభవిస్తాయని, ఆర్థికప్రగతికి దోహదం చేస్తుందని అన్నారు. నిరుపేదలఅభ్యున్నతికి కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందని, సరిహద్దుల భద్రత కీలకంగా పరిగణించిందని అణగారిన వర్గాలు, సుదూర ప్రాంతాల జనావళి అభ్యున్నతికి ఎక్కువ కృషి చేస్తోందన్నారు. యువత అభివృద్ధి, యువత ఆధారిత అభివృద్ధి దేశానికి ఎంతో అవసరమని, నిర్మాణాత్మక ప్రగతికియువత కృషి కీలకం అవుతున్నదన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్‌భారత్‌పై మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజలమధ్య అనుసంధానం పెరుగుతుందని, జాతీయ సమైక్యతను మరింత పెంపొందించేందుకు గవర్నర్లు కృషిచేయాలన్నారు. ప్రారంభ సదస్సులో ప్రధానినరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్‌థంకడ్,కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కూడా హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలమధ్య వారదిగా గవర్నర్లువ్యవహరిచాలని సూచించారు. సామాజిక సంస్థలు, ప్రజలతో తరచూ చర్చిస్తూ అణగారిన వర్గాలకు ప్రభుత్వ సేవలు అందించడంలో కీలకంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రప్రజల సంక్షేమంలో గవర్నర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో మరింత కీలకమవుతుందని ప్రధాని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గవర్నర్లు తరచూ జిల్లాలు, గ్రామాలను సందర్శించి ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకంపెంచాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 03-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి మ.3.51
పునర్వసు ఉ11.58
వర్జ్యం రా.8.27-10.09
దు.ఉ.5.55-7.35
శుభసమయం : ఉ.7.40-8.10
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. వాహనయోగం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మిథునం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. సన్నిహితుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**సింహం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్య పరుస్తుంది. వస్తువుల కొనుగోలు.

**తుల :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**ధనుస్సు:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** కాంట్రాక్టులు దక్కుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సన్నిహితుల సాయంతో ముందడుగు వేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 02/08/2024
M.R.P. ₹.2/-

**SINGAM SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 670017
2nd Prize Rs.7000/- 54603
3rd Prize Rs.3500/-
25609 36372 38339 41532 44119
54570 54954 66699 84562 99572
4th Prize Rs.200/-
1095 1169 1182 1442 1722
2411 5280 5410 8464 9829
5th Prize Rs.100/-
0950 2574 3379 3656 4205
5830 7314 8160 9579 9773
6th Prize Rs.50/-
0156 2312 4424 5692 7295 8583
0310 2334 4456 5786 7297 8594
0315 2618 4664 5861 7540 8689
0411 2715 4856 5971 7696 8750
0638 2815 4885 6052 7774 8854
0719 2817 4934 6139 7833 8909
0780 2995 5045 6215 7841 8967
0790 3195 5101 6385 7941 9143
0870 3400 5127 6450 8149 9227
0946 3508 5240 6466 8170 9302
0973 3600 5322 6547 8239 9461
0975 3631 5440 6572 8245 9509
1035 3652 5451 6741 8257 9700
1330 3660 5619 6760 8288 9732
1347 3851 5650 7023 8289 9963
1516 4237 5667 7039 8299
1783 4291 5679 7205 8549

**KUIL SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 060411
2nd Prize Rs.7000/- 23571
3rd Prize Rs.3500/-
20882 27932 45643 46978 57752
60529 87221 87364 97111 97244
4th Prize Rs.200/-
0263 0359 0673 1409 3181
6561 6648 6699 6915 8182
5th Prize Rs.100/-
0327 1434 2235 3309 3927
5616 5626 7059 8292 8654
6th Prize Rs.50/-
0107 1414 3241 4759 7074 8481
0232 1651 3261 5089 7223 8505
0257 1736 3283 5097 7359 8617
0295 2057 3374 5101 7531 8692
0469 2183 3430 5108 7650 8702
0511 2333 3703 5109 7694 8769
0627 2352 3734 5201 7756 8802
0741 2405 3775 5375 7759 8986
0767 2421 3866 5476 7934 9038
0852 2472 4075 5534 7946 9215
0895 2578 4156 5606 7957 9646
0930 2592 4242 5647 8116 9670
1009 2897 4477 6004 8160 9678
1042 3020 4479 6157 8221 9789
1147 3098 4528 6357 8461 9973
1252 3188 4714 6836 8466
1383 3225 4744 6956 8471

**ROSA SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 619830
2nd Prize Rs.7000/- 29803
3rd Prize Rs.3500/-
11934 17348 19350 21304 26610
30123 63157 73422 91664 93616
4th Prize Rs.200/-
0472 1981 2558 4644 5216
6322 6388 7484 8256 9298
5th Prize Rs.100/-
0080 0260 2062 3316 4569
6458 6824 7755 9213 9290
6th Prize Rs.50/-
0108 1537 2910 4516 6636 8088
0156 1569 2972 4518 6878 8136
0221 1611 3007 4543 6891 8346
0403 1847 3456 4608 7095 8382
0430 1866 3489 5052 7194 8773
0449 1923 3513 5141 7209 8815
0507 1967 3550 5142 7436 8970
0514 2061 3563 5212 7453 9160
0562 2118 3583 5231 7552 9172
0730 2386 3591 5261 7601 9301
0736 2555 3594 5766 7613 9412
0882 2606 3814 6150 7743 9504
1017 2618 3842 6257 7745 9628
1127 2659 4093 6305 7790 9667
1271 2736 4155 6383 7970 9827
1498 2809 4304 6392 8009
1499 2830 4333 6632 8085

**DEAR SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 328412
2nd Prize Rs.7000/- 99060
3rd Prize Rs.3500/-
04120 04257 16186 21790 40956
49990 51572 56735 61314 63783
4th Prize Rs.200/-
0033 0545 1460 2441 2845
3299 4676 4734 4967 8494
5th Prize Rs.100/-
0157 2119 3027 3757 4145
5964 7604 8141 8674 9857
6th Prize Rs.50/-
0012 1394 3310 4274 6216 8559
0180 1740 3350 4327 6487 8671
0192 1891 3352 4337 6577 8730
0480 1915 3414 4457 6640 9006
0490 1963 3515 4871 6761 9044
0510 2047 3559 4904 6889 9212
0532 2071 3574 5132 6904 9499
0559 2168 3641 5150 7294 9565
0855 2381 3702 5161 7358 9577
0904 2445 3722 5417 7605 9588
0912 2653 3761 5685 7824 9621
1049 2899 3776 5713 7825 9753
1201 2970 3931 5790 8131 9769
1254 3055 3974 5803 8449 9789
1256 3109 3987 5982 8478 9945
1290 3165 4008 6046 8484
1353 3297 4044 6141 8548

**THANGAM SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 923819
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
17187 25979 26580 36405 54766
59561 72070 87015 88387 93228
4th Prize Rs.200/-
0231 1660 3456 3771 4347
4361 7080 7263 8114 9153
5th Prize Rs.100/-
1525 2278 3909 4324 5364
5965 6744 7788 8345 9316

**NALLANERAM SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 493658
2nd Prize Rs.7000/- 30834
3rd Prize Rs.3500/-
03792 13107 21869 28501 31601
71599 83321 84885 87318 92124
4th Prize Rs.200/-
0100 1408 2482 2772 4046
4146 5424 6723 9097 9404
5th Prize Rs.100/-
0006 2990 4933 5145 5364
5454 6201 8113 9243 9732

## THE GOVERNMENT OF BODOLAND

Results of 02/08/2024
M.R.P. ₹.2/-

**KUMARAN SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 728952
2nd Prize Rs.7000/- 07470
3rd Prize Rs.3500/-
15411 18282 19325 42167 46456
47711 53179 54674 57888 70164
4th Prize Rs.200/-
0373 0741 2440 3335 3969
4321 4679 5475 5943 8914
5th Prize Rs.100/-
0236 1699 3046 3308 3686
3771 5087 5145 6104 8887
6th Prize Rs.50/-
0085 1627 2774 4300 6533 8372
0089 1643 2797 4426 6553 8654
0447 1650 2832 4466 6789 8687
0537 1881 2945 4734 6939 8701
0668 1926 2989 4784 7116 8747
0706 1977 2992 4881 7319 9063
0723 2203 3058 5207 7323 9100
0816 2231 3440 5364 7608 9177
0831 2344 3446 5469 7917 9293
0885 2381 3545 5623 7973 9373
0896 2393 3606 5749 8002 9404
1040 2571 3738 6063 8003 9675
1112 2623 3808 6164 8118 9764
1224 2629 3847 6182 8189 9902
1244 2685 3915 6184 8233 9936
1388 2687 3971 6290 8286
1434 2750 4279 6412 8330

**VISHNU SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 136701
2nd Prize Rs.7000/- 08693
3rd Prize Rs.3500/-
25022 44897 68405 71638 73996
74578 86784 92501 93185 96888
4th Prize Rs.200/-
1375 1746 2927 4881 6116
6393 6944 7052 8710 8888
5th Prize Rs.100/-
0207 0287 0376 1494 4271
4669 4715 5694 5794 9790
6th Prize Rs.50/-
0025 1625 3411 5282 7239 8918
0156 1631 3454 5963 7382 8999
0208 2099 3483 6063 7583 9091
0226 2131 3527 6236 7662 9387
0329 2172 3864 6306 7721 9515
0360 2186 4119 6348 7735 9573
0454 2430 4155 6416 7760 9601
0472 2597 4241 6432 7785 9637
0566 2891 4249 6474 8041 9638
0835 2919 4499 6565 8156 9772
0855 2951 4541 6815 8307 9781
0877 3036 4552 7069 8376 9920
0966 3267 4764 7083 8406 9927
1116 3268 4919 7119 8426 9948
1181 3280 5177 7136 8517 9998
1396 3317 5184 7178 8750
1489 3386 5235 7208 8867

**SWARNALAXMI SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 638109
2nd Prize Rs.7000/- 84710
3rd Prize Rs.3500/-
16424 27501 38566 49195 49370
51235 51806 62840 73935 95996
4th Prize Rs.200/-
0941 1224 1693 2278 3070
3648 5394 8360 9304 9863
5th Prize Rs.100/-
0170 0338 0626 1826 2400
3394 3816 4066 4109 5240
6th Prize Rs.50/-
0056 2459 4234 5232 6322 9077
0070 2639 4457 5290 6498 9101
0518 2686 4495 5291 6843 9200
0529 2748 4591 5460 6893 9221
1198 2767 4596 5557 6928 9227
1199 2878 4634 5626 6939 9340
1284 2901 4656 5689 7134 9379
1403 3043 4746 5784 7196 9411
1576 3186 4755 5855 7458 9431
1625 3223 4881 5953 7617 9563
1710 3575 4882 5975 7747 9621
1756 3609 4894 6074 8124 9674
2064 3737 5006 6087 8414 9828
2070 3756 5017 6112 8454 9831
2077 3786 5045 6198 8515 9859
2093 3843 5191 6254 8780
2238 3925 5216 6294 8954
6th Prize Rs.50/-
0027 1135 3023 4562 6122 8116
0037 1140 3076 4691 6197 8289
0099 1176 3123 4697 6244 8507
0129 1254 3243 4707 6616 8549
0328 1287 3306 4790 6787 8622
0331 1501 3322 5172 6812 8775
0416 1620 3492 5204 6886 9020
0597 1682 3585 5256 7086 9311
0623 2088 3686 5335 7191 9527
0660 2246 3736 5392 7212 9707
0666 2426 3750 5633 7317 9710
0764 2565 4170 5682 7338 9715
0872 2622 4181 5835 7657 9815
0882 2644 4236 5891 7773 9959
0965 2776 4312 5917 7904 9974
0976 2777 4456 5942 7993
1068 2955 4550 6046 8054

**LION SERIES Dr No:5**
1st Prize Rs.100000/- 859914
2nd Prize Rs.7000/- 72229
3rd Prize Rs.3500/-
15101 26282 26841 37160 37979
48970 61290 83127 83988 94593
4th Prize Rs.200/-
0227 0623 1085 4986 5298
6679 6877 8888 9005 9698
5th Prize Rs.100/-
0046 0290 0567 2286 2400
4161 4270 7073 8292 8966
6th Prize Rs.50/-
0075 2025 3620 5440 6871 8058
0082 2041 3732 5528 6939 8228
0455 2043 3733 5782 6971 8394
0714 2088 3896 5784 7009 8401
0748 2152 3919 5807 7230 8487
0754 2192 3943 6066 7235 8530
0797 2203 4154 6189 7518 8579
0803 2289 4264 6197 7587 8655
0874 2449 4394 6243 7604 8704
1108 2548 4509 6335 7691 8793
1213 2564 4652 6431 7704 9264
1505 2793 4764 6585 7711 9268
1580 2820 4879 6593 7892 9456
1595 2929 4924 6601 7900 9678
1715 3077 5204 6649 7910 9889
1749 3080 5244 6681 7912
1796 3272 5280 6829 7967
6th Prize Rs.50/-
0065 1828 3437 4888 6483 8970
0187 1992 3752 5026 6571 9067
0307 2079 3818 5163 6592 9126
0558 2148 3840 5232 6862 9222
0615 2169 3963 5376 6879 9374
0866 2313 4014 5396 7027 9436
1077 2348 4089 5435 7097 9438
1106 2454 4110 5472 7180 9464
1300 2455 4126 5558 7984 9605
1333 2646 4234 5814 8130 9615
1356 2712 4299 6039 8221 9657
1376 2803 4373 6042 8222 9664
1560 2844 4442 6102 8428 9851
1592 2899 4612 6215 8562 9956
1617 2906 4672 6327 8589 9967
1676 2932 4812 6369 8808
1708 3254 4833 6383 8834

## చంద్రబాబు ప్రజావేదిక నిర్వహించిన తీరు భేష్

**- సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి**

**మడకశిర టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త** ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై సిడబ్ల్యూసి సభ్యులుఎన్.రఘువీరారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. హంగు ఆర్భాటం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. శుక్రవారం ఈ మేరకు రఘువీరారెడ్డి తన గ్రామంలో ఒక వీడియోను విడుదల చేశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా మడకశిర సమీపంలోని కె.గుండుమల గ్రామాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ కార్యక్రమానికి బలవంతపు జన సమీకరణ చేయకుండా ప్రజలతో నేరుగా మాట్లాడి, జనం స్థితిగతులను తెలుసుకోవడం అభినందనీయం అని రఘువీరారెడ్డి తెలిపారు. పది సంవత్సరాలుగా మడకశిర నియోజకవర్గ ప్రజలు అనేక సమస్యలను భరిస్తూ వచ్చారని, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పిస్తూ పలు హామీలు ఇవ్వడం సంతోషకరం అన్నారు. ప్రధానంగా వక్క రైతులకు తాగునీరు, సాగునీరు సమస్య పరిష్కారానికి ఉపాధి అవకాశాలు కల్పన చేసి, వలస వెళ్లిన కూలీలను తిరిగి మడకశిరకు రప్పించే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబునాయుడు చెప్పడం మరింత సంతోషకరమన్నారు.



## అవయవదానం చేసిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం

**- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరగాలి, జీవన్ దాన్‌తో మరొక వ్యక్తికీ పునఃజన్మ నివ్వచ్చునని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. జీవన్ దాన్ ఆధ్వర్యంలో జాతీయ అవయవదాన వారోత్సవాల్లో భాగంగా అవయవదానంపై అవగాహన సదస్సును విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ సమాజానికి మంచి చేయాలన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని, అవయవదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శరీరం శాశ్వతం కాదని, ఎప్పటికైనా మట్టిలో కలిసిపోతుందని, అదే అవయవదానం చేస్తే ఒక్కొక్కరు 8 మందికి ప్రాణదానం చేయవచ్చున్నారు. దేశంలో కొన్ని మతాచారాలు ప్రకారం అవయవదానం చేస్తే జీవుడు దైవంలో ఐక్యం అవ్వడనుకుంటున్నారని కాని సాటి మనిషి ప్రాణం నిలబెడితే ఆ దైవం కూడా వారి వెంట ఉంటాడని గుర్తు చేశారు. తీసుకోవడానికి లేని ఇబ్బంది ఇవ్వడానికి ఎందుకు అడ్డం వస్తుందని ప్రశ్నించారు. సమాజం కోసం పాటు పడిన మహోన్నత వ్యక్తులను ఇప్పటికీ మనం గుర్తుచేసుకుంటున్నామన్నారు. వారి బాటలోనే మనం నడవాలని నలుగురికి సాయపడాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చిన ఘనత జగన్ మూటగట్టుకున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దశాబ్ద కాలంకు పైగా నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో దాతలు ముందుకు వస్తున్నారని అలాగే అవయవదానంపై అవగాహన కల్పించి దాతల సంఖ్య వందల నుండి వేలకు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం అవయవదానం చేసిన కుటుంబ సభ్యులను వేదికపై మంత్రి చేతుల మీదుగా ఘన సత్కారం చేశారు. ముందుగా విజయవాడ పట్టణంలోని ఏలూరు లాకుల నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు వాలంటీర్లు పట్టణంలోని వైద్యకళాశాలల పారా మెడికల్ స్టాఫ్ నర్సింగ్ స్టాఫ్ వాకథాన్ నిర్వహించారు. కార్యక్రమంలో జీవన్ దాన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, గుంటూరు, విజయవాడ జీజీహెచ్ సూపరిండెంట్లు డాక్టర్ వై. కిరణ్ కుమార్, డాక్టర్ డి.వెంకటేశ్వరరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

## నిర్దేశిత సమయానికి దర్శనానికి రండి

- తిరుపతిలోనూ భక్తులకు తిరుమల సమాచారం
- టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు,వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం పలు రకాలుగా టిక్కెట్లు,టోకెన్లు కలిగిన భక్తులు తిరుమలకు నిర్దేశిత సమయం ప్రకారమే క్యూ లైన్లలోకి చేరుకోవాలని టిటిడి ఇఒ జె, శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. ముఖ్యంగా సర్వ దర్శనం ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు పెద్దసంఖ్యలో ముందుగానే తిరుమలకు చేరుకుని ఆరుబయట వేచివుండి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేగాక కొందరు భక్తులు సాధారణసర్వదర్శనంలో ముందుగానే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుని గంటల తరబడి నిరీక్షిస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈనిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా భక్తులు సమయపాలన పాటించాలని సూచించారు. శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఇఒ కార్యక్రమం అనంతరం తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతో వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, క్యూలైన్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు టోకెన్లను, సూచించిన సమయాన్ని తనిఖీ చేశారు. భక్తులు ముందుగా తిరుమలకు చేరుకుని ఇబ్బందులు పడకుండా తిరుపతి స్థానిక ఆలయాల సందర్శన ,తిరుమలలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చని తెలిపారు. క్యూకాంప్లెక్స్‌లో భక్తులతో మమేకమై మాట్లాడారు. ఎన్నిగంటలకు కంపార్టుమెంట్లలోనికి చేరుకున్నారు, వారికి సకాలంలో అన్నప్రసాదాలు, పాలు, కాఫీ అందాయా అని తెలుసుకున్నారు. తిరుమలలో భక్తుల సమాచారం. దర్శనం వివరాలు ఇప్పటికే ఐదు భాషల్లో ప్రసారం చేస్తున్నామన్నారు. తిరుపతిలో అలిపిరి, భూదేవి కాంప్లెక్స్, విష్ణునివాసం, శ్రీనివాసం ప్రాంతాల్లో కూడా ఈ ప్రసారం ప్రకటన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

శుక్రవారం సాయంత్రం వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో ఉన్న సదుపాయాలను తనిఖీ చేశారు.

కంపార్టుమెంట్లలో ఉన్న ఉచిత టెలిఫోన్ సదుపాయం, ఎస్వీబిసి ప్రసారాలు, ఎన్ని గంటల సమయం పడుతుంది అనే వివరాలు పై క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ తనిఖీల్లో ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, కేటరింగ్ అధికారి శాస్త్రి, ఏవిఎస్ఒ సాయిగిరిధర్ ఉన్నారు.

## సిఎంను ఒప్పించి ప్రత్యేక నిధులు సాధిస్తాం

### పారిశుద్ధ్యం, రోడ్లకు అత్యధిక ప్రాధాన్యత:ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని శుక్రవారం శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పట్టణంలోని ప్రధాన మురుగునీటి కాలువ అయిన ఓటేరు కాల్వను శాసనసభ్యుడు అధికారులతో కలసి పరిశీలించారు.శ్రీకాళహస్తిలో పారిశుద్ధ్యంకు సంబంధించి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే పుణ్యక్షేత్రంలో పనులకు రూ.59.75లక్షల నిధులు ప్రత్యేక గ్రాంటుగా మంజూరు చేసారని ఎంఎల్ఏ వివరించారు.

**ఓటేరుకాలువ పరిశీలన:** శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలోని మురుగునీరు,వరదనీరు స్వర్ణముఖిలో కలవటానికి ఓటేరు కాలువ ప్రధాన మార్గం ఈకాలువను శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, కమిషనర్ ఎం.రమేష్‌బాబు, ఇంజనీర్లు సింధూ, లలిత రాజకీయ పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు. కాలువ ఆక్రమణలకు గురి కావటం గుర్తించారు. కాలువపై నిర్మాణాలు రావటం కాలువ తీయటానికి వీలు లేని పరిస్థితిని గుర్తించారు. అలాగే మురుగునీటి కాలువల్లో సిల్టు నిండి పోవటం, ప్లాస్టిక్ వ్యర్థాలు నిండటంను ఆయన గమనించారు. సినిమావీధి నుంచి చెంబేడు కాలువ, కన్నలి కాలువ వరకు ఆయన సుమారు రెండు కిలో మీటర్లు బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్, కమిషనర్ ఎం.రమేష్‌బాబు, మున్సిపల్ డిఇఇ,ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. ఓటేరు కాలువ జంక్షన్ ఇటు కన్నలి చెరువుకు మరో వైపు చెంబేడు కాలువకు వెళ్ళు నీటిని పరిశీలించారు.

**ఎన్నికల నాటి హామీ నెరవేర్చుతున్నాము:** కాలువను దుస్థితిని గుర్తించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇక్కడ ప్రచారానికి వెళ్ళినపుడు ప్రజలు కాలువ ఉప్పొంగి పొర్లుతుందని వర్షం వస్తే కాలువ ఉప్పొంగి తాము పడవల్లో తేలి నట్టుంటున్నామని ప్రజలు మొరబెట్టుకున్నారన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని తాను గెలిచిన తరువాత సమయం దొరికినపుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన వెంటనే మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ద్వారా ప్రత్యేక గ్రాంటుగా రూ.59.75లు మంజూరు చేసారన్నారు. ఈ నిధులతో నెల రోజుల లోపల కాలువను శుభ్రం చేస్తామన్నారు. 6.5 కిలో మీటర్ల కాలువను యుద్ధ ప్రాతిపదికపై కాలపరిమితితో చేపట్టామన్నారు. పనుల్లో నాణ్యత,జవాబుదారితనంతో నిర్వహించుటకు పనులు జరిగే సమయంలో డ్రోన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. అలాగేమున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్లు గతుకులమయంగా మారాయన్నారు.వాటిని గుర్తించి అత్యవసరంగా మరమ్మత్తులు చేపట్టుటకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్,తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్,రావిళ్ళ మునిరాజానాయుడు, కంఠా రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మిన్నల్ రవి,మైనారిటి నాయకులు షాకీర్ అలి,జిలాని,కాసరం రమేష్, పాల్గొన్నారు.



ఓటేరు కాలువవీధిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## బాలికపై స్కూల్ కరస్పాండెంట్ లైంగిక వేధింపులు

**- కుట్ర అంటున్న కుటుంబ సభ్యులు**
**- కేసు నమోదు చేసిన పోలీసులు**

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త ప్రతినిధి** మైనర్ బాలికపై లైంగిక వేదింపులకు పాల్పడిన సంఘటన శుక్రవారం నగరంఓల సంచలనం సృష్టించింది. వివరాల మేరకు.. స్థానిక లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ ఆంజినేయులుగౌడ్ నాలుగవ తరగతి చదువుతున్న ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులకు సమాచారం అందింది. సదరు బాలిక యధావిగా శుక్రవారం పాఠశాలకు హాజరైంది. అయితే చూడటానికి వచ్చిన తన పిన్ని వద్ద ప్రిన్సిపాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడని చెప్పింది. దీంతో బాలిక పిన్ని వెంటనే టూటౌన్ పోలీసులకు సమాచారం అందించింది. వారు వెంటనే ఆంజినేయులు గౌడ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థి సంఘాలు పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. అయితే ఈ విషయంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. దాదాపు 80 సంవత్సరాల వయసు గల తమ తండ్రి ఇన్నేళ్ల విద్యా చరిత్రలో ఎలాంటి మచ్చా లేదని ఆంజినేయులు గౌడ్ పెద్దకుమారుడు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కొందరు తమ విద్యా సంస్థను అమ్మాలని డిమాండ్ చేశారని, అందుకు ఒప్పుకోకపోవడంతోనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## దివ్యానుభూతి కలిగించేలా తిరుమలయాత్ర

**-సెప్టెంబర్ నెలాఖరుకు బ్రహ్మోత్సవాల పనులు పూర్తి -ఐటి వ్యవస్థ మరింత బలోపేతం -'డయల్ యువర్ ఇఒ'లో శ్యామలరావు**

**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుప్రాంతాల నుండి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు తిరుమలయాత్ర ఒక దివ్యానుభూతి కల్పించేలా కృషి చేస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. రోజువారీగా కొండకు వస్తున్న లక్షమంది భక్తులకు టిటిడి అందిస్తున్న స్వామివారి దర్శనం, వసతి, ఇతర సౌకర్యాలు మరింత మెరుగ్గా కల్పించేందుకు కృషి జరుగు తోందన్నారు. అందరి సమన్వయంతో భక్తులందరికీ ఒక దివ్యానుభూతి కలిగేలా చూస్తామన్నారు. అక్టోబర్‌లో 4వతేదీ నుండి మొదలు కానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు తొలిసారిగా శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం చక్కగా నిర్వహించారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు సంయమనంతో సమాధానమిచ్చారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, విజిలెన్స్‌వింగ్ వివిఎస్ఒ రామ్‌కుమార్,డిప్యూటీ ఇఒలు లోకనాథం, పి.హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చేపట్టిన ఈ కార్యక్రమానికి ముందు భక్తులనుద్దేశించి ఇఒ శ్యామలరావు మాట్లాడారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు సేవచేసేందుకు ఇటీవల టిటిడి ఇఒగా బాధ్యతలు స్వీకరించడం తన పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యా యన్నారు. సెప్టెంబర్‌నెలాఖరుకు ఈ పనులు పూర్తవుతాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఈనెల 15వతేదీ నుండి 17వరకు స్వామివారికి సాలకట్ల పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఆలయంలో పరిచారకులు, అర్చకులు,యాత్రికులు, సిబ్బంది వల్ల తెలియక కొన్ని దోషాల నివృత్తికి ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు స్వామి వారి పుష్కరిణి శుద్ధిచేసే పనులకు మూసి వేయడం జరిగిందన్నారు. ఇంకా గత నెల రోజులుగా తిరుమలలో తీసుకు వచ్చిన మార్పులు, భక్తులకు సౌలభ్యంగా చేపట్టిన సౌకర్యాలు గురించి ఇఒ వివరించారు. క్యూలైన్లలో నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దళారులను ఏరివేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హోటళ్లలో భక్తులకు సరసమైన ధరలకు రుచికరమైన ఆహారాన్ని అందించడమే టిటిడి లక్ష్యమని ఇఒ వెల్లడించారు. లడ్డూల నాణ్యత పెంచుతున్నామన్నారు. ఐటి వ్యవస్థను బలోపేతం చేసి ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవలు మరింత సులభంగా అందుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భక్తులు క్యూలైన్లలో వేచివుండే సమయాన్ని తగ్గించేందుకు కూడా ప్రణాళికలు రూపొందించామన్నారు. శ్రీవారి భక్తులకు నాణ్యతతో, రుచికరంగా అన్నప్రసాదాలు అందిస్తున్నామన్నారు. గత జులై నెలలో 22.13 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హుండీ కానుకల ద్వారా 125.35కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.08.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

VIJAYANAGARAM VIZAG : VIJA-41604.
VIZAG : VIZA-58230, VIZA-73249, VIZA-80599, VIZA-29707, VIZA-91784, VIZA-94033, VIZA-24746.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

**PUBLIC NOTICE**

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.08.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple , Near Income Tax Office, Palakonda Road, Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

SRIKAKULAM OBS : SRIK-93847, SRIK-47201, SRIK-75813, SRIK-47176, SRIK-21299, SRIK-82087, SRIK-80717, SRIK-53918. SRIKAKULAM VIZAG : SRIK-33389, SRIK-72686, SRIK-19941, SRIK-24413, SRIK-49403, SRIK-23653, SRIK-58257, SRIK-77547, SRIK-81570.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

## అక్రమ ఇసుకపై 'సుప్రీం' విచారణ 31కి వాయిదా

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ హయంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.ఈ అంశంపై తాజా నివేదికలతో ఏపీ ప్రభుత్వం,కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అఫిడవిట్లు దాఖలు చేసాయి.అనంతరం సుప్రీంకోర్టు విచారణను ఆగస్టు 31కి వాయిదా వేసింది.ఇప్పటికే 8 జిల్లాల్లో తనిఖీలు జరిపామని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అఫిడవిట్‌లో పేర్కొంది. తనిఖీల్లో తేలిన విషయాలన్ని కోర్టు ముందు ఉంచామని అదనపు సోలిసిటర్ జనరల్ తెలిపారు.ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన జేపీ వెంచర్స్‌ను వదిలిపెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## కొనసాగుతున్న జాతీయ స్పేస్‌డే కార్యక్రమాలు



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 2 ప్రభాతవార్త** ఇస్రో షార్ ఆధ్వర్యంలో దేశంలోని కొన్ని ముఖ్య పట్టణాల్లో జరుగుతున్న స్పేస్‌డే కార్యక్రమాలు ఇంకా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ ఉత్సవాలలో భాగంగా తడకు సమీపంలోని తమిళనాడుకు చెందిన తిరువళ్లూరులో ముగింపు ఉత్సవాలు పూర్తి చేశారు. ఇప్పటికే పుదుచ్చేరి, ఒరిస్సా, గుంటూరులలో కార్యక్రమాలు జరిపారు. ఆగస్టు 23న ఇందుకు సంబంధించి జాతీయ స్థాయిలో ఘనంగా ఈ కార్యక్రమాలు జరపనున్నట్లు, ప్రధాని మోడీ ముఖ్య అతిథిగా పాల్గొనేలా కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమానికి శ్రీహరికోటలోనూ ఏర్పాట్లు చేస్తున్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించండి

### -'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల ఫిర్యాదులు



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తెలంగాణాప్రాంతం నుండి వస్తున్న భక్తులు తెస్తున్న ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలు అనుమతించాలని తెలంగాణ నుండి రాజేశ్ కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు సమాధానంగా ప్రస్తుతం స్వామివారి దర్శనానికి ఆంధ్రప్రదేశ్‌నుండి వస్తున్న సిఫార్సులేఖలు మాత్రమే అనుమతినిస్తున్నామన్నారు. చిలకలూరిపేట నుండి లక్ష్మణ్ మాట్లాడుతూ తిరుమలలోని వసతి గదులలో ఎలుకలు ఉన్నాయని, శ్రీవారి ప్రసాదాలు గదుల్లో ఉంచితే తింటున్నాయన్నారు. అందువల్ల ఇంటికి తీసుకెళ్లలేకపోతున్నామన్నారు. దీనిపై స్పందించిన ఇఒ వెంటనే టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, త్వరలోనే తనిఖీలు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమానికి పలుప్రాంతాలనుండి భక్తులు ఫోన్‌ద్వారా తమ సమస్యలు, సూచనలు, సలహాలు, ఫిర్యాదులు చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, విజిలెన్స్‌వింగ్ వివిఎస్ఒ రామ్‌కుమార్,డిప్యూటీ ఇఒలు లోకనాథం, పి.హరీంద్రనాథ్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇఒ శ్యామలరావు భక్తుల ప్రశ్నలకు సమాధానాలు, సలహాలకు అవసరమైన స్పందించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ టిటిడి ట్రస్ట్‌కు విరాళాలిచ్చిన దాతలను స్వామివారి దర్శనానికి ఎక్కడ నుండి పంపుతున్నారని అడిగారు.ఈ ప్రశ్నకు ఇఒ సమాధానమిస్తూ దాతలను సుపథం మార్గం నుండి భక్తులను దర్శనానికి అనుమతినిస్తున్నామన్నారు. ప్రకాశంజిల్లానుండి చంద్రకిరణ్ మాట్లాడుతూ టిటిడి భక్తులకు అందిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు సౌకర్యాలు మెరుగుపరచడం బావుందన్నారు. ఇఒ సమాధానంగా మీలాంటి భక్తుల ప్రశంసలు మాకు, ఉద్యోగులందరికీ స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. మరింత ఉత్సాహంతో భక్తులకు మెరుగైన సేవలందించేలా చూస్తున్నామన్నారు. హైదరాబాద్ నుండి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోవిందుని ఆలయంలోపల భక్తులను తోపులాట ఎక్కువగా ఉందని, ఆడవాళ్ళు,చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తోపులాట లేకుండా చూడాలని కోరారు. ఇందుకు సమాధానంగా ఇఒ టిటిడి విజిలెన్స్‌విభాగం, అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటారన్నారు. తెలంగాణా నుండి శ్రీనివాస్ మాట్లాడుతూ టిటిడి కల్యాణ మండపాలు అద్దెకు తీసుకుని ఆరులక్షల రూపాయలు ఖర్చుచేశామని, ఆధునీకరించామన్నారు. మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇందుకు ఇఒ శ్యామలరావు సానుకూలంగా స్పందిస్తూ కల్యాణమండపాల లీజు పాలసీని పరిశీలిస్తున్నామని, టిటిడి అధికారులు మీతో మాట్లాడుతారని తెలిపారు. మచిలీపట్నంనుండి పూర్ణ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి తిరుమలకు వచ్చిన భక్తుల్లో వయోవృద్ధులు ఉన్నారని, ఆలయంలోపల ఎంతో దూరం నుండి స్వామివారిని చూడటం వల్ల సరిగా కనిపించడంలేదని, సంతోషం లేదన్నారు. దగ్గరగా వీక్షించుకునే భాగ్యం కల్పించాలని కోరారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటం, రద్దీ ఎక్కువగా ఉండటంతో అది సాధ్యంకాదని, లడ్డూప్రసాదాల నాణ్యతను మరింత పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు.

## కార్తికేయుని గ్రామోత్సవం: ఆడికృత్తిక మహోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన చెంగల్వరాయస్వామి, అనుబంధ ఆలయం అయిన కుమారస్వామి కొండపై వారం రోజుల పాటు నిర్వహించిన కార్తికేయుని మహోత్సవాల ప్రధాన ఉత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయంలో స్థానిక ఆచార వ్యవహారాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామిని చక్కగా అలంకరించారు. బోయిలు మోసుకుంటూ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య,లోకేష్‌రెడ్డి, సుదర్శనం నాయడు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్లను దిగువ సన్నిధివీధిలోని వసంత మండపం వద్దకు చేర్చారు. వసంతోత్సవం నిర్వహించారు, ఈ సందర్బంగా మండపాన్ని చక్కగా ఆలంకరించారు. మామిడితోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు. అక్కడ ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్‌గురుకుల్ వేదపండితులు అర్ధగిరి వేదమంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,నిరంబజన్ గురుకుల్ శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు షోడషాభిషేకాలు జరిపారు. అనంతరం ఉత్సవర్లు ఆలయంలోని చేర్చారు.



ఆడికృత్తిక మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఆలయంలో గురువారం రాత్రి కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కలశాల్ని ఉద్వాసన గావించారు. అర్చకులు, రుత్వికులు కలశాల్ని వేదమంత్రాలను వేదపండితులు పఠిస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో చేర్చారు. అక్కడ ధ్వజావరోహణ కార్యక్రమాల్ని శాస్త్రోక్తంగా జరిపారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధి పథంలో నడుస్తుంది. ఇక్కడ ఉత్సవాలతో పాటు అనుబంధ ఆలయాల్లో నిర్వహించే ఉత్సవాలకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి సూచనలతో చేపడుతున్నామని ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి వివరించారు. ఆడికృత్తిక మహోత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం భారీ ఎత్తున పల్లకి సేవను నిర్వహించనున్నారు. వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యస్వామికి పల్లకిని ఏర్పాటు చేశారు.

3-8Pg6exHMNWJQE.qxd:3-8Pg6exHMNWJQE.qxd 1/1/02 7:25 AM Page 1



# రాష్ట్రంలో ఆప్కో, చేనేత సంఘాల ఎన్నికల నగారా


బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

### ఎన్నికల నిర్వహణకు ఉన్నతాధికారుల సన్నాహాలు

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత సంఘాల బలోపేతానికి చంద్రబాబు సర్కార్ కసరత్తు చేస్తోంది. చేనేత కార్మికులను ఆదుకునే విధంగా చేనేత సంఘాలను బలోపేతం చేసే దిశలో రాష్ట్ర బిసి వెల్ఫేర్, ఇడబ్ల్యు వెల్ఫేర్ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ప్రత్యేకచొరవ తీసుకుని గట్టిగా కసరత్తు చేస్తోంది. వైకాపా ప్రభుత్వంలో చేనేత సంఘాలకు, ఆప్కో పాలక వర్గాలకు ఎన్నికలు లేక అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం ప్రభుత్వం చేనేత సంఘాలను, ఆప్కోను ఒక దారిలోకి తెచ్చేందుకు ప్రస్తుతం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల పాలక వర్గాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో ఆప్కో పాలక వర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సహకార సంఘాల పాలక వర్గాల ఎన్నికలకు నగరా మోగినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం మెమో నెంబర్ 1909099 నెంబర్ ప్రకారం ఈ నెల జులై 25న రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.సునీత అధికారిక ఉత్తర్వులు జారీచేస్తూ చేనేతజౌళిశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతో చేనేత జౌళిశాఖ అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంత్రి సవిత ప్రత్యేక చొరవ తీసుకోవడంతో చేనేత సంఘాలకు ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో చేనేత సంఘాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో దాదాపు 950 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చేనేత జౌళిశాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేయడంతో ఎన్నికల షెడ్యూల్‌కు సంబంధించి కసరత్తు జరుగుతోందని తెలియవచ్చింది. గత వైసీపీ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా వివిధ కారణాలతో చాలా కాలం వాయిదా వేస్తూ వచ్చింది. గత ప్రభుత్వం సహకార సంఘాలకు కొంతకాలం అనధికార పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమించింది. మరికొంత కాలం చేనేత, జౌళిశాఖ అధికారులతో ప్రతిఆరు నెలలకోసారి అధికార పర్సన్ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ వచ్చింది. దాదాపు గత మూడేళ్ల నుంచి చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా గత ప్రభుత్వం పర్సన్‌ఇన్‌చార్జ్‌లతో కాలం గడిపింది. దీంతో చేనేత సహకార సంఘాలు గాడి తప్పాయని, సరైన నిర్వహణ ఉండేది కాదని విమర్శలు ఉన్నాయి. చేనేత సహకార సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు సరైన మార్కెట్ లభించక ఇక్కట్లకు గురయ్యేవారు. పాలక వర్గాలకు ఎన్నికలు జరగనందున సరైన నిన్రర్ణయాలు తీసుకోలేక సహకార సంఘాలు అస్తవ్యస్థంగా తయారవుతూ వచ్చాయి. ఇదే సమయంలో చేనేత సహకార సంఘాల నుంచి ప్రతి జిల్లా నుంచి ఒక డైరెక్టర్‌ను ఆప్కో పాలక వర్గానికి ఎంపిక చేసేవారు. గత మూడేళ్లుగా చేనేత సంఘాలకు ఎన్నికలు జరగనందున ఆప్కో డైరెక్టర్‌ను కూడా నియమించలేని పరిస్థితి గతంలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఆప్కో పాలక వర్గానికి కూడా ఎన్నికలు లేవు. గత ఐదేళ్ల నుంచి ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు లేకపోవడం, వైసీపీ అసమ్మతీయులకు ఇన్‌చార్జ్‌లుగా నియమించడం తదితర కారణాల వల్ల ఆప్కో పనితీరు కూడా దెబ్బతింటూ వచ్చింది. ఆప్కోలో గతంలో వేలాది మంది సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆప్కోలో దాదాపు 60 మంది రెగ్యులర్ సిబ్బంది మాత్రమే ఉన్నారంటే పరిస్థితిఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం ప్రభుత్వం చేనేత సంఘాలను గాడిలోకి తెచ్చేందుకు చేనేత సంఘాల పాలక వర్గాలకు ఆప్కో పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది.

# జోన్లు, ప్రాజెక్టుల వారీగా రైల్వే నిధుల కేటాయింపు

## సాగుతున్న ప్రక్రియ: రైల్వే బోర్డు వర్గాలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2 ప్రభాతవార్త** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల ప్రక్రియ కొనసాగుతుందని రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జులై 23న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2,62,200 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిన విషయం విధితమే. భారతీయ రైల్వేమంత్రిత్వ శాఖ మాత్రం జోన్‌లు ఉత్పత్తి కర్మాగారాలు, విద్యుదీకరణ, డబ్లింగ్,



ట్రిప్లింగ్, ఫోర్ వే రైలు మార్గాల నిర్మానాలు వంటి ప్రధానమైన ప్రాజెక్టు నిర్మాణాలు,ప్రయాణికుల సిబ్బంది సదుపాయాలు, సిగ్నలింగ్, రైలు మార్గాల పునర్నిర్మాణం, భద్రతా వంటి పనులను చేపట్టే విషయంలో ఏ మేరకు నిధులు కేటాయించవలసిన విషయంలో ప్రాజెక్టు నిర్మాణాలు, పనులను సమీక్షలో రైల్వే బోర్డు వర్గాలు నిమగ్నమైనట్లు అధికార వర్గాల సమాచారం. ఏది ఏమైనా నిధుల కేటాయింపుల ప్రక్రియ వచ్చే వారంలో ఓ కొలిక్కి వస్తుందని, కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం వాటిని అమలులోకి తెస్తామని వారు తెలిపారు.

# విఆర్‌ఒ, విఆర్‌ఎ వ్యవస్థను తిరిగి ప్రారంభించడంపై హర్షం

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణలో గ్రామస్థాయిలో మూల స్తంబాలైన విఆర్ఓ, విఆర్ఎ వ్యవస్థని రద్దు చేయడంతో, మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో మరల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే విఆర్ఓ, విఆర్ఎ వ్యవస్థను మరల గ్రామస్థాయిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మేరకు, నిన్నటి రోజు తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో 10,954 గ్రామాల్లో జూనియర్ రెవెన్యూ ఆఫీసర్లను నియమించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గమ్మకు భద్రాచలం నుండి ఆషాఢం సారె

### - సారె తీసుకొచ్చిన సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఇఒకు ఘనస్వాగతం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివార్ల దేవస్థానం నుండి ఆషాడం సారె అందింది. శుక్రవారం ఈ మేరకు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల దేవస్థాని ఇఓ ఎల్ రమాదేవి, ఆలయాధికారులు, పండితులు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్తానానికి ఆషాడం సారెను తీసుకు రాగా వారికి ఇఓ కెఎస్ రామారావు, వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలతో ఘనస్వాగతం పలికి శ్రీ అమ్మవారి వద్దకు తోడ్కొని వెళ్లారు. అక్కడ శ్రీ అమ్మవారి వద్ద పూజలాచరించిన అనంతరం మహా మండపం లోని 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్దకు వారు వెళ్ళి అక్కడ ఆషాడం సారెను శ్రీ అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఆషాడం సారెకు పూజలు నిర్వహించి భద్రాచలం దేవస్థానం వారికి వేదాశీర్వచనాలు అందించారు. ఇఓ కెఎస్ రామారావు వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.


భద్రచాలం దేవస్థానం ఇఓకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- వైభవంగా ఆషాడం సారె:** దుర్గమ్మకు ఆషాడమాసం సందర్భంగా భక్తబృందాలు వేభవంగా ఆషాడం సారెను సమర్పించుకున్నారు. ఆషాడం సారె తెచ్చిన భక్తబృందాలవారికి ఆలయాధికారులు మంగళ స్వాగతాలు పలికి శ్రీ అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లుచేశారు. అనంతరం వారు తమ ఆషాడం సారెను మహామండపం లోని 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి పూజించారు. భక్తబృం దాలకు వేదాశీర్వ చనం అందించారు. అదేవిధంగా పెద్దఎత్తున తరలి వచ్చిన భక్తులు క్యూలైన్ ద్వారా దుర్గమ్మ దర్శనానికి వచ్చి అక్కడ దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మహా మండపంలోని 6వ అంతస్థులో దుర్గమ్మవారి వద్దకు వారు తెచ్చిన ఆషాడం సారెను తీసుకెళ్ళగా వేదపండితులు ఆషాడం సారెను అందుకుని శ్రీ అమ్మవారి వద్ద వుంచి పూజించారు. భక్తబృందాల వారికి వేదా శీర్వ చనాలందించారు.

**- ఆషాడంసారెతెచ్చిన భక్తబృందాల వివరాలు:** దుర్గమ్మకు శుక్రవారం ఆషాడం సారె అందించిన భక్తబృందాలలో అనంత్ డైమండ్స్ బృందం 50 మంది, వైజాగ్ నుండి వల్లూరి మహేష్ బృందం 30 మంది, హైదరాబాద్ నుండి వెంకటనారాయణ బృందం 26 మంది, విజయవాడ నుండి శ్రీ లక్ష్మీనగర్ కాలనీ బృందం 50 మంది, రాజరాజేశ్వరిపేట కె సునీత బృందం 30 మంది, నరసరావుపేట నుండి పావని బృందం 25 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన 25 బృందాల వారు కలిపి మొత్తం 550 మంది పైగా బృంద సభ్యులతో శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించారు.


భద్రచాలం దేవస్థానం ఇఓకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**- దుర్గమ్మ సేవలో నిహారిక :** దుర్గమ్మను సినీనటి నిహారిక శుక్రవారం దర్శించుకున్నారు. ఆమెకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేద ఆశీర్వచనాలందించారు.

**- స్వర్ణతాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే స్వర్ణతాపడం పనులకు అనంతపురంకు చెందిన బి క్రియాన్స్ లోక్‌రెడ్డి మరియు ఆయన కుటుంబసభ్యులు ఇఓ కెఎస్ రామారావుకు రు.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- అలరించిన ప్రవచనామృతం:** దుర్గమ్మ వైభవాన్ని ప్రస్తుతిస్తూ శుక్రవారం చింతా వెంకట శివరామకృష్ణకుమార్ శర్మ అందించిన ప్రవచనామృతం శ్రీ దేవి వైభవం భక్తులను ఎంతగానో అలరించింది. దుర్గమ్మ చేసిన లీలలు, దుర్గమ్మ కరుణా కటాక్షాలు భక్తులకు కనులకుకట్టినట్లు ఆయన వివరించారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ: ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాత'వార్త' :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు విజయవాడ క్రీస్తు రాజపురంలో ఘనంగా శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, బాబూ జగజ్జీవన్‌రాం, మందాకృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాబిషేకం నిర్వహించి స్వీట్స్ పంచారు. అనంతరం మాట్లాడుతూ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంగా వెన్ను చూపని 30 ఏళ్ళ సుదీర్ఘపోరాట పటిమ గణనీయమని అన్నారు. 1999లో వర్గీకరణ జరిగే సమయానికి ఎమ్మెల్యేగా గద్దె రామమోహన్, సిఎంగా చంద్రబాబు నాయుడు వున్నారని, మరలా ఇప్పుడు రామ్మోహన్ ఎమ్మెల్యేగా, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్న కాలంలో సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం హర్షణీయ అంశం అని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తునా మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ సామాజిక న్యాయం కనుక గతంలో చేసిన చరిత్ర వుంది. మరలా ఖచ్చితంగా చేస్తారు అని అన్నారు. పేరెల్లి ఎలీషా మాదిగ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మామిడి రాంబాబు, దేవానందం, జై బాబు, సొంగ సంజయ్ వర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు

# స్కిల్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేందుకు పోటీపడుతున్న అంతర్జాతీయ వర్సిటీలు

### వరల్డ్ తెలుగు ఐటి కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల

### అంతర్జాతీయ అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన చైర్మన్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కిల్ యూనవర్సిటీతో కలిసి పనిచేసేందుకు అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలు పోటీపడుతున్నాయని వరల్డ్ తెలుగు ఇన్మఫర్‌మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల అన్నారు. గురువారం అంతర్జాతీయ యూనివర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించి మాట్లాడారు. స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు వృద్ధి చెందుతాయన్నారు. టి కన్సల్ వేదికగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్, డర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నా లజీ, సిలికాన్ ఆంధ్రా యూనివర్సిటీ, కేఫ్ పెనివస్యూలా యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, సుల్తాన్ ఖబూస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ షార్జా, మలేషియా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంటున్నాయన్నారు. గ్లోబల్ క్యాంపస్‌లో తెలంగాణ విద్యార్థులు అభ్యసించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఎంతో ఉపకరిస్తుందన్నారు. నైపుణ్యాలు వృద్ధి చెందిన తరువాత సునాయాసంగా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ డైరక్టర్ డా.జెతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీకి తమ సహకారం అందిస్తామని డా.జె తెలిపారు. మంత్రిని అమెరికాలోని తమ వర్సిటీకి రావాలని ఆహ్వానించారు. టీటీ, డబ్ల్యుటిఐటిసితో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఏఐ ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రా గురించి డా.జెకి మంత్రి వివరించారు. మంత్రి కలిసిన వారిలో డబ్ల్యుటిఐటిసి హెచ్‌టిఐటిసి హెచ్‌ఆర్ కౌన్సిల్ చైర్మన్ మద్దెల రాంచందర్, ఈశ్వర్ కొండుకూరి, శివప్రసాద్ ఉన్నారు.


అంతర్జాతీయ వర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన వరల్డ్ తెలుగు ఇన్మఫర్‌మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల తదితరులు

# శ్రీలంక వర్సెస్ భారత్ వన్డే తొలిమ్యాచ్‌డ్రా

**కొలంబో, ఆగస్టు 2:** భారత్ శ్రీలంక జట్లమధ్య మొదలయిన వన్డేసిరీస్ డ్రాతో మొదలయింది. శునరకవారం జరిగిన ఈమ్యాచ్‌లో రెండు జట్లు కూడా సరిగ్గా 230 పరుగులుచేసాయి. ఈమ్యాచ్‌కు సూపర్‌ఓవర్ లేకపోవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రాగా ముగిసింది. ఓదశలో ఈజీగా గెలిచేలా కనిపించిన భారత్‌చివరకు నిరాశాజనకమైన ఫలితం అందుకుంది. స్కోర్లు సమం అయిన తర్వాత అదే స్కోరువద్దరెండు వికెట్లుకోల్పోయి విజయం దూరంచేసుకుంది. 67పరుగులు చేయడంతోపాటు రెండు వికెట్లు తీసిన దునిత్ వెల్లలాగే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 230 పరుగులుచేసింది. శ్రీలంకపేరుచెబితేనే చెలరేగిపోయే టీమిండియా పేసర్‌మహ్మద్ సిరాజ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను ఒకే ఒక్కపరుగు ఇచ్చి ఔట్‌చేసాడు. ఆ తర్వాత శివమ్‌దూబె అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లు కుశాల్ మెండిస్‌ను 14 పరుగులవద్ద, సమర విక్రమ 8 పరుగులవద్ద సమరవిక్రమ ఎనిమిది, అసలంకలను 14 రుగులకే పెవిలియన్ పంపించారు. దీనితో 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కష్టాల్లోపడింది కానీ దునిత్ వెల్లలాగే 65 బంతుల్లో 67 పరుగులుచేస్తే ఓపెనర్ పథుమ్ నిసంక 75 బంతుల్లో 56 పరుగులు చేయడంతో పోరాడే స్కోరుచేసింది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు, అక్షర్‌పటేల్ రెండు వికెట్లు తీయగా మహ్మద్ సిరాజ్, శివమ్‌దూబె, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లుఒక్కో వికెట్ తీసారు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. రోహిత్‌శర్మ 47 బంతుల్లో 58 పరుగులుచేయడంతో భారత్ 12.3 ఓవర్లలో 75 పరుగులుచేసింది. రోహిత్ ఔట్ అయ్యాక భారత్ బ్యాటింగ్ గతి తప్పింది. వరుసగా వికెట్లు నష్టపోయింది. చివరిలోస్కోర్లు సమమైననాటికి భారత్‌చేతిలో రెండు వికెట్లు ఉన్నాయి. అయితే అదే స్కోరువద్ద శివమ్‌దూబె, అర్షదీప్‌సింగ్ ఔట్ కావడంతో భారత్ 47.5 వోర్లలో 230 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో గెలిచేమ్యాచ్‌లో భారత్‌కు మ్యాచ్ డ్రా అయింది.




# ధరణి, నగర అభివృద్ధిపై మాట్లాడే అవకాశం ఇవ్వలేదు

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ధరణి ,హైదరాబాద్ నగర అభివృద్ధిపై అసెంబ్లీలో జరిగిన షార్ట్ డిస్కర్షన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 7మందికి మాట్లాడే అవకాశం ఇస్తే తమపార్టీకి కేవలం ఒక్కరికే అవకాశం ఇచ్చారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మామాట్లాడుతూ ఫైలెట్ ప్రాజెక్ట్ లేకుండా చేసిన ప్రాజెక్ట్ కాబట్టి ధరణి విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దానికి ఏపేరు పెట్టినా పర్వాలేదు కానీ రైతులకు న్యాయం జరిగే విధంగా ఉండాలన్నారు. కెసిఆర్ ధరణిలో తీసేసిన కబ్జా కాలమ్‌ను ఖచ్చితంగా ఉంచాలన్నారు. అలాగే విఆర్‌వో, విఆర్ఏ వ్యవస్థను తిరిగి తీసుకురావాలన్నారు. అలాగే నిజాం నవాబును సిఎం రేవంత్‌రెడ్డి పొగడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెట్రో స్టేషన్లపై హోర్డింగ్‌లు పెడుతున్నారని ఇది ఐదువందల కోట్ల స్కాం అన్నారు. దీనిపై చర్యలు అవసరమన్నారు. ఇలా రంధ్రాలు పెట్టి బ్రిడ్జికి హోర్డింగ్‌లు పెడితే అంది ఉంటుందా అని ప్రశ్నించారు. దీనివల్ల జిహెచ్‌ఎంసికి లాభం లేదని దాన్ని తీసేయాలన్నారు.

# కొత్త హైకోర్టు అక్కడొద్దు: కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కానీ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాకుండా మరోచోట కట్టాలని కోరుతున్నామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రొ.జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించవద్దని, ఆ యూనివిర్సటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేసినట్టు చెప్పారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్సపరిమెంట్ పరిశోదనలు జరగాలన్నారు. ఆ పరిశోధనలకు భూమి అవసరం అన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటీ భూములను తీసుకోవద్దని కోరుతున్నామన్నారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100ఎకరాల భూమిని తీసుకుంటామన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారన్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నానన్నారు. కేంద్ర చట్టాల విషయంలో కర్నాటక, పశ్చిమబెంగాల్, తమిళనాడు సిఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకొస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం అన్నారు. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి, ప్రజాస్వామ్యంలో ప్రజల తరుపున ప్రతిపక్షాలు నిరసన చేయడం పరిపాటి, వీటికి సవరణలు తీసుకొస్తారో లేదో చెప్పాలని కెటిఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించారో తెలియడం లేదన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

సోషల్ మీడియాలో పోస్టులు పెడితే డెలీట్ చేయమని ఒత్తిళ్ల వస్తున్నాయన్నారు.

3-8pg5.qxd:3-8pg5.qxd 1/1/02 7:18 AM Page 1





# పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1

## గతం కంటే 7% తగ్గి మళ్లీ వరించిన టాప్ ర్యాంక్

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో వరుసగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ బిజెపి సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధానిమోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతోపాటు అటు అమెరికాతో స్నేహసంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాస్, ఉక్రెయిన్, రష్యా యుద్ధాలు జరుగుతున్న సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్‌లో ప్రజాదరణ పరంగాను ప్రధాని నరేంద్రమోడీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలయిన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ మరోసారి 69శాతం ఆమోదం రేటింగ్‌లతో అత్యంతప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవలి సర్వేలో తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రముఖ నేతగా మోడీ కొనసాగారని, గతంతో పోలిస్తే కొంత అంటే ఏడు శాతం ఆమోదిత రేటింగ్ తగ్గిందని వెల్లడించింది. అత్యధికంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 20శాతం, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ 39శాం, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో 29శాతం ఆమోదిత రేటింగ్ దారుణంగా క్షీణిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. ఇక యుకె ప్రధాని కీర్ స్టార్మర్, మాజీ ప్రధాని రిషిసునాక్ స్థానంలోప్రపంచ ప్రముఖ నేతల జాబితాలో టాప్ పదిమందిలో చోటు దక్కింది. జులై 2024లో ఉన్న ఆమోద రేటింగ్‌తో ఈ జాబితాను వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా టాప్ పదిమంది నేతల్లో మొదటి వ్యక్తిభారతప్రధాని నరేంద్రమోడీ కాగా మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యువల్ లోపెజ్ ఒబ్రెడార్‌రెండోస్థానంలోను, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సెలర్ వియోలా అమ్హెర్డ్, ఐర్లాండ్ మంత్రి సైమన్ హారిస్, యుకెప్రధాని కీర్ స్టార్మర్,పోలండ్ మాజీ ప్రధాని డోనాల్డ్ టస్క్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్, స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్, ఇటలీప్రధాని జార్జియా మెలోనీలు టాప్ పది మంది జాబితాలో నిలిచారు.

# సుదీర్ఘ లైంగికబంధాన్ని అత్యాచారంగా భావించలేం!

## కేసును కొట్టివేసిన బాంబే హైకోర్టు



**ముంబయి,ఆగస్టు 2:** ఇరువురి మధ్య పరస్పర అంగీకారంతోనే జరిగిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా చూడలేమని 1987 నుంచి ఇప్పటివరకూ జరిగిన ఈ బంధం అత్యాచారంకిందకు రానేరాదని బాంబే హైకోర్టు ఒక మహిళ దాఖలుచేసిన కేసును కొట్టివేసింది. 73ఏళ్ల వ్యక్తి ఒకరు తనను 1987 నుంచి అత్యాచారం చేస్తున్నారంటూ కేసులు నమోదు చేసింది. దీనిపై విచారణ చేసిన బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్ జస్టిస్ ఎఎస్ గడ్కరీ, నీలా గోఖలేలు ఈ తీర్పు పాఠం చదువుతూ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయంతో జరిగిన సంబంధంగా సూచించారని స్పష్టం చేసారు. 2018లో ఈ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసారని, ఇందుకు సంబంధించి జాప్యానికి కూడా గల కారణాలు చెప్పలేదని అన్నారు. 31 ఏళ్లుగా ఈ జంట లైంగిక సంబంధంతో గడుపుతున్నట్లు తేలిందని, ఫిర్యాది తన సంబంధానికి సంబంధించి ఈ 31 ఏళ్లలో ఎప్పుడూ అభ్యంతరం చెప్పినట్లుగా లేదని అన్నారు. ఇరువురిమధ్య సంబంధం తెగిపోయినపుడే పార్టీలు ఇలా ఫిర్యాదులు చేస్తున్నారని, పోలీసు ఫిర్యాదులుచేసి కోర్టుల వరకూ వస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. 1987లో ఈ వ్యక్తి కంపెనీలో ఆ మహిళ చేరిందని, ఆ సమయంలోనే నిందితుడు తనను బలవంతంగా లైంగికంగా లోబరుచుకున్నాడని ఆమె చెపుతోంది. ఆ తర్వాత 1987 జులై నుంచి 2017 వరకూ 30ఏళ్లపాటు నిందితుడు ఆమెను అత్యాచారంచేస్తూ వచ్చాడని, ఇందుకోసం కల్యాన్, భివాండి మరికొన్ని ఇతర ప్రాంతాల్లోని హోటళ్లను వాడుకున్నట్లు ఆమె ఫిర్యాదులో వివరించింది. కేసు వివరాలను పరిశీలిస్తే ఆతడు ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించాడని, ఆమె మెడలో ఒక మంగళసూత్రం కూడా 1993లో ధరింప చేసినట్లు ఆమె చెపుతోంది. ఆమెను తన రెండో భార్యగా స్వీకరిస్తున్నట్లు చెప్పాడని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అయితే మరొకరినెవ్వరినీ ఆమె వివాహం చేసుకోనీయలేదు. 1996లో నిందితుడికి గుండెపోటు వచ్చిందని అప్పటినుంచి కంపెనీ వ్యవహారాలు ఆమె చక్కబెడుతుండేదన్నారు. 2017 సెప్టెంబరులో ఆమె తల్లి కేన్సర్‌తో బాధపడిందని, అందువల్ల ఉద్యోగం వీడాల్సి వచ్చిందని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. తిరిగి మళ్లీ సర్వీసులో చేరేందుకు వస్తే ఆమె ఆఫీసు మూసివేసి ఉన్నట్లు,గేటు తాళం వేసి ఉందని వివరించింది. తనను లోబరుచుకున్న వ్యక్తిని మళ్లీ కలిస్తే ఆమెను వివాహం చేసుకునేందుకే తిరస్కరించాడని, బ్యాంకింగ్, ఆదాయపు పన్ను,మెడికల్‌షాపు, బంగారపు మంగళ సూత్రం వంటి వాటిని ఆమెకు ఇచ్చేందుకు కూడా నిరాకరించాడు. తనను కలిసేందుకు సైతం నిరాకరించాడని ఆమె వాపోయింది. అయితే కేసు విచారణలో ఎఫ్ఐఆర్‌ను పరిశీలించిన జడ్జిలు నిందితుడికిగతంలోనే పెళ్లయిందని బాధితురాలికి తెలుసునని అయితే హామీలు ఇచ్చాడని చెపుతున్నట్లు గుర్తించారు. ఈ 31 ఏళ్లలో తమ బంధం వీడి ఫిర్యాదులు చేసే అవకాశం బాధితురాలికి ఎన్నోసార్లు వచ్చినా అలా చేయలేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఏకాభిప్రాయంతో కూడిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని కేసును కొట్టివేసారు.



## డెయిఫ్‌ను చంపేశాం: ఇజ్రాయెల్ ప్రకటన!

**జెరూసలెం, ఆగస్టు 2 :** హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఇరాన్‌లో అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య నుంచి ఇంకా ఆ మిలిటెంట్ సంస్థ తేరుకోకముందే ఇజ్రాయెల్ హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్ (58) హతమార్చినట్లు ప్రకటించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై గత నెల 13న తాము చేసిన దాడిలో డెయిఫ్ మరణించినట్లు తెలిపింది. ఆ దాడిలో 90 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ అప్పట్లో పేర్కొంది. ఇజ్రాయెల్ మాత్రం డెయిఫ్ సహా హమాస్ కీలక నేతలు ఆ ప్రాంతంలో ఉన్నారని అందుకే దాడి చేసినట్లు తెలిపింది. ఆ దాడి తర్వాత డెయిఫ్ మరణించాడా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించుకోవడానికి తమకు సమయం పట్టిందని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ మిలిటెంట్లు జరిపి దాడి వెనుక కీలకసూత్రధారుల్లో డెయిఫ్ ఒకరు. ఈ దాడిలో దాదాపు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతోనే గాజా ఇజ్రాయెల్ గాలిస్తోంది. హమాస్ కీలక సైనిక విభాగం అల్ కస్సామ్ బ్రిగేడ్ వ్యవస్థాపకుడు డెయిఫ్ ఒకరు. గాజాలోని సొరంగ మార్గాల నిర్మాణం వెనుక కూడా ఈయన పాత్ర ఉంది. ఇజ్రాయెల్‌లో జరిగిన అనేక ఆత్మాహుతి దాడుల్లో ప్రధాన నిందితుడు డెయిఫ్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ఏడు ఆపరేషన్లు చేపట్టింది. ప్రతీ సారి వెంట్రుకవాసిలో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ఒక కన్ను, కాలును కూడా పోగొట్టుకున్నారు. 2014లో ఇజ్రాయెల్‌లో జరిపినదాడిలో ఆయన భార్య,పిల్లలలు ప్రాణాలు కోల్పోయారు. డెయిఫ్ మృతిపై హమాస్ ఇంకా స్పందించలేదు.

## 2 నెలల ముందే బాంబు పెట్టి..

# పక్కా ప్లాన్‌తో హమాస్ చీఫ్ హత్య!



**టెహ్రాన్,ఆగస్టు 2 :** హమాస్ ఛీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు పక్కా ప్రణాళికతో చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం రెండు నెలల ముందే గెస్ట్ హౌస్‌లోకి రహస్యంగా బాంబులు తరలించినట్లు సమాచారం. అగ్రనేత ఇస్మాయిల్ హనియా (62)ను ఇటీవల ఇరాన్‌లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. టెహ్రాన్‌లో అతడు ఉంటున్న ఇంటిపై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే, బాంబు పేలుడులో హనియా మృతి చెందినట్లు తాజాగా బయటికొచ్చింది. పక్కాప్లాన్‌తో అతడి హత్యజరిగిందని, ఇందుకోసం రెండు నెలల ముందే ఆ ఇంట్లో బాంబును అమర్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ది న్యూయార్క్ టైమ్స్ సంచలన కథనం ప్రచురించింది. టెహ్రాన్‌లోని విలాసవంతమైన ప్రాంతంలో ఉన్న ఓ గెస్ట్ హౌస్‌లో హనియా హత్యకు గురయ్యారు. ఈ అతిథి గృహం ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన ఓ పెద్ద భవన సముదాయంలో ఉంది. దీన్ని ఐఆర్‌జీసీ తమ రహస్య సమావేశాలకు, ముఖ్యమైన నేతలకు ఆతిథ్యం ఇచ్చేందుకు ఉపయోగిస్తుంది. ఇక్కడ నిత్యం ఐఆర్‌జీసీ బలగాలను పహారా కాస్తుంటాయి. అత్యంత భద్రత నడుమ ఉంటే ఈ గెస్ట్‌హౌస్‌కు హనియా వస్తాడని తెలుసుకుని దాదాపు రెండు నెలల క్రిందటే ఓ బాంబును రహస్యంగా తీసుకొచ్చి దాచిపెట్టినట్లు వెల్లడైంది. అప్పటి నుంచి సరైన సమయంలో కోసం హంతకులు వేచి చూసినట్లు పేర్కొంది. హనియా ఆ గెస్ట్‌హౌస్‌లోని తన గదిలో ఉన్నట్లు పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే హంతకులు రిమోట్‌లో బాంబు పేల్చినట్ల సదరు కథనం తెలిపింది. పేలుడులో భవనం తీవ్రంగా ధ్వంసమైందట. కిటీకీ పూర్తిగా పగిలిపోయి గోడలు కొంతభాగం కూలినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు హనియాతోపాటు అతని వ్యక్తిగత సహాయకుడు కూడా మృతి చెందినట్లు టెహ్రాన్ వెల్లడించింది. హనియా హత్యతో పశ్చిమాసియా మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.ఈ దాడిని ఇజ్రాయిల్ చేయించిందని హమాస్ ఆరోపించింది. ఈ క్రమంలో టెల్ అవీవ్‌పై ప్రత్యక్షదాడికి ఇరాన్ సుప్రీం నేత అలా ఖమేనీ ఆదేశించినట్లు సమాచారం. అటు హమాస్ మరో కీలక నేత డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ వరుస పరిణామాల తర్వాత హమాస్, ఇరాన్ నుంచి ముప్పు పొంచి వున్న నేపథ్యంలో ఐడీఎఫ్ హై అలర్ట్ ప్రకటించింది, మైరోవైపు, అమెరికా జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహూతో మాట్లాడారు. ఇరాన్ ముప్పు నుంచి టెల్ అవీవ్‌కు భద్రత కల్పిస్తామని అగ్రరాజ్యాధినే హామీ ఇచ్చినట్లు వైట్ హౌస్ వెల్లడించింది.

# పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు..

## ఇజ్రాయెల్ పైకి హిజ్‌బొల్లా రాకెట్లు




**టెల్ అవీవ్, ఆగస్టు 2 :** పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం, మధ్యలో హెజ్‌బొల్లా జోక్యంతో పరిస్థితులు రోజురోజుకీ ఆందోళనకరంగా మారుస్తున్నాయి. ఇజ్రాయెల్ భూభాగ దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించింది. 'ఇజ్రాయెల్ రక్షణ దళ్ళం ప్రకటించింది. వీటిలో కేవలం ఐదు మాత్రమే తమ భూభాగంలోకి ప్రవేశించగలిగాయని పేర్కొంది.

దీనివల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడులు చేసినంది తామేనిహెజ్‌బొల్లాప్రకటించింది. తమ అత్యంత సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందారని ధ్రువీకరించిన 48 గం.వ్యవధిలో ఈ దాడులు జరగడం గమ నార్హం. బీరుట్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారని హెజ్‌బొల్లా వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రతీకారం తప్పదని హెచ్చరించింది. లెబనాన్‌లోని చమా గ్రామంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీ కారంగాను తాము రాకెట్లు ప్రయోగించినట్లు హెజ్‌బొల్ల ప్రకటించింది. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో నలుగురు సిరియావాసులు మృతిచెందినట్లు తెలిపింది. పలువురు పౌరులు తీవ్రంగా గాయ పడినట్లు వెల్లడించింది. మరోవపు హెజ్‌బొల్లా దాడులకు ప్రతీకారంగా తాముకూడా వెంటనే రాకెట్లు ప్రయోగించినట్లు ఐడీఎఫ్ తెలిపింది. యాతర్‌లోని వారి రాకెట్ల ప్రయోగ కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

## అక్బర్, సీత సింహాల పేర్లు మారాయి!

**కొల్‌కత్తా, ఆగస్టు 2 :** ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచిన అక్బర్ సీత సింహాల పేర్లను సూరజ్, తాన్యాగా మార్చారు.పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులోని అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం తీవ్ర వివాదానికి దారి తీసిన విషయం విదితమే. తాజాగా వాటి పేర్లు సూరజ్, తాన్యాగా మారుస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింహాల పేర్లు మార్చడంతో ఈ కేసు వివాదం ఇంతటితో ముగిసినట్లు అదనపు అడ్వకేట్ జ్యోతి చౌదరి పేర్కొన్నారు. త్రిపుర నుంచి బెంగాల్‌కు అప్పగించే సమయంలో సింహాలు ఈ పేర్లు కలిగివున్నాయని రుజువయ్యిందన్నారు. సింహాల పేర్లు మారడం విశ్వహిందుపరిషత్ హర్షం వ్యక్తం చేసింది.



## ఢిల్లీ హోంలో మిస్టరీ మరణాలు..

# 20 రోజుల్లో 14 మంది చిన్నారుల మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధానిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఓ ఆశ్రమంలో చిన్నారుల అనుమానాస్పద మరణాలు చర్చనీయాంశమయ్యాయి. గడిచిన 20 రోజుల్లోనే 14 మంది ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోంది. అందులో ఎక్కువ మంది మానసిక వికలాంగులే కావడం కలచివేస్తోంది. మొత్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఇప్పటివరకు 27 మంది చనిపోగా, మరణాలకు గల కారణాలు తెలియకపోవడం సంచలనంగా మారింది. దీనిపై వార్తలు రావడం, విపక్షాలు ఆందోళనతో స్పందించిన ఆప్ ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. దేశ రాజధానిలో ఇటువంటి పరిణామం చోటుచేసుకోవడం షాక్‌కు గురిచేసిందని మంత్రి అతిశీ పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్యాలను సహించేదిలేదని, పూర్తిస్థాయిలో దర్యాప్తు తర్వాత బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. 48 గంటల్లోగా దీనిపై దర్యాప్తు జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖాశర్మ నిజనిర్ధారణ బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై ఆందోళనకు దిగిన బిజెపి ఆశ్రమం ముందు ధర్నా చేపట్టింది. ప్రాంగణంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించింది. తమకు ఉన్న సమాచారం ప్రకారం పిల్లలకు మురికి నీరు అందుతోందని, ఆహారం, చికిత్స కూడా సరిగా ఇవ్వడం లేదని బిజెపి నేతలు ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఆశా కిరణ్ పేరుతో మానసిక వికాలంగుల ఆశ్రమం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ హోం సాంఘిక సంక్షేమ శాఖ కిందకు వస్తుంది. ఇటీవల ఆ విభాగాధిపతి రాజీనామా చేయడంతో అది ఖాళీగా మారింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైల్లో ఉండటంతో ఆ శాఖ బాధ్యతలను వేరే మంత్రికి అప్పగించలేకపోయారు.



# పాకిస్థాన్‌లో వరదలకు 30 మంది మృతి

## లాహోర్‌లో రికార్డు స్థాయిలో వర్షపాతం

**ఇస్లామాబాద్, ఆగస్టు 2:** పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవించాయి. వారం రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు 30 మందికిపైగా మరణించారని అధికారులు శుక్రవారం తెలిపారు. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా ఆ దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పూర్తిగా నీటమునిగింది. ఇక్కడ నాలుగు దశాబ్దాల రికార్డు బద్దలైంది. 44 యేళ్ల తర్వాత లాహోర్‌లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లాహోర్‌లోన ఆరు మరణాలు నమోదైనట్లు తెలిపారు. ఇక ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లో గత మూడు రోజుల్లో రెండు డజన్ల మంది ప్రాణాలు కోల్పోయినట్లు విపత్తునిర్వహణ సంస్థ ప్రతినిధి అన్వర్ షెహజాద్ వెల్లడించారు. అందులో 12 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. కాగా, 2022లోనూ పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ విధ్వంసానికి సుమారు 1,700 మందికిపైగా మరణించగా దాదాపు లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు.



# వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ

**తిరువనంతపురం, ఆగస్టు 2:** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి భారీఎత్తున ప్రాణనష్టం సంభవించింది. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు వయనాడ్ మాజీ ఎంపి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఒక హామీ ఇచ్చారు. తమ పార్టీ తరఫున బాధితులకు 100కు పైగా ఇళ్లను కట్టిస్తామని తెలిపారు. స్థానిక అధికారులతో సమావేశం తర్వాత రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో ఇంతటి భయానక విషాదాన్ని మునుపెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా వాటి మాదిరిగా కాకుండా దీనిని భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అలాగే ఈ ఘటనను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని చెప్పారు. ఈ సందర్భంగా 100 ఇళ్లకు హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో జరిగిన ప్రాణ, ఆర్థిక నష్టం గురించి అధికారులు ఆయనకు వెల్లడించారు.

ఈ విషాదం జాతీయ విపత్తని రాహుల్ అభివర్ణించిన సంగతి తెలిసిందే. వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయన తన సోదరి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీతో కలిసి గురువారం కొండ చరియలు విరిగిపడిన చురాల్‌మలలో పర్యటించారు. వీరిద్దరూ తాత్కాలికంగా చెక్కతో ఏర్పాటు చేసిన వంతెనను దాటి బురద పేరుకుపోయిన ప్రాంతాల్లో వర్షంలోనే తిరిగారు. శుక్రవారం కూడా వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.ఇదిలా ఉంటే.. ఈ విలయంలో సర్వం కోల్పోయిన వారికి మానసికంగా భరోసా కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 121మంది మానసిక నిపుణుల బృందాన్ని వయనాడ్ పంపినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

# నాపై దాడులకు ఇడి సిద్ధమవుతోంది..

## రాహుల్ గాంధీ ఆరోపణ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** లోక్‌సభలో తన చక్రవ్యూహ ప్రసంగం కొంతమందికి నచ్చలేదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో తనపై ఈడీ దాడులు జరగొచ్చని కాంగ్రెస్ ఎంపీ, లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు.ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరు విశ్వసనీయ వ్యక్తులు తనకు సమాచారం తెలియజేశారని వెల్లడించారు. 'సాధారణంగానే ప్రతి ఇద్దరిలో ఒకరికి నా 'చక్రవ్యూహ్ం ప్రసంగం నచ్చలేదు. నాపై సోదాలకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పని చేస్తున్న కొంతమంది వ్యక్తులు తెలిపారు. వారిని ఆహ్వానించేందుకు సిద్ధంగా వున్నా అని రాహుల్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలలో భాగంగా రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మవ్యూహ్ంలోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రామంలో కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ ప్రధాని, మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులపై విమర్శలు సంధించారు. అభిమన్యుడిని చక్రవ్యూహంలో ఎలా హత్యచేశారో.. ఇప్పుడు దేశాన్ని అదే చేయబోతున్నారన్నారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తికాగా, దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఆదాయపన్నుశాఖ రెండోదని తెలిపారు. రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా అభివర్ణించారు ఇవి దేశాన్ని విధ్వంస చేస్తున్నాయని దుయ్యపట్టారు.

# పైరసీలతో యేటా రూ.20వేల కోట్ల నష్టం

## ఆప్ ఎంపి రాఘవ చద్దా



**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పైరసీ రక్కసి రోజురోజుకూ విజృంభిస్తుండటంతో చిత్రపరిశ్రమ అనేక సవాళ్లు ఎదుర్కొంటోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవచద్దా పేర్కొన్నారు. ఒకప్పుడు చిత్ర పరిశ్రమకే పరిమితమైన పైరసీ ప్రస్తుతం అంటువ్యాధిలా ఒటిటిలకూ పాకిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ఫిల్మ్ ఇండస్ట్రీకి యేడాదికి రూ. 20వేల కోట్లు నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఒటిటిల పైరసీ 62 శాతం పెరిగిందని రాఘవ్ చద్దా వెల్లడించారు. ఇది కళాకారుల సృజనాత్మకను దెబ్బ తీయడంతోపాటు చిత్ర పరిశ్రమ ఆర్థిక స్థితిగతులు బలహీనం చేస్తోందన్నారు. గతేడాది సినిమాటోగ్రఫీకి సంబంధించి పాస్ చేసిన బిల్లులో థియేటర్లలో కెమెరా రికార్డింగ్ నిషేధంపై మాత్రమే దృష్టి సారించారు. ఆ బిల్లు ఇతర పైరసీలతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొలేదన్నారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించేందుకు కేంద్రం ప్రత్యేక చట్టాలు ప్రవేశపెట్టాలని కోరారు.

## ఢిల్లీ సివిల్స్ అభ్యర్థుల మృతి కేసుపై సిబిఐ విచారణకు హైకోర్టు ఆదేశం




**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో రావూస్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా ఇటీవల ముగ్గురు సివిల్ సర్వీస్ అభ్యర్థులు మరణించిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థుల మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ల పరిస్థితిపై అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టింది. అక్రమంగా బేస్‌మెంట్స్‌లో కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. కాగా, ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రావూస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి ఒక్కసారిగా వరద నీరు చేరింది. ఈ సమయంలో బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో దాదాపు 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 15 మంది ఎలాగోలా బయటపడగా, ముగ్గురు మాత్రం నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక శాఖ, ఎన్డీ ఆర్‌ఎఫ్ సిబ్బంది వచ్చి వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది.

## పచ్చని చెట్లపై గొడ్డలి వేటు..

ఎలమంచిలి, ఆగస్టు 2, ప్రభాతవార్త:

రెండు అధికారిక శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి. ఎలమంచిలి ప్రధాన రోడ్డు ఇరువక్కల విద్యుత్ శాఖ అధికారులు ట్రీ కటింగ్ కార్యక్రమంలో భాగంగా పచ్చని వనాలను నామరూపాలు లేకుండా చేస్తున్న తీరును పట్టణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రజారోగ్యానికి ఆయువుగా నిలుస్తున్న పచ్చని చెట్లు గొడ్డలి వేటుకు గురవుతున్నాయి ఎలమంచిలి ప్రధాన రోడ్డు వనాలను నామరూపాలు లేకుండా చేస్తున్న తీరును పట్టణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు ప్రజారోగ్యానికి ఆయువుగా నిలుస్తున్న పచ్చని చెట్లను ఈ విధంగా నరికేయడం మంచిది కాదని పర్యావరణ వేత్తలు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయలు వెచ్చించి మరో శాఖ అధికారులు నరికించడం ఏమాత్రం మంచిది కాదని పట్టణ పౌరులు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం ఎలమంచిలిలో నిరంతరం విద్యుత్ సరఫరాలో భాగంగా విద్యుత్ అధికారులు ట్రీ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. చెట్లను అత్యంత పాశవికంగా నరికేస్తుండడం చూసిన వారిని సైతం కంటతడి పెట్టించే విధంగా ఉంది. సుమారు పది సంవత్సరాల క్రితం ఎలమంచిలి మున్సిపల్ పాలకులు ఏకకాలంలో వేలాది మొక్కలను నాటారు. అయితే ఈ మొక్కలను విద్యుత్ వైర్ల కింద నాటడంతో ఆ మొక్కలకు పెరిగి పెద్దవై విద్యుత్ వైర్లకు తాకుతూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్నాయి. పెరిగిన చెట్లను విద్యుత్ అధికారులు నరికివేయడంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృధా కావడమే కాకుండా పర్యావరణాన్ని సైతం అందించే వృక్షాలను ఈ విధంగా నరికివేయడం ఏమిటని పట్టణ ప్రజలు అధికారుల తీరును విమర్శిస్తున్నారు. అత్యంత పాశవికంగా చెట్లను నరికి వేయకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు.

## కేంద్ర ఎంఎస్ఎంఈ మినిస్టర్‌ను కలిసిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

టీడీపీ ఎంపీ శ్రీభరత్ శుక్రవారం సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ ను న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈకి ప్రత్యేక డైరెక్టర్ ను నియమించమని ఆయనకు విన్నవించారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటి కార్యకలాపాలను కేవలం ఒక్క డైరెక్టర్ మాత్రమే పర్యవేక్షిస్తున్నారు అని అందువల్ల ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక డైరెక్టర్ నియామకం అవసరమని శ్రీభరత్ తెలిపారు. అదేవిధంగా గాజువాకలో 2022లో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన కొత్త ఎంఎస్ఎంఈ భవనం (ఫారెంక్లేవ్)ను గురించి కూడా చర్చించారు ఈ భవనం ముఖ్యంగా విశాఖపట్నం వంటి అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఎంఎస్ఎంఈ రంగానికి ఎంతో మేలుచేస్తుందని ప్రస్తుతం పాత భవనంలో పనిచేస్తున్న సిబ్బందికి ఉపశమనం కలిగిస్తుందని శ్రీభరత్ వెల్లడించారు.

## ఎమ్మెల్సీగా బొత్స పేరు ఖరారు

అనకాపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖజిల్లాలో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అభ్యర్థి ఎంపిక విషయంలో ఉత్కంఠ తెరపడింది. వైఎస్సీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ పేరును ఖరారు చేసినట్లు ఆ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి వై వి సుబ్బారెడ్డి ప్రకటించారు. 2027 వరకూ పదవీ కాలం ఉండే ఈ ఎమ్మెల్సీ పదవిపై చాలామంది నాయకులు కన్నేశారు మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రకటించారు. 2027వరకూ పదవీ కాలం ఉండే ఈ ఎమ్మెల్సీ పదవిపై చాలామంది నాయకులు కన్నేశారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు మాజీ మంత్రి గుడివాడ అమర్ ఆశావహుల జాబితాలో ఉన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పార్టీలో కీలక నాయకులు పోటీ పడినప్పటికీ ప్రధాన కారణం స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఉండడమే కారణం మొత్తం సభ్యుల సంఖ్య 830 కాగా వైఎస్సీ సభ్యులు సుమారు 650వరకూ ఉన్నారు. పక్కా ప్రణాళికతో బరిలోకి దిగితే వైఎస్సీ విజయం ఖాయమే వైఎస్సీ కి అవకాశాలు ఎక్కువగా ఉండడంతో కూటమి నాయకులు ముందు అనుకున్నప్పటికీ విజయానికి అవకాశమైన ముందస్తు చర్యలు చేపట్టినట్లు సమాచారం జరిగిన ఎన్నికల్లో వైఎస్సీ ఓటమితో ఆపార్టీ చుక్కాని లేని నావ లా మారింది. చాలామంది కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నిక రసవత్తరంగా మారింది.

### నిరాశలో ఆశావహులు..

ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును పార్టీ అధినేత జగన్ ఖరారు చేయడంలో బరిలో ఉన్న ఆశావహులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. ప్రధానంగా ఈ సీటును తిప్పల నాగిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు కోలా గురువులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆశించారు. వీరిలో తిప్పల నాగిరెడ్డికి గతంలోనే జగన్ హామీ ఇచ్చారు. గాజువాక అసెంబ్లీ అభ్యర్థి మార్పు విషయంలో నాగిరెడ్డి దేవన్‌రెడ్డి తీవ్ర నిరాశకు గురి అయిన సందర్భంగా జగన్ వీరికి ఎమ్మెల్సీ స్థానం కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం అలాగే కోలా గురువులు కు కూడా సమయంలో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్ కూడా జగన్‌ను కలిసి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే గెలుపు కానుకను అందిస్తానని నమ్మకంగా చెప్పినట్లు తెలిసింది. కానీ పార్టీ అధినేత జగన్ అనూహ్య నిర్ణయం తీసుకుంటారని వీరు ఊహించలేదు. దీంతో ఆశావహులు అంతా తీవ్ర నిరాశ నిస్పృహలో మునిగిపోయినట్లు తెలుస్తుంది. మరోవైపు కూటమి పార్టీలలో మాత్రం పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి వైపు అధికశాతం మొగ్గు చూపుతున్నారు. జరిగిన ఎన్నికల్లో తనసీటును త్యాగం చేయడమే కాక కూటమి అభ్యర్థుల గెలుపు కు క్రియాశీలకంగా పనిచేయడంతో మంచి సదభిప్రాయం బాబ్జిపై కూటమి నాయకులలో కనిపిస్తుంది. పార్టీ అధినేత చంద్రబాబు బాబ్జి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

### బొత్సకు సహకారం అందేనా..?

ఎమ్మెల్సీ స్థానాన్ని ఆశించి భంగపడ్డ ఆశావహులు తమ పార్టీ సీనియర్ నేత బొత్సకు సహకారం అందించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాను తన భర్త ఝాన్సీ జరిగిన ఎన్నికల్లో బరిలోకి దిగి పరాజయం పాలయ్యామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు అవకాశం కల్పించాలని జగన్ ను కోరినట్లు తెలుస్తోంది ఉత్తరాంధ్రలో పార్టీ సీనియర్ నేత అభ్యర్థనను జగన్ కాదనలేక గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం అలాగే ఆశావహులలో ఒకరికి ఇస్తే మరొకరు సహకరించకపోవచ్చని సీనియర్ నేత బొత్స అయితే ఎవరూ కాదనలేరని జగన్ భావించి వైవి సుబ్బారెడ్డి ద్వారా ప్రకటన చేయించినట్లు తెలుస్తోంది ఇదిలా ఉండగా ఉమ్మడి విశాఖ జిల్లాకు సంబంధించిన బొత్సకు ఎమ్మెల్సీ ఇవ్వడం చాలామంది సభ్యులకు నచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది అందుకే బరిలో ఉన్న పక్క జిల్లాలో ఉన్న నాయకున్ని ఎంపిక చేయడం సరికాదని అభిప్రాయం వైసీపీ సభ్యులలో వ్యక్తం అవుతున్నట్లు భోగట్టా.

## ఎర్రమట్టి దిబ్బల ఘటనపై గనుల శాఖ షో కాజ్ నోటీస్ జారీ

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతి మట్టి దిబ్బల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చేసిన ఫిర్యాదుపై విశాఖ గనుల శాఖ స్పందించి శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎర్రమట్టి దిబ్బల్లో విధ్వంసానికి పాల్పడుతున్నారని వాస్తవానికి ఆ ఎర్రమట్టి దిబ్బలను త్రవ్వుతూ విధ్వంసం చేస్తున్న ప్రదేశం తీరప్రాంత క్రమబద్దీకరణ మండలి (సిఆర్‌జెడ్) జోన్-1 సున్నితమైన పరిధిలోనికి వస్తుందని జూలై 18న గనులశాఖ కు ఫిర్యాదు చేశారు. ఎర్రమట్టి దిబ్బల లో అక్రమ పనులలో భాగం రోడ్డు నిర్మాణం కోసం పూరించడానికి 39,454క్యూబిక్ మీటర్ల కంకర ఉపయోగించారు. అని తేల్చిన మైనింగ్ అధికారులు అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్ 1966ను ఉల్లంఘించారన్నారు. పదిహేను రోజుల్లోగా వివరణ ఇవ్వాలని భీమునిపట్నం మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పై చట్ట పరంగా ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలని షో కాజ్ నోటీసు జారీ చేశారు.ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలంటూ గనుల శాఖ నోటీసుల్లో స్పష్టం చేసింది. ప్రపంచ స్థాయిలో ప్రసిద్ధి పర్యాటక ప్రాంతం గా గుర్తింపు పొందిన అవి మన వారసత్వ సంపదగా ఎర్రమట్టి దిబ్బలు ఉన్నాయి అని అన్నారు. వాటిల్లో అక్రమాలు సహించేది లేదని ఈ సందర్భంగా మూర్తి హెచ్చరించారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం..

ఎలమంచిలి, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురంలోని ఎస్సెర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నాలుగు మండలాల ఎన్డీఏ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన కూటమి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లాలం భవాని భాస్కర్ బిజెపి నాయుడు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలోని ప్రజల కోసం అభివృద్ధి కోసం కష్టపడుతాన్నారు. కూటమి ప్రజల అండగా ఉండటమే విజయం సులభం అయిందని సుందరపు విజయకుమార్ ఆనందం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి సారిగా ఓటర్లు బాధ్యత వహించారు అన్నారు. మార్పు సంతోషం వచ్చే కష్టానికి ప్రతిఫలం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. లెక్కలు తారుమారు చేసే విజయం కొత్త తరహా పరిపాలన చూపిస్తాన్నారు. స్త్రీతో ప్రజలే వ్యక్తం చేసి మూడు పార్టీల ఆత్మీయమైనా పనిచేశారు. ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టి దానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కూటమి నాయకులు రాజాన రమేష్ బైలపూడి రామదాసు లాలం చంద రంగనాయకులు జనసేన రగడ నరసింహారావు డీఎంఎస్ రాజగింజాబు కొయిలాలు చిన్నారావు ద్వారపురెడ్డి బాబి జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బొత్సకు నక్కపల్లిలో ఘన స్వాగతం

నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

మంత్రి బొత్స సత్యనారాయణకు నక్కపల్లిలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోట నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పేరు ఖరారు కావడంతో బొత్స సత్యనారాయణ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు సత్యనారాయణ మాట్లాడుతూ మళ్లీ వచ్చి అందరిని కలుస్తానని ఆయన పార్టీశ్రేణులతో మాట్లాడారు ఆయనతో పాటు మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ పాటు పలువురు ఉన్నారు.

## మండలంలో ఆధార్ సమస్యతో ఉన్నవారు 9,885 మంది : ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఆగస్టు 2, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో ఆధార్‌లో తొమ్మిది రకాల సమస్యలతో ఉన్నవారు 9,885 మంది ఉన్నట్లు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయఉద్యోగులు సర్వేలో గుర్తించారని మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 2015 నం. ముందు ఆధార్ వేయించుకుని అప్డేట్ చేయించుకోవాల్సిన వారు 8,253 మంది ఉన్నట్లు సర్వేలో నిర్ధారణ అయ్యిందన్నారు. ఆధార్ కోసం దరఖాస్తు చేయాల్సిన వారు 350 మంది, 81 మంది పేర్లు, పుట్టినతేదీలు 77 మంది, ఫొటోలు తేడాతో ఉన్నవారు 61 మంది, 841 మంది చిరునామా మార్పులను చేసుకోవాల్సి ఉందని అన్నారు. 205 మంది ఆధార్‌కు మొబైల్ లింకు, 16 మంది జనన ధృవపత్రం, చిరునామా ఆధారాలు లేని వారు ఒక్కరే ఉన్నారనిఎంపిడిఓ వివరించారు. ఈసమస్యలను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆమోదయోగ్యంగా లేదు

### మాజీ మహానాడు జాతీయ అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి



విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఆమోదయోగ్యంగా లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి పేరొన్నారు. ఈమేరకు విశాఖలోని పౌర గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ తీర్పు ముమ్మాటికీ రాజ్యాంగ విరు ద్ధమని రాజ్యాంగానికి లోబడి సుప్రీం కోర్టు తీర్పులిస్తుందా అని ఆమె ప్రశ్నించారు. అసలు వర్గీకరణకు సంబందించిన కమిటీలో దళితులు ఉన్నారా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఏదిఏమైనా వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అవసరమైతే మహోద్యం చేపట్టి ఎస్సీ వర్గీకరణను నిలుపుదలచేస్తామని మల్లేశ్వరి స్పష్టం చేశారు.

## న్యాయవాదులకు మార్గదర్శకం బైపా అరుణ్‌కుమార్

### రాష్ట్ర బార్‌కౌన్సిల్ వైస్‌చైర్మన్ కృష్ణమోహన్



జగదాంబ,ఆగస్టు 2,ప్రభాతవార్త

ఎస్సీ,ఎస్టీ బడుగు,బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా తన జీవితాన్ని అంకితం చేసిన బైపాఅరుణ్‌కుమార్ న్యాయవాదులకు మార్గదర్శకం అని రాష్ట్రబార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కృష్ణమోహన్ పేర్కొన్నారు.'సమాజంలో న్యాయవాదుల పాత్ర' అనే అంశంపై డాబాగార్డెన్స్‌లో గల బివికె చాంబర్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తు తాను బైపా అరుణ్ కుమార్ ఎంతో కాలంగా కలిసి న్యాయవాద వృత్తిలో కలిసి పనిచేసామని,ఆయన ఎంతో పట్టు, క్రమశిక్షణగల వ్యక్తి అని కొనియాడారు.బైపా అరుణ్‌కుమార్ వద్ద అనేక మంది జూనియర్‌లు శిక్షణ పొంది సుమారు 10 మంది వరకు జడ్జిలుగా రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారంటే అది ఆయన కృషికి నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు బైపాఅరుణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి న్యాయవాది తన వృత్తిలో కృషితో ఎదగాలన్నారు. బైపా అరుణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. హైకోర్టు న్యాయవాది ఐ.ఎం. అహ్మద్, న్యాయవాదులు డా.తిగురుపల్లి బోసుబాబు, గుడిపల్లి సుబ్బారావు, వాగుపల్లిచిన్నారావు, ఫసీయుద్దీన్, శారద, సంపత్, జార్జి బంగారయ్య,కార్పొరేటర్ కెవిఎన్ శశికళ,మాజీ ఎంప్లాయ్‌మెంట్ అధికారి సతీష్‌కుమార్, పాయకరావుపేట ఎంపిపి కుంచేమధు,శ్రీనివాస్ అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతీ బిడ్డకు అందించాలి

మాకవరపాలెం అగష్టు 2 ప్రభాతవార్త



పుట్టిన బిడ్డకు తల్లిపాలకు మించిన దివ్య ఔషదం మరొకటి లేదని బిడ్డకు అవసరమైన మేరకు తల్లిపాలను చిన్నారికి ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్(కోటవురట్ల,ప్రాజెక్టు) రమణమ్మ తెలిపారు. ఈమేరకు శుక్రవారం గిడుతూరులో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నారుల తల్లులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన సూపర్‌వైజర్ మాట్లాడుతూ ప్రతీ తల్లి తల్లి పాలు ప్రాముఖ్యతను గుర్తించాలని పుట్టిన బిడ్డ అరోగ్యంగా ఎదగాలంటే తల్లిపాలను పూర్తిస్థాయిలో తాగించాలన్నారు. కార్యక్రమంలో గిడుతూరు అరోగ్యకార్యకర్త నాగలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన ప్రతీ బిడ్డను తు.చ తప్పకుండా తల్లిపాలు ఇవ్వడమే కాకుండా వారి అరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద కనబరచాలన్నారు.పిల్లలకు స్నానం చేయించే సమయంలో శుభ్రమైన కాటన్ గుడ్డతో నెమ్మదిగా తువాలన్నారు. కార్యక్రమంలో రాజేశ్వరి సీనియర్ అంగనవాడి కార్యకర్త ధనమ్మ గిడుతూరు సెక్టార్ పరిదిలోని అంగనవాడి కార్యకర్తలు అరోగ్యసిబ్బంది చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



## వరదనీటిలో మునిగిపోయిన వ్యక్తి మృతదేహం లభ్యం

### కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి మండల నాయకులు

చింతూరు ఆగష్టు2 ప్రభాతవార్త

చింతూరు మండలం ఉలుమూరు గ్రామములో గురువారం పూసం రామయ్య(64) అనే గిరిజనుడు వరదనీటిలో మునిగి పోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు పంచాయితీ అధికారులకు సమాచారం ఇవ్వటంతో మునిగిన ప్రదేశంలో పడవ సహాయంతో గాలింపు చేట్టారు.అర్ధరాత్రి సమయంలో మృతదేహాన్ని వెలికితీశారు. శుక్రవారం ఉదయం టిడిపి మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రహదారి సౌకర్యం లేకపోవటంతో పడవలపై ప్రయాణం చేసి ఆ గ్రామానికి చేరుకోని మృత దుహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డితో పాటు ఓబిళనేని నర్సింహారావు,సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## జెకెసిటి ఆధ్వర్యంలో మంచినీటి బోరు ఏర్పాటు

చింతూరు ఆగష్టు2 ప్రభాతవార్త



చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామములో జెకెసిటి ఆధ్వర్యంలో శుక్రవారం మంచినీటి బోరును ప్రారంభించారు. చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్‌ను గ్రామస్తులు తమకు మంచినీటి సమస్యల ఉందని,బోరింగ్ ఏర్పాటుచేయాలని అభ్యర్ధించారు. దాంతో స్పందించిన ఆయన రూ॥70వేలు వెచ్చి బోరువేయించి,హ్యాండిల్ బిగించి శుక్రవారం ప్రారంభించి గ్రామస్తులకు అప్పగించారు. మంచినీటి సమస్య ఉంటె తన దృష్టికి తీసుకోని వస్తె తక్షణం తీరుస్తామని జమాల్‌ఖాన్ హామి ఇచ్చారు. గ్రామపటేల్ సోడె శ్రీను,జెకె సిటి సభ్యులు షాజహాన్,రియాజ్,బోర్ర శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో వరద బాధితులకు రూ.3 వేల నష్టపరిహారం పంపిణీ

చింతూరు ఆగష్టు2 ప్రభాతవార్త



గోదావరి-శబరి వరదల కారణంగా ముంపునకు గురైన కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి రూ.3వేలు నష్ట పరిహారాన్ని ప్రకటించింది. శుక్రవారం చింతూరు మండల కేంద్రంలోని శబరి ఒడ్డు. సంత పాకల్లో అధికారులు ప్రతి కుటుంబానికి నష్టపరిహారాన్ని అందజేశారు. తాశీల్దార్ నజీముల్లా, వి.ఆర్.వో రామిశెట్టి, పంచాయితీ సిబ్బంది, మండల తెలుగుదేశం అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, ఎస్.ఎ.ఆసీఫ్, ఓబిళనేని నర్సింహారావు చౌదరి,సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ అదనపు బెడ్లు

చింతూరు ఆగష్టు2 ప్రభాతవార్త

చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ సెంటర్‌లో బెడ్ల కొరత కారణంగా ఇబ్బందులు తలెత్తాయి.బెడ్ల ఆవశ్యకతను ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డా॥కోటిరెడ్డి, డిప్యూటిఅండ్ హెచ్ఒ డా॥పుల్లయ్యాలు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకోని వెళ్ళారు.దాంతో స్పందించిన ప్రాజెక్టు అధికారి విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ దృష్టికి తీసుకోని పోవటంతో దాదాపు రూ॥9లక్షలు వెచ్చించి అదనపు బెడ్లు ,యంత్రసామాగ్రిని శుక్రవారం అందుబాటులోకి తెచ్చారు.రోగుల యొక్క సమస్యలను అదనపు పరికరాల అవసరాన్ని అపోలో డయాలసిస్ ప్రవేట్ లిమిటెడ్ సౌత్ ఇండియా మేనేజర్ మధుకిరణ్‌తో మాట్లాడారు.దాంతో మొత్తం 8బెడ్లు అందుబాటులోకి వచ్చాయని, డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ పుల్లయ్య తెలిపారు.మరింత మందికి అదనపు వైద్యసేవలు అందించే వీలు కలుగుతుందని, ఇప్పటివరకు ఈ సెంటర్ ద్వారా 15323 మంది సేవలు అందించినట్టు ఆయన తెలిపారు.ప్రతి నెల మూడు షెప్టుల్లో నెలకు 58 మందికి వైద్యసేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు.

## మొబైల్‌యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులపై కరపత్రాలు పంపిణీ

### ఏఇ చిన్నబాబు, సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, అగష్టు 2, ప్రభాతవార్త

విద్యుత్ బిల్లులను మొబైల్ యాప్‌ల ద్వారా చెల్లించే విధానాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆపురేషన్ సర్కిల్ రాజమహేంద్రవరం వారు రూపొందించిన కరపత్రాలను మండలంలో వినియోగదారులకు కాంట్రాక్ట్ సిబ్బంది అందించి అవగాహన కల్పిస్తున్నారని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సబ్ఇంజనీర్ సురేష్‌కుమార్‌లు తెలిపారు.జూలై ఒకటో తేదీ నుండి ఈస్ట్రన్ పవర్ యాప్ ద్వారా గూగుల్ పే, పేటిఎం, క్రెడిట్, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్‌ల్లో ఎలా చెల్లించాలల్లో కరపత్రంలో వివరించారు. క్యూఆర్ కోడ్‌ను గూగుల్ పే యాప్‌ల ద్వారా స్కాన్ చేసుకుని విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని, అదనపు చార్జీలు ఉండవని కాంట్రాక్ట్ సిబ్బంది పులిమెట్ల రమణ జెడ్డంగిలో శుక్రవారం విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు, ఏవిధమైన పిర్యాదులు ఉన్నా 1912 టోల్‌ఫ్రీ నెంబరు ఫోన్ చేసి తెలుపవచ్చునని ఏఇ చిన్నబాబు, సబ్ఇంజనీర్ సురేష్‌కుమార్ అన్నారు.

## పూర్తి స్థాయిలో తగ్గుముఖం పట్టిన వరదలు

### సహాయక కార్యక్రమాలు నిలిపివేత -శిబిరాల నుంచి ఇంటిదారి పట్టిన బాధిత కుటుంబాలు -మొత్తం 29203 కుటుంబాలకు వరద సహాయం : చింతూరు ఐటిడిఎ పివో కావూరి చైతన్య

చింతూరు ఆగష్టు2 ప్రభాతవార్త

వరదలు పూర్తి స్దాయిలో తగ్గుముఖం పట్టడంతో సహాయక శిభిరాల నుంచి వరద భాధిత కుటుంబాలు ఇంటిముఖం పట్టాయి.అధికార యంత్రాంగం మొత్తం సహాయక చర్యలను నిలిపివేస్తున్నట్టు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం 34.2 అడుగులకు చేరటంతో నీటమునిగిన రహదారులన్ని తెరుచుకున్నాయి.వరద సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకున్న 49 పడవలు,10లాంచీలు,2 యన్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ఉపసంహరించుకున్నారు. రహదారులు బయటపడ్డ చోట పేరుకోని పోయిన బురదను తోలగించే పనుల్లో రహదారులు భవనాలశాఖ అధికారులు నిమగ్నమయ్యారు.వరదల కారణంగా 191 గ్రామాల్లోని 29203 కుటుంబాలు ముంపునకు గురైనట్టు అధికారులు స్పష్టం చేశారు.చింతూరులో 7510,కూనవరంలో 9995,వి.ఆర్.పురంలో 9850, ఎటపాకలో 1848 కుటుంబాల వరద ముంపుకు గురి అవ్వగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చిన 25కేజిల బియ్యం, ఆయిల్, పప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు అందజేశారని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ.3000చోప్పున మొత్తం రూ.87609000లో శుక్రవారం సాయంత్రానికి సగభాగం లబ్దిదారులకు అందజేయటం జరిగిందని, శనివారం సాయంత్రానికి పూర్తి స్దాయిలో వరద సహాయం అందజేయటం నూరుశాతం పూర్తి అవుతుందని పివో తెలిపారు. పంచాయితీల పరిధిలో పారిశుధ్యం,దోమల నివారణ, మురుగునీటి తరలింపు వంటి కార్యక్రమాలపై పంచాయితీ అధికారులు చర్యలు చేపట్టి ఎక్కడా మలేరియా, డెంగు, విషజ్వరాలు ప్రభలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యఆరోగ్య శాఖ అప్రమత్తంగా వైద్యశిభిరాల నిర్వహణతో ఎక్కడా విషజ్వరాలు ప్రభలేదని,20 మంది స్దానిక వైద్యులతో పాటు మరో 11 మంది వైద్యులను అదనంగా నియమించి వైద్యసేవలతో పాటు మొత్తం 1160 మెడికల్ క్యాంపులు నిర్వహించి 24586 రోగులకు వైద్యసేవలు అందించారు. కేవలం 97 చర్మ సంభంధమైన సమస్యలు, 81 జ్వరం కేసులు వచ్చినా ఎక్కడా మలేరియా నిర్దారణ కాలేదని, వైద్యసేవలను ఆయన కొనియాడారు.

## 6,415 మందికి పింఛన్ల సొమ్ములు అందజేత : ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, అగస్టు 2, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో గల 6,464 మంది పించను దారులు ఉండగా, వారిలో 6,415 మందికి పించను సొమ్ములు అందించడం జరిగిందని ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఒకటో తేదీ ఉదయం ఐదు గంటలు నుండి రెండో తేదీ రాత్రి ఏడు గంటల వరకూ జరిగిన పించన్ల పంపిణీ 98.99 శాతంగా నమోదు అయ్యిందన్నారు. ఇంకా రాత్రి కూడా పంపిణీ కొనసాగిస్తున్నారని ఎంపిడిఓ వెల్లడించారు. రెండు రోజులు పాటు పించన్లను ఇంటింటికీ వెళ్ళి లబ్ధిదారులకు అందించి ప్రతీ గంటకూ సమాచారాన్ని అందించడంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు విశేషంగా పనిచేసారని ఎంపిడిఓ అభినందించారు.

## ఎస్‌బిసి వంతెనపై నేవల్ గుర్తింపు కార్డు ఉద్యోగులకు అనుమతించాలంటున్న కార్మిక సంఘాలు ..

### సమస్యపై ఎంఎల్ఏ గణబాబుకు వినతిపత్రం ఇచ్చిన నేవల్‌డాక్‌యార్డు బిఎంఎస్ కార్మిక సంఘం ...



జ్ఞానాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

సర్దార్‌వల్లబాయి పటేల్ వంతెన రాజకీయ మలుపు తిరుగుతోంది. నేవల్‌డాక్‌యార్డు వంతెన సర్దార్ వల్లబాయి పటేల్ వంతెన కూలగొట్టి నూతన వంతెన నిర్మాణం చేపట్టడానికి విశాఖ పోర్టు ఆగస్టు 1వ తేదీ నుంచి రాకపోకలను నిలిపివేసింది. దీంతో నగరం నుంచి గాజువాక ప్రాంతాలకు స్పష్టమైన రాకపోకలు స్థంబించాయి. నేవీ పరిధిలో ఉన్న షిప్ బిల్డింగ్ సెంటర్ (ఎస్‌బిసి) సముద్రంపై వంతెన నిర్మాణం చేపట్టింది. ఈ వంతెనను ఎస్‌బిసి సొంతంగా వినియోగించుకుంటుంది. ప్రస్తుతం సర్దార్ పటేల్ వంతెన నిర్మాణపనులు ప్రారంభంకావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నేవల్‌డాక్‌యార్డు ఉద్యోగులు ఎస్‌బిసి వంతెనపై నేవీ ఐడి కార్డులు ఉన్న ఉద్యోగులను అనుమతించాలని కార్మిక సంఘాలు ఎస్‌బిసి అధికారులను కోరినప్పటికీ వారు అంగీకరించడం లేదు. ఈ సమస్య స్థానిక శాసనసభ్యులైన గణబాబుకు చేరింది. దీనిపై నేవల్ డాక్‌యార్డు బిఎంఎస్ కార్మిక సంఘం శుక్రవారం బిఎంఎస్ అధ్యక్షులు సాగర్ నేతృత్వంలో ఎంఎల్ఏ గణబాబును కలిసారు. గణబాబు కూడా బిఎంఎస్ కార్మికులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఐడి కార్డులు ఉన్న ఉద్యోగులను అనుమతించేలా తాము చర్యలు చేపట్టనున్నట్టు ఎంఎల్ఏ బిఎంఎస్ నాయకులకు తెలిపారు. దీనిపై నేవల్‌డాక్‌యార్డు గుర్తుంపు పొందిన బిఎంఎస్ కార్మిక యూనియన్ శుక్రవారం స్థానిక శాసనసభ్యులు గణబాబుకు సమస్య వివరించి మెమొరాండం అందజేశారు. ఎంఎల్ఏ గణబాబు దీనిపై స్పందించి ఈ సమస్యను ఎంపి భరత్‌కు కూడా నివేదించినట్టు తెలిపారు. భరత్ తూర్పు నౌకాదళ ప్రదానాదికారితో చర్చించి సమస్యకు పరిష్కారం వచ్చేలా చేస్తామని గణబాబు బిఎంఎస్ అధ్యక్షులు సాగర్‌కు తెలిపారు. తాము ఐడి కార్డులు లేని ప్రజలను కూడా వంతెనపై రాకపోకలు సాగేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. స్థానిక నేవీ అదికారులు అంగీకరించకుంటే పార్లమెంట్ స్థాయిలోనైనా చర్చించి ఐడి ఉద్యోగులను అనుమతించేలా ప్రయత్నాలు చేస్తామని ఎంఎల్ఏ నాయకులకు వివరించారు. దీనిపై కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నేవీ గుర్తింపు కార్డులు ఉన్న ఉద్యోగులకు ఎస్‌బిసి వంతెనపై రాకపోకలు సాగించే ఏర్పాటు చేస్తామని ఎంఎల్ఏ గణబాబు హామీ ఇచ్చినట్టు యూనియన్ అధ్యక్షులు సాగర్ తెలిపారు. గుర్తింపు పొందిన బిఎంఎస్ కార్మిక నాయకులు పాల్గొని గణబాబును పుష్పగుచ్ఛంతో అబినందించారు. ఎంఎల్ఏ కూడా తాను ఎల్లవేళల కార్మికుల కోసం పనిచేయనున్నట్టు వారికి తెలిపారు.

## బిట్ కాయిన్ పేరుతో మోసం..

గోపాలపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అద్భుత శక్తులు వున్న కాయిన్ అంటూ నమ్మబలికి మోసం చేసిన వ్యక్తిని కిడ్నాప్ చేసిన నలుగురు వ్యక్తులు కటకటాలపాలయ్యారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రయత్నం చేసిన నలుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గోపాలపట్నం పోలీసులు అందించిన వివరాల మేరకు తెలంగాణ రాష్ట్రం, అశ్వారావుపేటకు చెందిన గుత్తుల నారాయణరావు(43) స్థానికంగా అజంతాపార్క్ చెందిన ఎ.అజయ్‌కుమార్(33) ఆదర్శ నగర్‌కు చెందిన ఎ.తాతయ్యలుకు పరిచయమయ్యాడు. తన వద్ద మహిమ గల పురాతన కాయిన్ వుందని నమ్మబలికి 1.7 లక్షల రూపాయలకు విక్రయించాడు. కాయిన్‌ను కొనుగోలు చేసిన అజయ్, తాతయ్యలు తమ స్నేహితులైన గుంటూరుకు చెందిన ఎం.మనోజ్‌కుమార్(22), ఆదర్శనగర్‌కు చెందిన ఎ.ప్రవీణ్‌కుమార్(32)లను జతకలుపుకున్నారు. మహిమలు రావాలంటే కాయిన్‌కు ప్రత్యేక పూజలు జరపాలని తెలిపిన నారాయణరావు గత వారం రోజులుగా ప్రహ్లాదపురం దరి చందనపురి కాలనీలోని ఒక ఇంట్లో పూజలు చేస్తు వచ్చాడు. కాగా తాము మోసపోయామని గ్రహించిన నలుగురు వ్యక్తులు నారాయణరావును తమ సొమ్ము వాపసు ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో పాటు నిర్బంధించారు. విషయం తెలుసుకున్న నారాయణరావు కుమారుడు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. విచారణ జరిపిన పోలీసులు సదరు గృహం గోపాలపట్నం పోలీసు స్టేషను పరిదిలో వుందని గుర్తించి వారికి సమాచారం అందించారు. గోపాలపట్నం పోలీసులు స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాల్లో తిరుగాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## నకిలీ పత్రాలతో బురిడీ!

విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త

అడ్డదారులతో ఆస్తిని కాజేసేందుకు ప్రయత్నించిన నలుగుర్ని ఫోర్త్ టౌన్ పోలీసులు శుక్రవారం ఆరెస్టు చేశారు. అమకున్న ఆధికారాన్ని అడ్డం పెట్టుకొని ఓ వ్యక్తి మృతికి కూడా కారణమైనందుకు చట్టాన్ని న్యాయాన్ని దిక్కరించి ఆస్తిని సొంతం చేసుకునేందుకు పాల్పడినందుకు వారంతా పోలీసులకు చిక్కారు. న్యాయస్థానం ఆదేశాలతో అరెస్టయ్యారు. పోలీసలపైనా తప్పుడు ఫిర్యాదులతో హడావిడి చేయడంతో చివరకు వారి పాపం పండింది. మరొకరి ఆస్తిని కాజేసేందుకు జీవీఎంసీ, ఈపీడీసీఎల్ సిబ్బందితో కుమ్మక్కై నకిలీ పత్రాలు తప్పుడు దస్తావేజులు మోసపూరిత డాక్యుమెంట్లు సృష్టించిన విషయాన్ని పోలీపులు పటాపంచలు చేశారు. బంధువులు సైతం నివ్వెరపోయేలా చేసిన వారిపై కేసు నమోదైంది బాధితులు సాక్ష్యాత్తు నగర పోలీసు కమిషనర్ ను ఆశ్రయించి జరినిందంతా వివరించగా సీపీ ఆదేశాలు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఇంటి యాజమాని మృతితో విచారంలో మునిగిపోయిన సమయాన్ని చూసి ఇంటి తాళాలు పగలుకొట్టి మరీ ఇంటిని ఆక్రమించేసిన వారిపై పోలీసులు కొరడదా ఝులిపించారు. వారి మోసాల చిట్టా బయట పడడంతో చివరకు కటకటాలపాయ్యారు. ఆస్తి కోసం ఒక కుటుంబాన్ని క్షోభకు గురి చేసిన తండ్రి ఇద్దరు కుమార్తెలు అల్లుడ్ని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఆస్తీ కోసం పోలీసులపైనా రుబాబు లలితానగర్‌కు చెందిన కొల్లి కృష్ణవేణి కృష్ణారెడ్డికి రెండు అంతస్తుల ఇల్లు ఉంది కృష్ణారెడ్డి రైల్వేలో పని చేసి రిటైరై 2003లో ఆయన మృతి చెందారు. కృష్ణవేణి దంపతులకు పిల్లలు లేరు దీంతో ఆమె బాద్యతలన్నీ ఆమె తమ్ముడు తమ్మారెడ్డి పెద్దకుమార్తె దుర్గాసి రాజరాజేశ్వరిని పెంచుకుందామని కృష్ణవేణి భావించారు. కృష్ణవేణి తన పేరిట ఉన్న ఆస్తిలో ఒక భాగాన్ని రాజేశ్వరికి ఇచ్చేందుకే నిర్ణయించుకున్నారు. పై అంతస్తును రాజేశ్వరి పేరిట కింద పోర్షన్‌ను తమ బాగోగులు చూసిన వాసుకు ఇచ్చేందుకు పత్రాలు కూడా సిద్ధం చేశారు. కేన్సర్ కారణంగా ఆమె మృతి చెందారు. కృష్ణవేణి ఆస్తి విషయం మొత్తం కుటుంబంలో అందరికీ తెలుసు. దీంతో మానసికంగా కుంగిపోయిన వాసు గతేడాది నవంబర్ 26న మృతి చెందారు. రిజిస్టర్డ్ వీలునామా ఉన్నా తమ్మారెడ్డి కుటుంబ సభ్యుల్ని పోలీసుల్ని సైతం బురిడీ కొట్టించారు.కృష్ణవేణి ఇంటిని పూర్తిగా ఆక్రమించుకోవాలన్న దురాశతో లలితానగర్ లోనే ఉంటున్న ఆమె మరిది తమ్మారెడ్డి పెద్ద కుమార్తె రాజరాజేశ్వరి చిన్నకుమార్తె కొవ్వూరి హిమప్రియ, చిన్న అల్లుడు కొవ్వూరి లక్ష్మణరెడ్డి పక్కాస్కెచ్ చేశారు. కోర్టు ఉత్వర్వులు సైతం ధిక్కరిస్తూ గతేడాది జూలై 23న దుర్గాసి రాజేశ్వరి విశాఖ కోర్టులో సివిల్ దావా వేశారు. తీర్పు పెండింగ్ లో ఉండగానే కొల్లి తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు కృష్ణవేణి ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించారు. దీనిపై వాసు కుటుంబ సభ్యులు స్దానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలు కూడా వీరు లెక్కచేయలేదు దీంతో తహసీల్దార్ వీరికి నోటీసులు జారీ చేశారు నవంబర్ 21 2023న శ్రీనివాస్‌రెడ్డికి అనుకూలంగా నాలుగో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నుంచి డిస్మిస్ ఆర్డర్ వెలువడింది. అయినా కూడా తమ్మారెడ్డి కుటుంబ ఆ ఇంటిని ఖాళీ చేయకుండా ప్రభుత్వ వ్యవస్థలన్నింటిని సవాల్ విసిరింది. వాసు కుటుంబంపైనా తరచూ ఫిర్యాదులు చేసేవారు. అప్పటికే వాసు ఆ ఇంటిపై ఆస్తిపన్ను చెల్లిస్తూ వచ్చారు. అయితే కుట్ర పూరితంగా వ్యవహరించిన తమ్మారెడ్డి కుటుంబ సభ్యులు జీవీఎంసీ సిబ్బందితో కుమ్మక్కై తమ్మారడెడ్డి పేరిట మార్పించుకునేలా చేశారు. విద్యుత్ బిల్లులను కూడా తమకు నచ్చినట్టుగా మార్పించుకున్నారు. ఈ నేపథ్యంలో వాసు భార్య రాజ్యలక్ష్మి తన వద్ద ఉన్న ఆధారాలన్నీ పట్టుకుని పోలీసులు రెవెన్యూ అధికార యంత్రాంగం చుట్టూ కాళ్లరిగేలా తిరిగింది ఎవరికి వారు ఆ పని తమది కాదంటే తమది కాదని చేప్పేయడంతో చివరకు పోలీసు కమిషనర్‌ను ఆశ్రయించాల్సి వచ్చింది. జీవీఎంసీలోనూ అక్రమాలు జరిగాయిన ఆమె ఆధారాలతో సహచూపించింది. జీవీఎంసీ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పద్మజతో కుమ్మక్కయిన సంఘటనను సమాచార హక్కు చట్టం ద్వారా సంపాదించిన పత్రాలతో సహ రుజువు చేసింది. ఫ్యామిలీమెంబర్‌స సర్టిఫికేట్ ఎఫ్ఎంసీ మార్పు చేయించి మార్పు చేయించిన వైనాన్ని స్పష్టం చేశారు. ఫ్యాబ్రికేటెడ్ డాక్యుమెంట్‌ను సృష్టించారని సీపీ సైతం గుర్తించారు. ఆ డాక్యుమెంట్‌లో కొల్లి కృష్ణారెడ్డి డేత్ డేట్‌ను కూడా మార్పించేయడాన్ని పోలీసులు పరిశీలించారు. దీంతో కృష్ణవేణి ఆస్తిని అక్రమంగా కాజేయాలని చూసిన తమ్మారెడ్డి తమ్మారెడ్డి పెద్దకుమార్తె రాజరాజేశ్వరి చిన్న కుమార్తె కొవ్వూరి హిమప్రియ చిన్న అల్లుడు లక్ష్మణరెడ్డి ని శుక్రవారం సీఐ విజయ్‌కుమార్ ఆదేశాలతో ఎస్ఐలు వెంకట్రావు ప్రమీల ఏఎస్ఐ రాంభట్ల శ్రీనివాస్, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. కొల్లి తమ్మారెడ్డి అతని ఇద్దరు కుమార్తెలు ఎండాడ సమీపంలోని ప్రముఖ ప్రైవేట్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పనిచేస్తున్న దుర్గాసి రాజరాజేశ్వరి విజయనగరంకు చెందిన కొవ్వూరి హిమప్రియ చిన్న అల్లుడు కొవ్వూరి లక్ష్మణరెడ్డి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నలుగురు నిందితుల్ని కోర్టుకు హాజరపరిచారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHABBIR SAJJAD BHAI DHAMANGAMWALA S/O SAJJAD DHAMANGAMWALA , R/O FNO.5 HORIZON MUBARAK COLONY, RUSHIKONDA, VIZAG changing my name from SHABBIR SAJJAD BHAI DHAMANGAMWALA to SHABBIR SAJJAD DHAMANGAMWALA S/O SAJJAD DHAMANGAMWALA henceforth being called as SHABBIR SAJJAD DHAMANGAMWALA for all purposes.
(Ro.No.18062)

★ I, ANUMULA KUMARA RAJA S/O ANUMULA VENKATA RAMA KRISHNA RAO, R/O 9-13-45/15,CBM COMPOUND, VIZAG changing my name from ANUMULA KUMARA RAJA to ANUMULA KUMAR RAJA S/O ANUMULA VENKATA RAMA KRISHNA RAO henceforth being called as ANUMULA KUMAR RAJA for all purposes.
(Ro.No.18088)

★ I, ANUMULA RAMA KRISHNA RAO S/O ANUMULA ANJANEYULU, R/O 9-13-45/15,CBM COMPOUND, VIZAG changing my name from ANUMULA RAMA KRISHNA RAO to ANUMULA VENKATA RAMA KRISHNA RAO S/O ANUMULA ANJANEYULU henceforth being called as ANUMULA VENKATA RAMA KRISHNA RAO for all purposes.
(Ro.No.18099)

★ I, RAPARTI NARASIMHA MURTY S/O RAPARTHI VENKATA RAO, R/O 43-4-15, RAILWAY NEW COLONY, VIZAG changing my name from RAPARTI NARASIMHA MURTY to RAPARTHI NARASIMHA MURTHY S/O RAPARTHI VENKATA RAO henceforth being called as RAPARTHI NARASIMHA MURTHY for all purposes.
(Ro.No.17911)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## కేంద్ర ఎంఎస్ఎంఈ మినిస్టర్‌ను కలిసిన ఎంపి శ్రీభరత్



6లో

## ఇంకెన్నాళ్లు .. డోలీ కష్టాలు!

- చినుకుపడితే గిరిపుత్రుల నానా అవస్థలు
- బిక్కుమంటూ జీవనం
- ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించాలని వేడుకోలు



9లో

విశాఖ స్థానిక సంస్థల ..

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స

- అనూహ్య నిర్ణయం తీసుకున్న జగన్
- నిరాశలో ఆశావహులు
- పార్టీ నుంచి సహకారం అందేనా ?
- కూటమి అభ్యర్థిగా గండి బాబ్జీ ఖరారు ?



6లో

# పచ్చని చెట్లపై గొడ్డలి వేటు





మున్సిపల్, విద్యుత్ అధికారుల మధ్య సమన్వయలోపం ఆవేదన వ్యక్తం చేస్తున్న పర్యావరణవేత్తలు

6లో

ఎర్రమట్టి దిబ్బల ఘటనపై ...

## గనుల శాఖ నోటీసులు

- జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఫిర్యాదుపై స్పందించిన ప్రభుత్వం



6లో

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా / ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు





6లో

## నక్కపల్లిలో బొత్సకు ఘన స్వాగతం



6లో

## బిట్ కాయిన్ పేరుతో మోసం

- రాజులకాలం నాటి రాగి కాయిన్ అమ్మి, రూ. లక్షా డబ్బై వేలు సొమ్ము చేసుకున్న కేటుగాళ్లు
- గోపాలపట్నం వాసులను మోసం చేసిన తెలంగాణ వ్యక్తులు



6లో

## నకిలీ పత్రాలతో బురిడీ..!

- లలితానగర్‌లో ఆస్తిని కాజేసేందుకు ప్రభుత్వ విభాగాలతోనూ కుమ్మక్కు
- జివిఎంసి, ఈపిడిసిఎల్ నుంచి ఫేక్ డాక్యుమెంట్లు
- నలుగుర్ని అరెస్టు చేసిన ఫోర్త్ టౌన్ పోలీసులు

6లో

## భారీ జాతీయ జెండా ర్యాలీ

**- అసెంబ్లీ ఆవరణలో పింగళి విగ్రహం ఏర్పాటు చేయాలి**

విశాఖపట్నం, ఆగస్టు1, ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో పింగళి వెంకయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని స్వామి వివేకనంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలను పురస్కరించుకొని 100 అడుగుల భారీ జెండా ర్యాలీని శుక్రవారం నగరంలో నిర్వహించారు. స్థానిక 39వ వార్డు గానుగుల వీధిలోని వివేకనంద సంస్థ నుండి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియాలోని రాణి విగ్రహం వరకు సూరడా అప్పారావు నేతృత్వంలో జాతీయ జెండా ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఏపి,తెలంగాణ రౌండ్‌టేబుల్ సంస్థ చైర్మన్ మక్సూద్అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



నగరంలో వీధులు, కాలనీలు...

## నిత్యం శుభ్రపరచండి : కమిషనర్



9లో

## ఇంటికి వెళ్లి పింఛన్ ఇచ్చిన జాయింట్ కలెక్టర్... అభిషేక్ గౌడ్.

ఎటపాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త



వివిధ రకాలైన సామాజిక పింఛన్లు ఎక్కడికక్కడ లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు. ఎటపాక మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో వికలాంగ పింఛన్ వికలాంగుడికి జాయింట్ కలెక్టర్ అందజేశారు. పింఛన్లు సకాలంలో అందజేసే విధంగా ఎక్కడికక్కడ అధికారులను సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంట తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద సహాయం కోసం నిరసన...

ఎటపాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త



మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో ఎంపీటీసీ కంటె రాజు,సర్పంచ్ గడం భద్రమ్మ ,ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ ఆధ్వర్యం లో వరద బాధితులకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందలేదు అని బాధితులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వరదల వల్ల రైతులు, కూలీలు పనులు లేక పస్తులుండవల్సి వస్తుందన్నారు. చుట్టూ పక్కల మండలాల వారికి వరద ముంపు గురికాని వారికి కూడి వరద సహాయం 3వేల రూపాయలతో పాటు, 25 కేజీల బియ్యం అందించారని, మా మండలంలో మా గ్రామం చుట్టూ నీరు చేరి పంటలు వేయలేని మాక కూడా వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఇదే విషయం మా గ్రామానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ గారికి కూడా పలమార్లు తెలిపామని , వరదలలో ఇళ్ళు మునిగి బస్టాండ్ లో వుంటున్న పల్లె కారులకు టార్పాలిన్ లు ఇవ్వాలని .వరద సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు3000వేల రూపాయలు గ్రామ పంచాయతీ లోని వారందరికీ ఇచ్చేంతవరకు ,ఎన్ని రోజులైనా ఇక్కడే వుండి మా ఆవేదన, నిరసన తెలుతామన్నారు

## మహాలక్ష్మీ అమ్మవారికి స్వర్ణ పుష్పార్చన

ఆనందపురం, ఆగస్టు, 2, ప్రభాతవార్త



గంభీరంలో ఉన్న శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ మహా లక్ష్మీ అమ్మ వారికి స్వర్ణ పుష్పార్చన నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త పైడా కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ నెల 5 నుండి సెప్టెంబర్ 9 వరకు నెల రోజులు పాటు శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి భక్తులు గోత్ర నామాలతో స్వర్ణ పుష్పార్చన జరిపించడమైనది చెప్పారు. స్వర్ణ పుష్పార్చన, కుంకుమ పూజ చేసుకునే వారు తమ గోత్ర నామాలు ఆలయం వద్ద నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

## క్యాన్సర్ వ్యాధులపై అవగాహన తప్పనిసరి

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 2, ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాధులపై అవగాహన తప్పకుండా అందరు తెలుసుకోవాలని కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లు షేక్ నజీబుల, కుమార్ రత్న అన్నారు. శు క్రవారం అరకు వారపు సంతలో క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ ప్రమాదకరంగా కానీ ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాంతకం కాదని వారు అన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భసంచి క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటివి ఉంటాయని ఉచితంగా నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మానిటలందరూ చేయించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు సర్పంచ్ శారద, ఎంపీహెచ్వో చిన్నయపడాల్ ఎంపీహెచ్ఓ జానకమ్మ, వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కల్వర్టు నిర్మాణం

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 2, ప్రభాతవార్త

ఇటీవల భారీ వర్షానికి గుంటసిమా వెళ్లే రహదారి లో ఉన్న డోమంగి గ్రామ సమీపంలో ఉన్న కల్వర్టు కొట్టుకుపోవడంతో సుమారు 50 గ్రామాల గిరిజనులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో స్పందించిన గుంటసిమ్మ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు సొంత నిధులతో కలవార్ట నిర్మాణం చేపట్టారు. కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అనేకసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో స్పందించిన సర్పంచ్ నాగేశ్వరరావు కల్వర్టు కొట్టుకుపోవడంతో ఆయన సొంత నిధులతో అలాంటుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఆ ప్రాంత గిరిజనులందరూ ఆయన కృషికి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు..

నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



మండలంలోనిపెదబోదుగలం హైస్కూలు లో శు క్రవారం ఉదయం భారత జాతీయ పతాకం రూపకర్త, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ప్రధానోపాధ్యాయుడు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ భారత జాతీయ పతాకం రూపకర్తగా పేరెన్నికగన్న పింగళి వెంకయ్య చేసిన కృషి ని వివరించారు. మహాత్మాగాంధీ, డా.బి.ఆర్.అంబేడ్కర్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి మహనీయులు భారత జాతి నిర్మాణంలో ఎనలేని సేవలందించారని వారినందరి స్ఫూర్తి ని గ్రహించి వారుచూపిన మార్గంలో నడవాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎస్.కుమారి, చిన్నారావు, రమేష్, బాబు, శ్రీ దేవి, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా విద్యాకమిటీ ఎన్నికలను నిర్వహించాలి

యలమంచిలి ఉపవిద్యాశాఖాధికారి సిన్నాడ అప్పారావు

నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త




ఈనెల 8వతేదీన తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్స్ కమిటీ ఎన్నికల ను ప్రశాంతమైన వాతావరణం లో పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని ప్రతీ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని యలమంచిలి జిల్లా ఉపవిద్యాశాఖాధికారి సిన్నాడ అప్పారావు అన్నారు. శుక్రవారం నక్కపల్లి హైస్కూలు లో జరిగిన పేరెంట్స్ కమిటీ ఎన్నికల నిర్వాహణ అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ , ప్రధానోపాధ్యాయులు వేమగిరి సూర్యరాజు, రాణి లలిత, నారాయణరావు,డి.సత్యారావు, అప్పలరాజు,సుందరరావు,చోడిశెట్టి సత్యనారాయణ త్రినాధరావు, మూర్తిరాజు, కవిత, లు పాల్గొని విద్యాకమిటీ ఎన్నికల నిర్వహణ గురించి ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, డి.వి.సన్యాసిరావు, శివాజీ,టి.వి.రమణ పి.వెంకటరావు, డి.కొండలరావు ఎస్.ఆర్.పి.డి.అప్పారావు పలుపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వరిలో పొలం బడి ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

- జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు

నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



మండలంలోని ఉద్దండపురం గ్రామం లో పొలం బడి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు రైతులతో మాట్లాడుతూ నారుమడి నుండి పంట కోత వరకు పాటించాల్సిన మెలకువలని విత్తన శుద్ధి కలుపు యాజమాన్యం సమగ్ర చీడ పీడల యాజమాన్యం సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి సమగ్ర సస్య రక్షణ పై సూచనలు చేశారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ పొలం బడి రైతు ఉత్పత్తి దారులు తో అనుసంధానం ద్వారా మేలైన ధరలు కలిపించడం గురించి సూచనలు ఇచ్చారు.తరువాత ప్రొద్దు తిరుగుడు దిగు సంచులు మరియు 50% రాయితీ పై KRB పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా జీవన ఎరువును రైతులకి పంపిణీ చేశారు .ఈ కార్యక్రమం లో , సబ్ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు ,వి ఏ ఏ రాజేష్, రైతు సేవ కేంద్ర సిబ్బంది ,రైతు ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధులు సత్యనారాయణ, చంద్రిక ,గ్రామ ప్రజా ప్రతినిధులు రైతులు ఉన్నారు.

## విద్యుత్ స్తంభాలు దగ్గర అమర్చిన స్విచ్ బాక్సులు కనీసం తాళాలు లేకుండా వదిలేయడంతో ప్రమాదాలు జరగవా...

ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



ఎలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం సమీపంలోనే ఒక విద్యుత్ స్తంభానికి గల స్విచ్ బాక్స్ కిందకు ఉండడం దీంతోపాటు కనీసం స్విచ్ బాక్స్ కి తాళం కూడా లేకపోవడంతో అటుగా చిన్నపిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వెళుతూ ఉంటారు వారికి ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు కనీసం విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ స్తంభానికి ఏర్పాటుచేసిన స్విచ్ బాక్సులకు తాళాలు వేయకపోవడమేంటి ఆ ప్రాంత ప్రజలు విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహంతో ఉన్నారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్విచ్ బాక్సులు ఉన్న దగ్గర తాళాలు వేయవలసిందిగా వారు కోరుచున్నారు

## జోగులన్న బాగున్నావా..

నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు తాడేపల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి జోగుల అన్న బాగున్నావా అంటూ పలకరించడంతోపాటు పార్టీ అండగా ఉంటదని భవిష్యత్తులో పార్టీని ముందుకు నడిపించాల్సిన బాధ్యత నీదేనంటూ ధైర్యం చెప్పారు.

## శభాష్ సచివాలయ ఉద్యోగి గణేష్..



నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త

అనారోగ్యంతో గాజువాక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నక్కపల్లి పట్టణానికి చెందిన ఆలేటి వీరభద్రరావు కు పింఛన్ సొమ్మును ఆసుపత్రికి వెళ్లి సచివాలయ ఉద్యోగి గణేష్ అందజేశారు. గణేశుని కుటుంబ సభ్యులు కార్యదర్శి పివిపి రాజశేఖర్ లు అభినందించారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు ఇవ్వడం వలన సంతోషం వ్యక్తం చేస్తూ బాబు జగజీవన్ రామ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం పలువురు ప్రజాప్రతినిధులు దళిత సంఘాలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న కోరిక ఈ నాటికి నెరవేరింది అంటూ వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ మాస్టర్, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు తదితరులు ఉన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు కూటమి నాయకులు ఘన నివాళులు



నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం సుప్రీంకోర్టు సంచలనాత్మక తీర్పు ఇవ్వడం వలన సంతోషం వ్యక్తం చేస్తూ బాబు జగజీవన్ రామ్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులతోపాటు దళిత సంఘాలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న కోరిక ఈ నాటికి నెరవేరింది అంటూ వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, జిల్లా బిజెపి నాయకులు పోలినాటి నానాజీ ,విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ మాస్టర్, సర్పంచ్ పెదపూడి శంకర్రావు, గంట నరసింగరావులు ఉన్నారు.

## నక్కపల్లిలో తల్లిపాల వారోత్సవాలు





నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త

తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి వీవర్స్ కాలనీ వద్ద ఉన్న అంగన్వాడి సెంటర్ లో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే .లలిత మాట్లాడుతూ తల్లిపాలలో ఉన్న పోషకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజరలు సౌజన్య ,తులసి,కనకదుర్గ , అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు కాలువలు ద్వారా నీరు అందించాలి



నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు ఎస్.రాయవరం మండలం పి.ధర్మవరం వరహానదిలో నీరు ప్రవహిస్తోంది అయినా నదిని ఆనుకుని ఉన్న గ్రామాలలో వ్యవసాయ భూములకు కాలువలు ద్వారా నీరందక వరినారు మళ్ళు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులకు కాలువలు ద్వారా నీరు దించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం రైతులతో కలిసి పి.ధర్మవరం,ఏటి కొప్పాక, పద్మనాభ రాజు పేట రెవెన్యూ లో ఉన్నా మిరాసీ కాలువను పరిశీలించారు. ఈ మిరాసి కాలువ ద్వారా నీరు వస్తేనే పి.ధర్మవరం , పద్మనాభ రాజు పాటు,పులపర్తి,గూండ్రుబిల్లి గ్రామంలో వరినాట్లు వేయడం జరుగుతుంది, అటువంటి ఈ కాలువ పూడిక పోయి,తుప్పలు,డొంకలతో నిండిపోయింది నీరు పారడానికి అవకాశం లేకుండా ఉంది.వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి ఈ కాలువ పూడిక తీయించి,తుప్పలుడొంకలు తొలగించి రైతులకు నీరందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ఎం.రాజేష్, ఎస్.గోవిందరావు,కె.రమణ,కె.బాబూరావు,ఎ.లోవరాజు, ఎస్.సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించండి

### సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్

అరకులోయ, ఆగస్టు, 2, ప్రభాతవార్త




ఉపాధి కూలీల బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శు క్రవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బి పోతురాజు ,, గౌరవ అధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి కూలీల వేతనాలు141 కోట్లు వరకు బకాయి ఉందని తక్షణమే వాటిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కూలి పనిచేసి తొమ్మిది వారాలు గడిచిన వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమని వారు అన్నారు. జిల్లాలో నాలుగు లక్షల 59 వేల మంది కూలీలు ఉపాధి పొందుతున్నారని, సకాలంలో కూలి డబ్బులు చెల్లించకపోతే ఎలా బ్రతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులను విడుదల చేసి, కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ఉపాధి కూలీలు బకాయి పడ్డ డబ్బులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున కూలీలతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని వారు హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు తాముల జోషి, కొర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మత్స్యకార సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో గళ మెత్తిన దేశం పార్టీ పాడేరు డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగ స్వామి

ముంచంగిపుట్టు, ఆగస్టు, 2, ప్రభాతవార్త





ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల ఎంపీడీవో సమావేశం మందిరంలో శుక్రవారం నాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పాల్గొన్నారు .ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అదేవిధంగా గిరిజన మత్స్యకారులకు లైసెన్స్, వలలు, బొట్లు ఉచితంగా ఇవ్వాలనీ వర్షాల కారణంగా మత్స్య గెడ్డ ఉధృతికి వలలు,బొట్లు కొట్టుకుపోయిన గిరిజన మత్స్యకార రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గెడ్డ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన మత్స్యకారులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుల తరఫున ఆయన కోరారు. అదేవిధంగా ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ కెందుగూడ స్కూల్ భవనం లేదని విద్యార్థులు బాధపడుతున్నారని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి 15 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని, అందుకు గాను నారా లోకేష్ దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు


## పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలి

నర్సీపట్నం ఆగస్టు, 2, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆదేశించారు. శు క్రవారం శానిటరీ విభాగంలోని శానిటరీ సెక్రటరీలతో సమావేశమై మాట్లాడారు. మున్సిపాలిటీలోని అన్ని సచివాలయ పరిధిలో ఉన్న కాలువలు, జంక్షన్ వద్ద ఉన్న పాయింట్లు శుభ్రం చేయించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు నిషేదం కోసం కృషి చేయాలన్నారు. వర్షాకాలం కావడంతో వేడి నీటిని అందించాలని హోటళ్లు, టీ షాపు యాజమానులకు సూచించాలని చెప్పారు.

# వరద సహాయం కోరుతూ నిరసన



ఎటపాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త

వరద సహాయం కోరుతూ ఎటపాక మండలం గన్నవరం లో నిరసన కార్యక్రమం, చేపట్టిన Mptc కంటె రాజు , సర్పంచ్ గడం భద్రమ్మ ,ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ) ,గ్రామస్థులు మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ప్రతి ఏటా మా గన్నవరం గ్రామం ముంపునకు గురవుతుందని దీంతో బిక్కు బిక్కు మంటూ వరద భయంతో పునరావాసం లో ఉండడంతో దారులు లేక పనుల లేక పోవడంతో ఇంటివద్దనే ఉంటున్నామ్మన్నారు. పొలాలు గోదావరి ముంపునకు గుర్వవ్వడంతో 4నెలల వరకు రైతులు పంటలు వెయ్యడానికి వీలులేదు. రైతు పైనే ఆధార పడి ఇక్కడ గ్రామస్తులు జీవిస్తున్నారని, ఇప్పుడు రైతు పని లేనప్పుడు రైతు కూలీలు పనులు లేక పస్తులుండవల్సి వస్తుందన్నారు. చుట్టూ పక్కల మండలాల వారికి వరద ముంపు గురికాని వారికి కూడి వరద సహాయం 3వేల రూపాయలతో పాటు, 25 కేజీల బియ్యం అందించారని, మా మండలంలో మా గ్రామం చుట్టూ నీరు చేరి పంటలు వేయలేని మాక కూడా వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఇదే విషయం మా గ్రామానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ గారికి కూడా పలమార్లు తెలిపామని , వరదలలో ఇళ్ళు మునిగి బస్టాండ్ లో వుంటున్న పల్లె కారులకు టార్పాలన్ లు ఇవ్వాలని .వరద సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు3000వేల రూపాయలు గ్రామ పంచాయతీ లోని వారందరికీ ఇచ్చేంతవరకు ,ఎన్ని రోజులైనా ఇక్కడే వుండి మా ఆవేదన, నిరసన తెలుతామన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త

33/11 కెవి పెద్దపల్లి ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి రాంనగర్ ఫీడర్ లైన్ సంబంధించి మెయింటనెన్స్ (చెట్లు తొలగింపు) నిమిత్తం శనివారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శేషుకొండ కాలనీ, ఏఎస్ఆర్ కాలనీ, మర్రిబంద, పాత యర్రవరం, రాంనగర్ ప్రాంతాలకువిద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ కోరారు.

## జీవన ఎరువుల ఉపయోగాలు వాడే విధానం...

ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త



ఎలమంచిలి గ్రామంలో రాపేటి శ్రీను పొలంలో పొటాష్ రిలీజింగ్ బ్యాక్టీరియా వాడే విధానము దాని ఉపయోగాలు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ 500 ఎంఎల్ లిక్విడ్ బాటిల్ 80 నుంచి 100 కేజీల బాగా చివికిన పశువుల ఎరువులో వేసి బాగా కలిపి నీడ ఉన్న చోట 10 నుంచి 15 రోజుల వ్యవధి లో ఉంచి పొలంలో పంట వేసిన వెంటనే లేదు 10 నుంచి 15 రోజుల తరువాత వేసిన్ యెడల ముంచి దిగుబడులతో పాటు నాణ్యమైన పంట వస్తుంది అని దీనివలన రైతులకు తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వచ్చి పోటీష్ డెఫిషియన్సీ రాకుండా ఉంటుందని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని రైతు సేవ కేంద్రం లో అందుబాటులో ఉన్నాయని వాటిని వెంటనే వినియోగించు కోవాల్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్ వ్యవసాయ అధికారి మోహన రావు వ్యవసాయ అధికారి సరోజినీ ఎంపీఈఓ అరుణ అభ్యుదయ రైతులు వెంకట రమణ,చల్లరావు,సూరి అప్పారావు మరియు రాము పాల్గొన్నారు.

## 30 ఏళ్ల ఉద్యమాని నిలబెట్టిన మందకృష్ణ మాదిగ సంకల్పానికి ఇదే నిదర్శనం



సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది సామాజిక న్యాయం వైపు నిలబడింది

ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం

ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాట ఫలితానికి సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది.

ఎటపాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో అగ్నిపర్తి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధమే అని భారత సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ నెల్లిపాక కూడలిలో ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.అనంతరం మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి, పాలాభిషేకం చేసి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ యం. యం.ఆర్ పి యస్ నాయకులు గద్దల.రమణయ్య మాట్లాడుతూఅధర్మ ఓడిపోతుంది ధర్మమే గెలుస్తుంది అన్నమాట మంద కృష్ణ మాదిగ సాధించి చేయించి చూయించారని. ఇది ఆయనకే సాధ్యం ఆయన సామాజిక ఉద్యమానికే సాధ్యం అని యావత్ మాదిగ జాతి గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారికి రుణపడి ఉంటుందని, సుప్రీంకోర్టు ద్వారా మాదిగల ఆకాంక్ష లక్ష్యాన్ని నెరవేసేందుకు సహకరించిన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి బిజెపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మందా. శ్రీనివాసరావు, రాయల. ఈశ్వర్, మందా. సుబ్బు,గద్దల .ప్రవీణ్, గొడ్ల.తిరుపతి,మందా.వీరబాబు,పింగిలి.వెంకన్న,పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

ఆక్యూప్రెజర్ ,సీడ్ థెరపీ ద్వారా ఉచిత చికిత్స

గాజువాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త

గాజువాక లయన్స్ క్లబ్ ,ప్రీతి హెల్త్ కేర్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం (ఆక్యూప్రెజర్ ,సీడ్ థెరపీ చికిత్స) తేదీ 04,ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గాజువాక జగ్గు జంక్షన్ సమీపంలో పోర్ట్ రోడ్‌లో గల గాజువాక లయన్స్ క్లబ్ నందు నిర్వహించబడునని శుక్రవారం ఒక ప్రకటన ద్వారా నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో తల నుంచి పాదాల వరకు వచ్చే నొప్పులకు ఉచితంగా చికిత్స చేయబడును. ప్రజలు పెయిన్ కిల్లర్స్ బారిన పడకుండా ఉండేందుకు ఇటువంటి చికిత్సలు ఉంటాయని తెలియపరచుటకు ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 150 కు పైగా శిబిరాలను నిర్వహించామని ప్రీతి హెల్త్ కేర్ వైద్యులు వైద్యరత్న డాక్టర్ డి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గాజువాక ప్రజలు అందరూ సద్వినియోగ పరచుకోవాలని క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సత్యాల కోటేశ్వర రావు తెలియజేశారు. చికిత్స చేయించుకోవాలనుకునేవారు శనివారం సాయంత్రంలోగా ఫోన్ (9291617007) చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాద పూర్వకంగా కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు.

నర్సీపట్నం ఆగస్టు, 2, ప్రభాతవార్త



శుక్రవారం నర్సీపట్నంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులుమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నంలో గంజాయి కోర్టు ఏర్పాటు చేయాలని, అలాగే జిల్లాస్థాయిలో ఒక బెంచ్ ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాలు విస్తరింప చేయాలని కోరారు. ఈ సమావేశంలో నర్సీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెట్ట ప్రభాకర్, కార్యదర్శి అనిమిరెడ్డి శివకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కోసూరి అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాదులు పోక్కునూరు సరసింహం, కామిరెడ్డి అప్పల నాయుడు, రుత్తల అప్పారావు, కామిరెడ్డి సత్యనారాయణ, అనిమిరెడ్డి గోవిందరావు, లోకా లోవరాజు పాల్గొన్నారు

## గిరిజన రైతులకు సిల్వర్ ఓక్ మొక్కల పంపిణీ......



ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్.......

ముంచంగిపుట్టు, ఆగస్టు, 2, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా ముంచంగిపుట్టు మండలంలో నాలుగు గ్రామపంచాయతీల్లో గల 70 మంది గిరిజన రైతులకు 50వేల సిల్వర్ ఓక్ మొక్కలను శుక్రవారం స్థానిక ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎస్సై కే రవీంద్ర, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సంగమనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూరైతులకు ఆర్థికంగా ఉపయోగపడే మంచి ఫల సాయాన్నిచ్చే సిల్వర్ ఓక్, కాఫీ, మిరియాలు, మామిడి, జామ, సపోటా, నిమ్మ, నారింజ, వంటి మంచి ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలను పెంచుకొని గిరిజన రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. అనంతరం ఏపీవో సంగమనాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ముంచంగిపుట్టు మండలంలో 23 గ్రామపంచాయతీకు సంబంధించి 430 మంది రైతులకు 426 ఎకరాలకు గాను 2 లక్షల 92 వేల 450 మొక్కలు మంజూరయ్యాయని ఏపీవో తెలిపారు. సిల్వర్ ఓక్ మొక్కలకు సంబంధించి ఒక రైతుకు ఒక ఎకరాలలో మొత్తం మొక్కల సంఖ్య-700 చొప్పు ఇవ్వటం జరుగుతుందని, శుక్రవారం కించాయి పుట్టు, పనసపుట్టు, వనుగుమ్మ, కుమడ గ్రామపంచాయతీలో 70 మంది గిరిజన రైతులకు 50వేల సిల్వర్ ఓక్ మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి పది రోజుల లో మొక్కలను పంపిణీ చెయ్యటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎస్సై రవీంద్ర, ఏపీవో సంగమనాయుడు తోపాటు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సత్యారావు, ప్లాంట్ సూపర్వైజర్ పి. బాబురావు, టెక్నికల్ అసిస్టెంట్ జోగారావు, వీఆర్పీ రాంబాబు రైతులుతదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీరణ సమంజసం కాదు మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు

భీమునిపట్నం ఆగస్టు, 2, ప్రభాతవార్త



మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపకులు భాగం గోపాలరావు నాయకత్వం లో శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా చేపట్టారు.ఈ నేపథ్యంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం భాగం గోపాలరావు మాట్లాడుతూ అన్నదమ్ముల వలే కలసి మెలసి ఉన్న మాల మాదిగ కులాలను వర్గీకరణ పేరుతో విభజించడం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఏడుగురు సభ్యులు గల సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్రానికి ఎస్సీ వర్గీరణ చేసే అవకాశాన్నీ కల్పిస్తూ ఇచ్చినటువంటి తీర్పును తప్పుపట్టారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయకుండానే వర్గీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని, వర్గీకరణలో చేపట్టిన ప్రాతిపదిగా తీసుకున్న అంశాలు ఏమిటని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండడంతో అధికారాన్ని కోల్పోయారన్నారు. ఇదే కులాల మధ్య చిచ్చు సాగితే 2029లో బిజెపి టిడిపి అధికారం కోల్పోవడం హెచ్చరించారు. ఈ విషయాలను పరిగణలోనికి తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకునే విధంగా ఒత్తిడి తేవాలన్నారు . స్వాతంత్రం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా గ్రామీణ ప్రాంతాలలో అధ్వాన స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ కిరణ్, గుడివాడ సూర్యనారాయణ, మామిడి శివ, భాగం కృష్ణ, ఉప్పాడ కిరణ్, మద్దిల తీన్ మూర్తి,రవ్వ ఈశ్వర రావు,బోని ఈశ్వర్ రావు,ఎడ్ల రమేష్ కుమార్,సందల సన్యాసిరావు,బోని ఆదిరాజు,ఎరుకొండ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం పొందుతున్న వారికి ఆసుపత్రి వద్ద పెన్షన్ పంపిణీ



గొలుగొండ ఆగస్టు, 2, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అధికారులు విశాఖపట్నంలో వైద్యం పొందుతున్న పింఛన్దారులకు ఆసుపత్రి బెడ్లు వద్దే పంపిణీ చేశారు. కొత్త మల్లంపేట పంచాయతీ కార్యదర్శి పోలిరెడ్డి శ్రీను, గొలుగొండ పంచాయతీ కార్యదర్శి టీవీ రమణ తమ పంచాయతీల్లో నివాసముండి అత్యవసర వైద్యం పొందుతున్న అడిగర్ల శ్రీరాములమ్మ, గొలుగొండ పంచాయితీ పేటమాలపల్లి చెందిన కిడారి భూలేఖ గుండె జబ్బుతో విశాఖపట్నంలో వైద్యం పొందుతుంది. మీరు ఇరువురికి కార్యదర్శులు స్వయంగా విశాఖపట్నం వెళ్లి ఆసుపత్రిల వద్ద పింఛన్ పంపిణీ చేశారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ ఎంపికపై జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర హర్షం



**ముంచంగిపుట్టు, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల శాసన మండలి అభ్యర్థిగా మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేయడం పట్ల ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర హర్షం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి నేతలతో మాట్లాడి వారి అభిప్రాయానికి అనుగుణంగా బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలో గల వైయస్సార్ సిపి క్యాంప్ కార్యాలయంలో మండలంలో గల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు. జగబంధు, పార్టీ సీనియర్ నాయకులు జల్లిపల్లి . మూర్తి,ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, సుజన కోట పంచాయతీ సర్పంచ్ వెండి. రమేష్, సర్పంచుల ఫోరం సెక్రటరీ,పెదగూడా సర్పంచ్ మండి.బాబూరావు, తోపాటు ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యరైళ్లకు స్టేషన్లో హాల్ట్ కల్పించాలని వినతి

**ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**



ఎలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కి ఎలమంచిలి డైలీ పాసింజర్స్ ,రైల్వే అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా రైల్వే డైలీ పాసింజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే సందర్భంగా విజయకుమార్ దృష్టికి ఎలమంచిలి పట్టణంలో చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఈ రైల్వే స్టేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని , చుట్టుపక్కల ప్రాంతాలవారి ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ రైల్వేస్టేషన్లో ప్రధాన ట్రైన్లు హాల్ట్ లేకపోవడంతో అనకాపల్లి తుని వెళ్ళవలసి పరిస్థితి ఏర్పడుతున్నాయని తప్పకుండా ట్రైన్లను ఎలమంచిలిలో ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని , డైలీ పాసింజర్ సమస్యలను పరిష్కరించాలనిఎమ్మెల్యే దృష్టిని తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బోద్ధపు శ్రీను, జనసేన జిల్లా నాయకుడు కొట్టూరు నరేష్ పిట్టా శ్రీను, పల్లా సత్యనారాయణ,బిజెపి నాయకులు,డైలీ పాసింజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కొక్కిరాపల్లి పాఠశాలను సందర్శన



**ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కొక్కిరాపల్లి పాఠశాలను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు సందర్శించారు ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ఈ సంవత్సరం వరకు గల విద్యార్థులు 2023 24 సంవత్సరముగాను అధిక మార్కుల సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఈ పాఠశాల లో విద్యార్థులు ప్రగతి ఉన్నదని విద్యార్థులను అభినందించారు . పాఠశాలను అన్ని రంగాలలోనూ అభివృద్ధిపరిచి ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు ప్రిన్సిపాల్ మాణిక్యం ను సత్కరించారు ఆగస్టు రెండు స్వాతంత్ర సమరయోధుడు భారత జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య జయంతి పురస్కరించుకొని ఏపీపీఎస్ టీం సభ్యులు ప్రిన్సిపాల్ పింగళి వెంకయ్య చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు భారత జాతి గర్వించే విధమైన పతకాన్ని రూపొందించడంలో ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సాగుదారులకే హక్కు కల్పించాలని సీలింగ్ భూమి రైతులు తాహాశీల్దార్‌కి వినతి

**గొలుగొండ ఆగస్టు, 2, ప్రభాతవార్త**



1994/ లో పాతకేడిపేట చెందిన 30 పేదలకు ల్యాండ్ సీలింగ్ కింద భూములు ప్రభుత్వం పంపిణీ చేసింది. చింతల అచ్చియ్యనాయుడు చెందిన భూమిని ప్రభుత్వం ల్యాండ్ సీలింగా తీసుకుంది. అప్పటికే ఆ భూమిలో కొన్ని సంవత్సరాలుగా కొంగశింగి, ఎ ఎల్ పురం గ్రామాలకు చెందిన 7 గురు రైతులు కౌలుకు సాగులో కొనసాగుతున్నారు. అయితే ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ భూమి అని పరిగణనలోకి తీసుకోవడంతో అప్పటికే సాగులో ఉన్న రైతులు హైకోర్టు వెళ్లి స్టే ఆర్డర్ పొందారు. ఈ ఆర్డర్ ను అనుసరించి అప్పట్లో నర్సీపట్నం రెవిన్యూ డివిజన్ అధికారి 145/ నోటిసు విడుదల చేశారు. సాగులో రైతులే అర్హతలుగా నిర్ధారించారు. కానీ ఇప్పుడు మరల కొంతమంది ఆ భూములు మావి అని సాగులో రైతులు తో గొడవలకు దిగడంతో ఆ రైతులు గొలుగొండ తహశీల్దార్ కి శుక్రవారం జరిగిన సంఘటన వివరించి పిర్యాదు చేశారు.

## కసింకోట ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర ఆరోగ్య శాఖ బృందం



**కసింకోట ఆగస్టు, 2, ప్రభాతవార్త**

కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ బృందం డాక్టర్ అరుణ్ కదం, డాక్టర్ మిథిలేస్ సోంకర్, శుక్రవారం సందర్శించారు. వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎస్ తిరుపతి రావు, యశోదతో కలిసి ఆరుగు కేంద్ర ఆవరణలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ సత్యనారాయణ ,సత్యవతి ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు గుంతలు కప్పించిన మాజీ జడ్పిటిసి తారక వేణుగోపాల్

**గొలుగొండ ఆగస్టు, 2, ప్రభాతవార్త**



మండలంలో లింగంపేట గుజ్జుమనపాకల సమీపంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గోతులను మాజీ జడ్పీటిసీ చిటికెల తారక వేణుగోపాల్ శుక్రవారం పూడ్చించారు. ఏళ్ల తరబడి నర్సీపట్నం నుంచి కృష్ణా దేవి పేట వెళ్లే మార్గంలో లింగంపేట నుంచి గుజ్జుమని పాకల వద్ద వరకు ఏర్పడి ఉన్న గుంతలతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ఇబ్బందుల నుండి ఉపశమనం కలిగేలా రాయి బూడిద పిక్క కలిపిన మిక్స్ ను రప్పించి ఈ గోతుల్లో కప్పించారు. దీంతో వాహనదారులు రాకపోకలకు కొంతమేర ఉపశమనం లభించింది. వర్షాలు కురుస్తుండడంతో చిన్నపాటి గుంతలు కూడా భారీ గోతులుగా మారుతున్నాయి. ఇలా స్వచ్ఛందంగా గోతులు పూర్తించడంతో పలువురు గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

## డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు: నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టం..

**గొందూరు అంగన్వాడీ టీచర్ చిన్నారి:**



**పాడేరు, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని గొందూరు అంగన్వాడీ టీచర్ చిన్నారి అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పాడేరు మండలం గొందూరు గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను వాటి ఉపయోగాలను తల్లులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత తుల్యమైన తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7 తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని,నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్ఠమన్నారు. తల్లిబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్ఠమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో మాతలను సోగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎనెమ్ విజయలక్ష్మి, సీహెచ్ దుర్గ భవాని, హెల్త్ అసిస్టెంట్, బి ఎలిసా రావు,ఆశ వర్కర్స్, తల్లులు తదితరులు పాల్గొన్నారు.


## గంజాయిపై ఉక్కు పాదం : 246 కేజీలతో నిందితుల పట్టివేత

**అనకాపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**



చీడికాడ, రావికమతం పోలీస్ స్టేషన్ పరిధిలో 12,30,000 విలువ గల 246 కేజీల గంజాయిని తరలిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. 5 గురు నిందితులను అరెస్ట్ చేసి, ఈకో స్టార్ పాసింజర్ వాహనం, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. దీపిక అధికారులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సి.హెచ్.స్వామి నాయుడు, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, చీడికాడ ఎస్సై జి.నాగరాణిరావు, రావికమతం ఎస్సై జి.ధనుంజయ నాయుడు, బుచ్చెయ్యపేట ఎస్సై డి.ఈశ్వరరావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ భూముల పరిశీలన..



**నక్కపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఏపీఐఐసీ సేకరించిన భూములను నర్సీపట్నం డివిజనల్ అధికారి జయరాం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఏపీఐఐసీ అధికారులతో పాటు కలిసి పరిశీలించారు. పరిశ్రమల నిమిత్తం ఏర్పాటు చేసే పవర్ స్టేషన్ కు సంబంధించిన భూములను పరిశీలించడంతోపాటు ఏపీఐఐసీ సేకరించిన భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంత మంది రైతులకు పరిహారం అందింది ఎంతమందికి అందాల్సిందే అనేది రైతులని అడిగి తెలుసుకున్నారు. రెండు రోజుల క్రితం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ పరిహార విషయంలో ఎవరికి అందలేదు అనే విషయంపై జిల్లా కలెక్టర్ తో కలిసి చర్చించిన విషయం తెలిసిందే..! ఈ నేపథ్యంలో ఆర్డీఓ పరిశీలించగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ రైతుతో కలిసి భూములను చూపిస్తూ ఇంతవరకు పరిహారం అందని రైతులకు భూసేకరణ చేసిన విషయం పూర్తిస్థాయిలో పరిహారం అందజేసి వారికి న్యాయం చేయాలని నిర్వాహకులు ఎటువంటి ఆటంకం ఉండదని తెలియజేశారు. రైతులకు న్యాయం చేసే విషయంలో ఎవరికి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ను కోరారు. ఆయనతోపాటు ఇండస్ట్రీ అధికారి నాగిరెడ్డి సత్యనారాయణ, సర్వే మూర్తి, రైతులు గంట నరసింహారావు, సురకాసుల పెద్ద గోవిందు, అయినంపూడి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు

**మీకోసం లో 131 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**



**పాడేరు, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వరం పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి. ఆర్. ఓ బి. పద్మావతి తో కలిసి మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 131 ఫిర్యాదులను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు, భూ సమస్యలు, కళాశాలలు, పాఠశాలల ప్రవేశాలు కల్పించాలని ఎక్కువ ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ఇంకా పరిష్కరించవలసిన సమస్యలను వెల్లడించారు. రెవెన్యూలో 105, ఇరిగేషన్ శాఖలో 6, పంచాయితీరాజ్ 1, డ్వామా 1, గృహ నిర్మాణ శాఖ 1, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో జి ఎస్ డబ్ల్యు ఎస్ 1, బి.సి. సంక్షేమశాఖలో 1 ఫిర్యాదులను పరిష్కారించాల్సి ఉందన్నారు. మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులు ప్రముఖ పర్యాటక కేంద్రా బొర్రా వద్ద నిలిచిపోయిన జిప్ లైనర్ తిరిగి పునరుద్దరించి స్థానిక సొసైటీకి నిర్వహణ బాధ్యతను అప్పగించాలని ఎం.టి.సి. కె. అరుణ, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, బ్రో అధ్యక్షులు రవి, పీసా అధ్యక్షులు దానియేలు తదితరులు ఫిర్యాదు చేసారు. అనంతగిరి మండలం పెదలబుబు పంచాయతీ బిస్టుంగుడ గ్రామానికి చెందిన కిల్లో చంద్రశేఖర్ పుట్టగొడుగులు పెంపకానికి రూ.3 లక్షలు రుణం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. హెచ్.పి.సి. ఎల్ సంస్థ స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వితరణ చేసిన అంబులెన్సును జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంబులెన్సులోకి ఎక్కి అంబులెన్సులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి వి వి ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, డి ఐ ఓ సాధన, ఐసిడి ఎస్ పిడి. సూర్య లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, ట్రాన్స్కో ఇ ఇ అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ . కుమార్, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**చిత్తశుద్ధితో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలి**

**-సమన్వయ కమిటీ సమావేశంలో ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్‌బీ**

**పాడేరు, ఆగస్టు, 2, ప్రభాతవార్త**



ఆగస్టు 15వ తేదీన తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల మైదానంలో నిర్వహించతలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఐటిడిఎ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలన్నారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 5వ తేదీలోగా పంపించాలని చెప్పారు. సమావేశంలో ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, డిఆర్ ఓ బి. పద్మావతి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ఐటిడిఎ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకం



**గాజువాక, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. కోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయం వద్ద కూటమి,ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని కోరుతూ ఎన్నో ఏళ్ళుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తున్నారని ఎట్టకేలకు ప్రధాని మోదీ చొరవ,ఎన్డీయే కూటమి నేతల సహకారంతో నేడు ఉద్యమానికి ఫలితం దక్కిందన్నారు. రిజర్వేషన్ల ఉపవర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని పేర్కొన్నారు. కింతాడ రాజశేఖర్ ములకలపల్లి పెంటారావు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ మంద కృష్ణ మాదిగ పోరాటం చేశారని కొనియాడారు. ఈ పోరాటాలకు ఫలితం దక్కిందని పేర్కొంటూ మంద కృష్ణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంఎస్పి అధ్యక్షుడు కింతాడ రాజశేఖర్ మాదిగ,బీజేపీ ఎస్సీ మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ ములకలపల్లి ప్రకాష్,ములకలపల్లి ఈశ్వరరావు,పెంటారావు,వంశీ,నాగేశ్వరరావు,రంగనాయకులు,ప్రశాంత కుమారి,అనిల్ కుమార్,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గన్నెలలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ

**పుట్టిన గంటలోనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి : డాక్టర్ కమలకుమారి**

**అరకులోయ, ఆగస్టు, 2, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని గన్నెల ఆస్పత్రి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నెల పి.హెచ్.సి వైద్యురాలు కమల కుమారి మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలని సూచించారు.. పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించడం కీలకమని, తల్లి పాలు బిడ్డకు దివ్య ఔషధమని లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు.ఈనెల 8 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం సిడిపిఓ శారద మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మూర్తి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

## చికిత్స పొందుతున్న పెన్షనర్‌కు పింఛను పంపిణీ



**ఎలమంచిలి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఎలమంచిలి ఆగస్టు02 ప్రభాతవార్త:మున్సిపాలిటీ పరిధిలో ధర్మవరం వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ ఎం టి నాయుడు శుక్రవారం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న దిగుమర్తి నూకరాజు పెన్షనర్ కి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని చేరుకునే ఉద్దేశంతో మానవతా దృక్పథం చాటుకున్న ధర్మవరం వార్డు ప్లానింగ్ సెక్రటరీ.

## 5వ జోన్‌లో బహిరంగ వేలం వాయిదా

**విశాఖపట్నం, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-5 జ్ఞానాపురం కార్యాలయము నందు ఆగస్టు 5, 2024న ఉదయం 11 గంటలకు జరగవలసిన బహిరంగ వేలం అనివార్య కారణాల వలన వాయిదా వేయడమైనదని జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.తదుపరి బహిరంగ వేలం ఎప్పుడు నిర్వహించబడుతుందో పత్రికా ప్రకటన ద్వారా తెలియ చేయగలమని, పూర్తి వివరాల కొరకు 5వ జోనల్ కార్యాలయం జ్ఞానాపురం పర్యవేక్షకుల వారిని పని వేళలో సంప్రదించవచ్చని జోనల్ కమిషనర్ తెలిపారు

## ఇంటర్ విద్యార్థిని అదృశ్యం..



**విశాఖ క్రైమ్, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఇంటి నుండి కుమార్తె అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కంచరపాలెం గంగన్న నగర్ లో నివాసం ఉంటున్న బి హారిక(17) నగరంలోని మహిళా కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతుంది. ఇదిలా ఉండగా గత నెల 23న ఉదయం 8 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళింది. అయితే బాలిక కాలేజీకి వెళ్లి ఉంటారని కుటుంబ సభ్యులు భావించారు. అయితే సాయంత్రం అయిన ఆమె ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఫలితం కనిపించలేదు. దీంతో బాలిక మావయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ ఎస్ భాస్కరరావు నేతృత్వంలో హెచ్సీ వి వి రమణ కేసు దర్యాప్ చేస్తున్నారు.

## మహిళ కడుపులో భారీ కణితి



**అనకాపల్లి, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

ఒక మహిళ కడుపులో ఉన్న భారీ కణితిని శస్త్ర చికిత్స చేసి బయటకు తీసారు. రాంబిల్లి మండలం , కట్టుబోలు గ్రామానికి సమీపంలో చెందిన వెదుళ్ల సంజీవి అనే 41 సంవత్సరాల మహిళ చాలా కాలంగా కడుపునొప్పి తో బాధ పడుతుంది. చాలా మంది వైద్యులను సంప్రదించడం, ఈ మందులు వాడు తగ్గిపోతుందని చెప్పడం జరుగుతూ వస్తోంది. మందులు వాడినా ఉపశమనం కలుగకపోగా మరింతగా కడుపునొప్పి పెరగడంతో పట్టణంలోని కళ్యాణి నర్సింగ్ హోమ్ లో గురువారం చేరింది. శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు స్కానింగ్ ద్వారా కడుపులో కణితి ఉందని గ్రహించి మెగా శస్త్ర చికిత్స చేసి భారీ కణితి బయటకు తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ కడుపులో పేగులకు అంటుకుని ఉన్న ఈ కణితిని మెగా శస్త్ర చికిత్స చేసి బయటకు తీయడం జరిగిందని, సకాలంలో శస్త్ర చికిత్స చేయడం జరిగిందని లేకుంటే మహిళ ప్రాణాలకు ముప్పు వాటిల్లేదని చెప్పారు. మెనిస్ట్రువల్ డేట్స్ ఎక్కువ రోజులు వచ్చినా, 30 సంవత్సరాలు దాటిన వారిలో కడుపునొప్పి, నడుమునొప్పి వస్తుంటే సకాలంలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ విధంగా చేయడం వలన కడుపులో ఉన్న కణితి పరిమాణం పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## ఇంకెన్నాళ్లు ఈ డోలి కష్టాలు,,!

**మారుమూల గిరిజన గ్రామాలకు సరైన రహదారి వంతెనలు లేకపోవడంతో తప్పని డోలీమూతలు...**

**ముంచంగిపుట్టు, ఆగస్టు, 2, ప్రభాతవార్త**









ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది అధికారులు మారిన మారుమూల గిరిజన గ్రామాల్లో గిరి పుత్రులకు రహదారి సమస్య తీరడంలే. దీంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు మారుమూల గిరిజన ప్రజలు విద్య వైద్యం వంటి మౌలిక సదుపాయాలకు దూరమైపోతున్నారు. పలు మారుమూల గిరిజన గ్రామాలకు ఆనుకొని మత్స్యగడ్డ తోపాటు చిన్నచిన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ ఉంటాయి. ఆ సమయంలో ఆయా ప్రాంతాల గిరిజనులు వాగులు దాటేందుకు నానా కష్టాలు పడుతూ ఉంటారు. వాగులపై వంతెనలు లేకపోవడం, ఉన్న వంతెనలు కూలిపోవడం కారణంగా ఆయా ప్రాంతాల గిరిజనులకు నెలల తరబడి మండల కేంద్రంతో పాటు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతుంటాయి. ఆ సమయంలో ఆ ప్రాంతంలో గిరిజనులకు ఎటువంటి అవసరమైన అత్యవసర పరిస్థితులైన వైద్యసేవలకైనా గర్భిణీకి పురిటి నొప్పులు వస్తే ఆసుపత్రికి తీసుకురావాలంటే పెద్ద సాహసమే చేయాలి సరైన రహదారి సదుపాయం లేక ప్రైవేటు వాహనాలు గాని, అంబులెన్సులు గాని మరీ ఇతర కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితుల్లో గ్రామస్తులంతా ఏకమై గర్భిణీలను గాని, అత్యవసర సమయాల్లో చికిత్స కోసం బాధితుల్ని ముంచంగిపుట్టు లబ్బూరు వంటి పెద్ద ఆసుపత్రికి తరలించాలంటే డోలి కట్టాల్సిందే వాగు దాటాల్సిందే, ముంచింగ్ పుట్టు మండలంలో లక్ష్మీపురం పారాడ రంగబయలు బుంగాపుట్టు, బూసిపుట్టు తోపాటు చాలావరకు పంచాయతీల్లో పలు గిరిజన గ్రామాలకు సరైన రహదారి సదుపాయం వాగులు గడ్డలపై వంతెనలు లేకపోవడంతో వారంతా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం ముంచంగిపుట్టు మండలంలో గల లక్ష్మీపురం పంచాయతీ, కేందుగూడ గ్రామానికి చెందిన వంతాల నబిన(34)అనే గర్భిణికు పురిటి నొప్పులు రావడంతో ప్రసవానికి ఆసుపత్రికి చేర్చుటకు సుమారు రెండు కిలోమీటర్లు డోలిలో మోసుకెళ్లి, గెడ్డ దాటించి అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించినట్లు గ్రామ వాలంటీర్ వంతాల సుబ్బారావు తెలిపారు. ప్రభుత్వం స్పందించి వాగులపై బ్రిడ్జిలను నిర్మించి మారుమూ ప్రాంతాల గిరిజనులకు సరైన రహదారి సదుపాయం కల్పించి తమను ఆదుకోవాలని ఆయా ప్రాంతాల గిరిజనులు కోరుతున్నారు

## నగరంలో వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్రపరచండి.

**-జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**

**విశాఖపట్నం, ఆగస్టు, 2, ప్రభాతవార్త**

నగరంలో గల వీధులు, కాలువలు నిత్యం పరిశుభ్రపరచాలని, రోడ్ల పై, కాలువలలో వ్యర్థాలు లేకుండా చూడాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ లోని 9, 12 వార్డుల పరిధిలోని ఆరిలోవ ప్రాంతంలో ఎర్ని దుర్గానగర్, ఎం.ఎస్.ఎఫ్-2 మరియు ఎస్.కె.ఎం.ఎల్ నగర్ బి.ఆర్.టి.ఎస్ వద్ద గల అన్న క్యాంటీన్ లను పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ పర్యటిస్తూ నగరంలో గల వీధులు, కాలనీలు నిత్యం పరిశుభ్ర పరచాలని, వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని , మలేరియా, డెంగ్యూ, అతిసార వ్యాధులను నియంత్రించుటకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పై ప్రజలకు అవగాహనను కల్పించాలని,చిన్న కాలువలతో పాటు ప్రధాన గెడ్డలలో పూడికలను తొలగించాలని, వర్షాలకు ప్రధాన కాలువలలో కొండల నుండి వచ్చే నీటికి వ్యర్థాలు అడ్డుపడకుండా కాలువలలో గ్రిల్స్ ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజ వల్లిని, పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజును కమిషనర్ ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను వారి విధులు, పనివేళలను అడిగి తెలుసుకుని ప్రతి ఇంటి నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా తడి -పొడి వ్యర్థాలను వేరుగా సేకరణ జరగాలని సహాయక వైద్యాధికారి డాక్టర్ కిషోర్ ను కమిషనర్ ఆదేశించారు.తదుపరి ఎం.ఎస్.ఎఫ్-2ను సందర్శించి క్లోజ్డ్ కంపోస్ట్ సిస్టమ్ పనితీరును పరిశీలించారు. క్లాప్ వాహనాల ద్వారా వచ్చిన వ్యర్థాలను నేలపై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా దుర్వాసన వెదజల్లుతుందని, అందుకు ప్రత్యేకమైన పరదా పై వేసి వ్యర్థాలను నిల్వ ఉంచకుండా ఏ రోజు వ్యర్థాలు ఆ రోజే కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని కమిషనర్ ఆదేశించారు. కాంపాక్ట్ బిన్నులు ఎన్ని ఉన్నాయి? రోజుకుఎన్ని ట్రిప్పులు ద్వారా వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నారని సహాయ వైద్యాధికారిని కమిషనర్ ఆరా తీశారు.అనంతరం ఎస్.కె.ఎం.ఎల్ నగర్ లోని అన్న క్యాంటీన్, 9వ వార్డు బి.ఆర్.టి.ఎస్ సర్వీస్ రోడ్డు వద్ద అన్నా నగర్ లోని అన్న క్యాంటీన్ లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షణ రాజును కమిషనర్ ఆదేశించారు .ఈ పర్యటనలో కార్యనిర్వాహ ఇంజనీరు శాంతిరాజు, ఏ.ఎం.ఓ. హెచ్ కిరణ్, సహాయక ఇంజినీరు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## పారిశ్రామిక ప్రగతికి కేంద్ర బడ్జెట్ దోహదం

**గీతం సదస్సులో నిపుణుల వెల్లడి**

**విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త**



కేంద్ర బడ్జెట్‌లో వివిధ విభాగాలకు జరిగిన కేటాయింపుల వల్ల దేశంలో పారిశ్రామిక ప్రగతికి దోహదం కలిగించే వాతావరణం ఏర్పడనున్నదని గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బడ్జెట్ సమీక్షలో నిపుణులు అభిప్రా యపడ్డారు. జీఎమ్‌సర్ ఎయిర్ పోర్ట్సు డైరెక్టర్ డాక్టర్ ఈ మంది శంకరరావు మాట్లాడుతూ దేశంలతో మౌలిక సదుపాయాల రంగానికి సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమల రంగానికి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయంపులు చేయడం దేశ ఆర్థిక ప్రగతికి ఉపాది అవకాశాలు పెరగడా నికి దారి తీస్తుందన్నారు. శ్రావణి ఫిష్సింగ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జి శాంబశివరావు మాట్లాడుతూ దేశంలో పారిశ్రామిక రంగం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో కేంద్రం వివిధ పథకాలను ప్రకటించడం ముఖ్యంగా చిన్న మధ్యతరహా పరిశ్రమలకు ఊపిరి పోసేదిగా ఉందన్నారు. సిడ్బి మాజీ అధికారి వీఎస్‌వీరావు మాట్లాడుతూ పరిశ్రమలు పోత్సహించే విధంగా ముద్రయోజన వంటి పథకాలు ఉపయోగపడగలవన్నారు. ఆర్‌కె సంఘు అసోసియేట్స్ వ్యవస్థాపకుడు రామకృష్ణ సంఘు మాట్లాడుతూవివిధ స్థాయిలలో ఆదాయపు పన్నులో కేంద్ర బడ్జెట్ ద్వారా ఉపశయనం కల్పించారని పేర్కొన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ (ఐఐఎమ్-విశాఖ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థికప్రగతికి ఏ విధంగా దోహద పడుతుందో వివరించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు అధ్యక్షత వహించగా డాక్టర రాధా రఘురామ పాత్రుని కేంద్ర బడ్జెట్ విశేషాలను కీలక అంశాలను వివరించారు. డాక్టర్ ఇష్రాత్ నాజ్ కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పరిశోధకలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణపై గీతం న్యాయ విద్యారుల ర్యాలీ

**విశాఖపట్నం, ఆగస్టు 2, ప్రభాతవార్త**




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం స్కూల్ ఆఫ్ లా లీగల్ ఎయిడ్ సెల్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణ రహదారి భద్రతపై ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ లా డీన్‌ప్రొఫెసర్ అనితారావు కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థులు ప్రజలు వాహనాన్ని రోడ్డుపై నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం సీటుబెల్ట పెట్టకోవడం తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ ర్యాలీ సందర్భంగా హెల్మెట్‌ధరించండి ప్రాణాలను రక్షించుకోనండి అనే నినాదంపై విద్యా ర్యర్థులకు అవగా హన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా అనుసరించాలని చట్టాలను గౌరవించాలని ఆమె సూచించారు.ఈకార్యక్రమంలో గీతం న్యాయ సలహ కేంద్ర కన్వీనర్ డాక్టర్ సి హెచ్ లక్షణరావు మాట్లా డుతూ రాష్ట్ర జిల్లా స్దాయిలలో న్యాయ సేవాధికారి సంస్ధ సామాన్య ప్రజలకు న్యాయ సహాయం అందించడం చేస్తోందన్నారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ ఎ రాజేంద్రప్రసాద్ డాక్టర్ హారీష్‌వర్మ, ఎన్ ఎ రాజు, పూర్ణిమ చిత్ర సక్సేనా నవీన్ సిస్టా లా విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఐసిఈ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును కలిసిన ప్రిన్సిపల్ కేవీ రమణ

**మధురవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త**



ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల (జిఐసిఈ) అవసరమైన మౌలిక వసతులకు, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే శాషనసభ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ పెనుమత్స విష్ణుకుమార్‌రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. కళాశాల సంబంధించిన సమస్యల పరిష్కారానికి ఎటువంటి సహాయ సహకారాలు అందివ్వడానికి ఎటువంటి సహాయ సహకారాలు అందివ్వడానికైనా ముందు ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల ప్రిన్సిపల్ కెవి రమణ హర్షం వ్యక్తం చేశారు విద్యార్దిని విద్యార్థులకు జిఐసిఈ అందిస్తున్న ఉత్తమ విద్యా బోధనతోపాటు ఉద్యోగ అవకాశాలు పట్ల ప్రిన్సిపల్ కెవి రమణతో పాటు సిబ్బందిని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అభినందించారు.

## ఎబిసిడి ఎస్సీ వర్గీకరణ జరగడం హార్షణీయం

**జగదాంబ,ఆగస్టు 2,ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ'ఎబిసిడి' వర్గీకరణ జరిగినందుకు రాష్ట్ర రెల్లి అధ్యక్షుడు యర్రంశెట్టి శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడికి, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర రెల్లికులాల తరుపున ధన్యవాదాలు తెలియచేసారు. రెల్లి ఎస్సీ కులాలకి ఒక్క శాతం రిజర్వేషన్ ఇచ్చారు. ప్రస్తుతం మా రెల్లి కులస్తులలో ఇప్పుడు బాగాచదువుకున్నవారు ఎక్కువగా ఉన్నందువల్ల, మా యందు దయుంచి 3 శాతం ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు.మరో అతిధి విశాఖ జిల్లా అంబేద్కర్ యువసేన అద్యక్షులు కస్తూరి వెంకటరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అలుపెరుగని యోధుడు మందాకృష్ణమాదిగాకి మా రెల్లి ప్రజల తరుపున హర్షం వ్యక్తం చేసారు. మీరు చేసిన కృషి ఫలితంగా మా రెల్లి కులస్తుల తరుపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలమాదిగసోదరులు కూడా పాల్గొన్నారు.

## డీఈఓపై వచ్చిన ఆరోపణలపై విచారణ



గరుగుబిల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలో మండల ఎమార్పీ కార్యాలయంలో పాలకొండ డిప్యూటీ డీఈవో ఇ.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారిపై చేసిన పలు అవినీతి ఆరోపణలపై విచారణ చేయడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు డీఈఓ ఆదేశాల మేరకు పాలకొండ డిప్యూటీ డిఈవో పి.కృష్ణమూర్తి మండల ఎమార్పీ కార్యాలయంలో సుర్ల మురళీమోహన్, పూడు వెంకట నాయుడుతో మరికొంతమంది ఇచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా అన్ని పాఠశాలలో స్కూల్ మేనేజర్ మెంటు ఫండ్ నుంచి ఐదు వందల నుంచి వెయ్యి రూపాయల వరకు వసూళ్ళు, ఎండిఎం పాత్రల రవాణా చార్జీలు చెల్లింపుల్లో అవినీతి, ఉపాధ్యాయుల డిస్టినేషన్‌కు రెండు వేల రూపాయలు, మెడికల్ బిల్స్, జీతాల బిల్లులో కూడా కొంత సొమ్ము వసూలు చేయడం అవినీతికి అనవాఇతీగా మారింది. అలాగే నాడు–నేడు నిర్మాణ పనులలో అధిక మొత్తంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఫిర్యాదులు ఆదారాలతో చెప్పడం జరిగింది. కొంతమంది దళారులు గరుగుబిల్లి, జియ్యమ్మవలస మండలాల్లో సమాచార హక్కు చట్టం కింద సమాచారం ఇస్తారా లేకపోతే అమరావతి వెళ్తారా అని ఉపాధ్యాయులు దగ్గర 200 రూపాయలు చొప్పున వసూళ్లు చేసిన గరుగుబిల్లి మండల విద్యాశాఖాధికారి నాగభూషణరావు ఇలాంటి అనేక అవినీతి కార్యక్రమాలు పాల్పడినట్లు యుటిఎఫ్ ఉపాధ్యయ సంఘ నాయకులు సుర్ల మురళీమోహన్, పూడు వెంకట్‌నాయుడు జిల్లా సంఘ అధ్యక్షులు తోట రమేష్ ఉన్నారు. మండలంలో ఎంఈఓ నాగభూషణరావుతో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, పిల్లలు అందరూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎంఈఓ 2 క్రి ప్రసాదరావు, పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ సంఘ ఉపాధ్యాయులు హాజరయ్యారు.

## తహశీల్దార్‌గా రత్నకుమార్ బాధ్యతలు స్వీకరణ



గజపతినగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

గజపతినగరం తహసీల్దార్‌గా బొంతు రత్నకుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో బాగంగ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేసిన రత్నకుమార్ స్వంత జిల్లాకు వచ్చిన అనంతరం జిల్లా కేటాయింపుల్లో ఇక్కడికి వచ్చారు. ఇంతకు ముందు రత్నకుమార్ జిల్లాలోని తెర్లాం, రామభద్ర పురం, మెరకముడిదాం మండలాల్లో తహసీల్దార్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, సిఎస్‌డిటి రవిశంకర్,ఎన్నికల విభాగం డిటి సతీష్, సీనియర్ అసిస్టెంట్ పి.మురళీ, సిబ్బంది, విఆర్‌ఓలు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తానని, ప్రజలకు శాఖా పరమైన సేవలు మెరుగైన రీతిలో అందిస్తామన్నారు.

## ఎన్ఐఆర్‌డిపి అధికారులు పరిశీలన



మెంటాడ, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండల పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పనులు మండల అభివృద్ధి ప్రణాళిక పనులు పర్యవేక్షణ చేసేందుకు ఎన్ఐఆర్‌డిపి సీనియర్ కన్సల్టెంట్ శ్రీ నాగరాజు మెంటాడ మండల పరషత్ కార్యాలయంలో బిపిడిపి నిధులను కేటగిరి వారీగా ఆన్‌లైన్ చేసిన విధానం పరిశీలించారు. పద్ధతి ప్రకారమే కేటాయించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు పారిశుద్ద్యం, నీటి వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఎక్కువ కృషి చేయడం వల్ల భవిష్యత్‌లో మంచి ఫలితాలు ఉంటాయని సూచించారు. నెర్స్ పనులను పర్యవేక్షించారు. మెంటాడ గ్రామ పంచాయతీలో పిడబ్ల్యు వాటర్‌స్కీమ్, రూట్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం నిర్మాణం పరిశీలించారు. పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులందరూ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిపోతున్న కలప స్వాధీనం



కురుపాం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ నుంచి పాలకొండ వైపు అక్రమంగా వ్యాన్‌పై తరలిపోతున్న టేకు కలపను కురుపాం ఫారెస్ట్ రేంజ్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం స్వాదీనం చేసుకున్న కలపను కురుపాం రేంజ్ ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు. సుమారు 35 వేల రూపాయలు విలువ ఉంటుందని అంచనా వేసినట్లు రేంజ్ అధికారి మణికంఠ తెలిపారు. ఈ విలువకు రెండు రేట్లు అపరాధ రుసుము ఉంటుందని తెలిపారు. గుమ్మలక్ష్మీపురం ఫారెస్ట్ సెక్షన్ అధికారి బి.సింహాద్రి, కురుపాం ఫారెస్ట్ అధికారి గిరి సూర్య, సిబ్బంది వెంటాడి మొండెంఖల్ సమీపంలో పట్టుకున్నారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తరలించడానికి ఏవిధమైన ఆధారాలు లేకపోవడంతో వ్యాన్ స్వాధీనం చేసుకున్నట్లు రేంజి అధికారి తెలిపారు.



## శ్రీరామనగర్ కాలనీలో చోరీ

రామభద్రపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలోని హెడ్‌క్వార్టర్ శ్రీరామనగర్ కాలనీలో ఇంటిలో చోరి జరిగింది. ఈ మేరకు ఎస్.ఐ జయంతి వివరాలు వెల్లడించారు. ఈ చోరీ రాత్రి జరిగిందని ఇంటి యజమాని పేరు పప్ప ఈశ్వరరావు భార్య సరోజని ఇతని కుమారుడు రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దొంగతనం జరిగిన రాత్రి ఇంట్లో ఎవరు లేరని ఈశ్వరరావు సరోజని తిరుపతి వెళ్ళారని కుమారుడు రాంబాబు తెలియపరిచినట్లు చెప్పారు. ఇతడు బూసైనవలస వెళ్ళినట్లు చెప్పారు. ఈ చోరులు సమయం చూసి ఇంట్లో చొరబడి 16 తులాల బంగారం ఆర కేజి వెండి 22 వేల నగదు పోయినట్లు ఫిర్యాదు చేశారు. ఈ కేసు బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి పర్యవేక్షిస్తున్నారు.

## గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అద్భుతం



కొత్తవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :

శ్రీ గురుదేదా చారిటబుల్ ట్రస్టు వారి సేవలు ఆద్భుతం అని సివిల్ జడ్జి విజయ కల్యాణి అన్నారు. శుక్రవారం మండలంలోని మంగళపాలెంలో శ్రీ గురుదేవ చారిటబుల్‌ట్రస్ట సేవలను కొనియాడారు. జగదీష్‌బాబు సేవలను వెలకట్టలేనివన్నారు. వెర్చ్‌హవ్ పౌండేషన వారి సహకారంతో సుమారు 150 మందికి పైగా దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కె.విజయ కల్యాణి, సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగ్ సర్వీసెస్ అథారిటీ టి.ప్రవీణ, విచ్చేశారు. ముందు అతిథులు ట్రస్టుని, హాసపటోను సందర్శించి చైర్మన్ చేస్తున్న సేవలు వివరించారు ఈ కార్యక్రమంలో అందులకు పెన్షన్, వృద్దులకు రరేషన్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్, ట్రస్టు వైస్ చైర్మన డాక్టర్ వి.ఫణీంద్ర, ట్రస్టు బృందం పాల్గొన్నారు.

## కొండపల్లి కుటుంబంలో చిచ్చుకు వైసీపీ ప్రయత్నం



నెల్లిమర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :

కొండపల్లి కుటుంబంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు, తమకు మధ్య చిచ్చు పెట్టడానికి కొన్ని వైసిపి శక్తులు ప్రయత్నిస్తున్నాయని మంత్రి శ్రీనివాస్ పెద్దమ్మ, టిడిపి నాయకురాలు కొండపల్లి సావిత్రి అన్నారు. మండలంలోని బొప్పడాం గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలోని దన్నానపేట గ్రామంలో ఇటీవల ఆర్మీ జవాన్ ఇంటి ప్రహారీ గోడను అధికారులు తొలగించడం సబబే అని ఆమె పేర్కొన్నారు. సదరు ఆర్మీ జవాన్ నిర్మాణం చేపట్టిన ప్రహారీ గోడ స్థలం ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో గతంలో వైసిపి ప్రభుత్వం కూడా ఆయనకు నోటీసులు జారీ చేసిందని అన్నారు. ప్రహారీ గోడ విషయంలో ప్రభుత్వ చర్యను ఏకీభవిస్తున్నానని అన్నారు. ఇటీవల తన స్వగ్రామం దన్నానపేట వెళ్లినపుడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గురించి ఎలాంటి ప్రస్తావన తేలేదని, కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తలు పూర్తి అవాస్తవమని సావిత్రి పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాస్ కుటుంబానికి, తమ కుటుంబానికి మధ్య వివాదాలు సృష్టించడానికి వైసిపి శక్తులు చేస్తున్న కుట్రలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. మంత్రి శ్రీనివాస్ కుటుంబీకులం, తాము ఏకాభిప్రాయం, అవగాహనతోనే ముందుకు వెళ్తున్నామని ఆమె వివరించారు. ఈ సమావేశంలో ఆమె సోదరులు బొంతు వెంకటరమణ, బొంతు గోవిందరావు, కుమారుడు పైడితల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో భరోసా ఇస్తున్న ప్రభుత్వం పెన్షన్



సాలూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల వృద్దులకు అందిస్తున్న పింఛన్ వారికి ఎంతో భరోసా కల్పిస్తుంది. సాలూరు మండలం శివరాంపురం సచివాలయ ఉద్యోగి డిజిటల్ అసిస్టెంట్ నూకరాజు పెన్షన్ పంపిణీలో భాగంగా ఆ గ్రామానికి చెందిన ఇద్దరు వృద్దులు అందుబాటులో లేకపోవడంతో వారి వద్దకు వెళ్ళి పింఛన్ అందించారు. పెన్షన్ లబ్ధిదారుడైన వృద్దుడు నల్లి వెంకటి శ్రీకాకుళంలో అనారోగ్యంతో హాస్పటల్‌లో ఆడ్మిట్ ఇవటంతో ఎండిఒ ఫణీంద్ర ఆదేశాల మేరకు డిజిటల్ అసిస్టెంట్ అక్కడికి వెళ్ళి ఆ వృద్దుడుకు ఓపి పెన్షన్ అందజేశారు. అదేవిధంగా కరిబూగత ఆదమ్మ విశాఖపట్నంలో ఉండటంతో అక్కడికి వెళ్ళి పింఛన్ నగదును అందించడంతో వారు నూకరాజుకు కృతజ్ఞతలు తెలియజేసి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ ఎంతో భరోసా కల్పిస్తుందని తెలిపారు.

## సరైన ఆధారాలు లేని 4 కేజీల బంగారం పట్టివేత



బొబ్బిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

సరైన ఆధారాలు చూపని 4కేజిల బంగారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ శ్రీనివాసరావు, సిఐ నాగేశ్వరరావు శుక్రవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గురువారం రాత్రి బీటుకు వెళ్ళి స్థానిక సూర్యారెసిడెన్సీలో పరిశీలిన చేయగా రూమ్ నెంబర్ 104లో ఇద్దరు వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేయగా భవ్యేస్‌కుమార్, ఆనందకుమార్ అనే వ్యక్తులు లాడ్జిలో బసచేసారు. వీరి బ్యాగులు పరిశీలించగా కొత్త బంగారు నగలు దానిలో ఉన్నాయి. వీటిపై ఆధారాలు ,చూపమనగా వారు ఆధారులు చూపలేదని అన్నారు. దానితోవారి ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా గుంటూరు ఇద్దరు ఒకరు రాజస్తాన్ నుంచి, ఇంకొకడు బీహార్ నుంచి వచ్చి గుంటూరు బంగారం షాపులలోపనిచేస్తున్నట్లు తెయజేసారు. స్థానిక బంగారుపుషాపులు వద్ద అమ్మకాలు జరుపుతామని అన్నారు. ముందు రాజాం వెళ్ళి9.5తులాలు బంగారం అమ్మినట్లు తెలియజేసారు. అనంతరం బొబ్బిలి వచ్చిరాత్ర బసచేసినట్లు తెయజేసారు. విజయనగరం జిఎస్టీఆపీసుకు తెయజేసమని వారు వచ్చి దీనిపై ఎంత పన్నుఎగనామం పెట్టడానికా అన్నవిషయం తెలుస్తుందని అన్నారు. వీరిపై 35-106డిఎస్ఎస్ కేషన మమోదుచేసి కోర్టుకుతరలించామని తెలియజేసారు.

## 8న పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



రామభద్రపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలు జరుగుతాయని, అందరూ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఎన్నికల నిబంధనలు పాటించి ప్రశాంతంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి ఎ.తిరుమల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రాష్ట్ర సమగర శిక్ష అభియాన్ పథకం సంచాలకుడు శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఈ నెల 8న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల ఎక్స్‌యిటింగ్ కమిటీల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. చైర్మన్, వైస్ చైర్మన్ తరగుతల సంఖ్యను బట్టి సభ్యులను ఎన్నుకోవాలని, ఎస్.సి, ఎస్.టి మహిళలకు ప్రాదాన్యం ఇవ్వాలని తెలిపారు. 8వతేదీ ఉదయం ఓటర్లంరదినీ సమావేశ పరిచి ఎన్నిక నిర్వహించి మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేయించి, మొదటి సమావేశాన్ని నిర్వహించి తీర్మానాలను తమ కార్యాలయానికి పంపాలని తెలిపారు. నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మ

### - మిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షమ్‌షీర్ బేగం



నెల్లిమర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వవచ్చని మిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిఆర్ షమ్‌షీర్ బేగం అన్నారు. మిమ్స్ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని గొర్లెపేట గ్రామంలో శుక్రవారం యాంటీనేటల్ డే 'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ షమ్‌షీర్ బేగం మాట్లాడారు. గర్భణీలకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని, అలాగే తరచు వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. గర్భదారణ సమయంలో వచ్చే చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన చేసుకోవాలన్నారు. ప్రసవం తర్వాత పిల్లలకు పాలిచ్చే విధానం, ప్రాముఖ్యత గురించి ఆమె గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షమ్‌షీర్ బేగంతో పాటు అధ్యాపకులు దేవీలత, పెర్సిస్, ప్రశాంతి పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు నగదు బహుమతి



దత్తిరాజేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :

దత్తిరాజేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతిలో 565 మార్కులు సాధించిన రుంకాన భారతికి గొర్లె ఈశ్వర్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ చేతుల మీదుగా పది వేలు చెక్కును శుక్రవారం అందజేశారు. 2014 నుంచి ప్రతి సంవత్సరం పదోతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు మా సంస్థ 30 రూపాయలకు ఇప్పటి వరకు 185 మంది విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో చప్ప అప్పలనాఉడు, జోగినాయుడు, బైరాగిరాజు, హెచ్‌ఎం రామునాయుడు, ట్రస్టు సమన్వయకర్త బి.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


## మంగళగిరిలో ఆర్జీలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వబ్బిన



శృంగవరపుకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మంగళరిగిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఆర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ పాల్గొన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు ర్యాం మొత్తం మీద ప్రజల నుంచి ఆర్జీలు, పార్టీ శ్రేణులు నుంచి అభ్యర్థనలు, సూచనలు స్వీకరించనున్నారు. ఆర్జీల స్వీకరణ కారక్రమంలో పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలతో పాటు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు కూడా పాల్గొంటున్నారు. ఈ మేరకు గురువారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్జీల స్వీకరణ కార్యక్రమంలో వబ్బిన పాల్గొన్నారు. రాష్ట్రంలో పలు నియోజకవర్గాల ప్రజల నుంచి పలు సమస్యలపై ఆర్జీలు అభ్యర్థనలు వినతులు వచ్చాయని ఈ విషయాన్ని పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లిపల్లి శ్రీనివాసరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విస్తృంగా వాహన తనిఖీలు



బలిజిపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో శుక్రవారం హైస్కూల్ రోడ్డు దగ్గర పార్వతీపురం వాహన తనిఖీ అధికారి జి.సత్య నారాయణ వాహనాలను తనిఖీ చేస్తూ సరైన బండి దృవపత్రాలు లేని కారణంగా వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే అవగాహన సదస్సు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వాహనాలు నడిపేవారు తగు జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. తప్పనిసరిగా హెల్మెట్ దరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఇన్సూరెన్స్ లేకపో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్లు వేయడానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే హామీ

బొబ్బిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

రోడ్లు బాగులేదని అమ్మిగారికోనీరువద్ద ధర్నా చేసిన వాడ్డు ప్రజలు పెద్దఎత్తున ధర్నా చేసారు. దీనితో ఉదయం 6 గంటల నుంచి 11 గంటలవరు రోడ్డుపై బయటాయించి ధర్నాచేసారు. గతరాత్రి బారీవాహానం ఇటువైపునుంచి వెళ్ళడంతో బాలుడు మరణించాడని, దీనితో వార్డు ప్రజలు ఆగ్రహించి దర్నాచేసారు. బొబ్బిలి పోలీసులు ఎంత సముదాయించిన వారు దర్నావిరమింపకపోవడంతో ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన)వెళ్ళు రోడ్లువేయించే భాద్యత నేను తీసుకొంటాని హీమీ ఇవ్వడంతో వారు విరమించారు. ఈకార్యక్రమంలో సిఐ నాగేశ్వరరావు సిబ్బందిపాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రిజిస్టార్ ఆఫీసుల్లో రికార్డులకు పటిష్ట భద్రత కల్పించాలి



విజయనగరం, ఆగస్టు 2 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రికార్డులకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని జిలా కలెక్టర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ఆయా కార్యాలయాలకు అగ్నిప్రమాదాల నుంచి రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన భద్రత వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు మూడు రోజుల్లో తగు సూచనలతో నివేదించాలని అగ్నిమాపక దళ అధికారులను ఆదేశించారు. అన్ని రిజిస్టార్ కార్యాలయాల్లో సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో కార్యాలయాల వద్ద వాచ్‌మేన్‌లను నియమించాలన్నారు. రిజిస్టార్ కార్యాలయాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం జిల్లా రిజిస్టార్ ఫైర్ ఆషీపర తదితరులతో సమీక్షించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా విద్యుత్‌శాఖ సూచించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రిజిష్టార్ ఎ.వి.కుమార్, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్ఈ లక్ష్మణరావు, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ సంతోషికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలు లేకుండా భూసమస్యలు పరిష్కరించండి



చీపురుపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

బాడంగి నుంచి బదిలీపై వచ్చిన చీపురుపల్లి మండల తహశీల్దార్‌గా ఎస్.రాజారావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం నాడు చీపురుపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపిపి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్ధన, వైస్ ఎంపిపి ప్రతినిధులు కరిమజ్జి శ్రీనివాసరావునాయుడు, పతివాడ రాజారావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మీసాల వరలహలనాయుడు, తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తహశీల్దార్‌తో మాట్లాడుతూ భూ వివాదాలను పార్టీలకు అతీతంగా పేదవారికి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలజంగి సర్పంచ్ రఘుమండ త్రినాద, పేరపి సర్పంచ్ కోరాడ పృద్వీ, మాజీ సర్పంచ్‌లు కంది పాపినాయుడు, చింతాడ లక్ష్మణ, ఆకులు మహాలక్ష్మినాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మంగళగిరి శ్రీనివాసరావు, శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి, దేవస్థానం చైర్మన్ ఇప్పిలి సూరి ప్రకాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం



కొత్తవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :

వియ్యంపేట పిహెచ్‌సిలో శుక్రవారం తల్లిపాలు వారోత్సవాలు ఈ నెల 1 నుంచి 7వ తేదీవరకు జరగనుందని వైద్యులు తెలిపారు. తల్లిపాలుతోనే సంపూర్ణ ఆరోగ్యమన్నారు. తల్లిపాలు తాగడం వల్ల బిడ్డకి శ్వాశకోశ వ్యాధులు స్కిన్ అలర్జీలు, నీళ్ల విరోచనాలు వంటి సమస్యలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ రమణమ్మ, నాగమణి, చెల్లయ్యమ్మ, పార్వతి, ఆశ వర్కర్స్ జ్యోతి, రాములమ్మ వెంకటలక్ష్మి, ఎర్రమ్మ, గౌరీలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



దత్తిరాజేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :


మండలంలోని ఎస్.బూర్జివలస, పెదమానాపురం అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలవారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యమని సూపర్‌వైజర్ అపర్ణ అన్నారు. ఆమె చేతుల మీదుగా తల్లులకు టిహెచ్‌ఆర్ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు బడ్డపుట్టిన గంటలోపు ముర్రు పాలు పెట్టాలని దానివల్ల కోలెస్టం అనువ్యాధి నిరోధకశక్తికి సంబంధించి విటమిన్ ఉంటాయన్నారు. ఆపరేషన్ చేయించుకన్న తల్లి కూడా బిడ్డకు పాలు పాట్లాన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్కర్తలు ఇందిర, వాణిగణపతి, రేణుక, ముత్యాలమ్మ, సంధ్య, ఆశాలు హెల్పర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

లక్కవరపుకోట, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలోని సంతపేట జంక్షన్‌లో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంల గొందు లక్ష్మణ (60) అనే వృద్దుడు చికత్స పొందుతూ మృతి చెందాడు. ఎల్.కోట పోలీసులు అందిచంఇన సమాచారం ప్రకారం మృతుడు లక్ష్మణ దేవరాపల్లి మంలం మునుడిపల్లి గ్రామానికి చెందిన వాడని రంగారాపురం గ్రామంలో బందువులు ఇంటికి వచ్చిన అతను ఉదయం ఐదు గంటల ప్రాంతంలో సంతపేట జంక్షన్‌కి టీ తాగేందుకు వెళ్లగా ఆ సమయంలో ఎల.కోట నుంచి సంతపేట జంక్షన్‌కి వస్తున్న మెల్ల అప్పలరాజు ద్విచక్ర వాహనం ప్రమాదవశాత్తూ డీ కొనంటంతో ఇద్దరికి గాయాలు అయ్యాయని వెంటనే ఎస్.కోట సంజీవిని ఆసుపత్రికి తీసుకెళ్ళి ప్రధమ చికత్స చేయగా ఇంకా వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా ఇక్కడ ఒంటి ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు ఎస్.కోట నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీలర్లు



మెరకముడిదాం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న రేషన్ డీలర్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల రెవెన్యూ తహశీల్దార్ ఆజురఫీజాన్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సాదరంగా ఆహ్వానిస్తూ అభినందించారు. గత కొన్ని ఏళ్ళుగా ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాల్సిందిగా మండల రెవెన్యూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. డీలర్ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం



చీపురుపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :

చీపురుపల్లిలో నూతనంగా భారీ స్థాయిలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి పేర్ల నరసింహమూర్తి 51,116 రూపాలు కంద్యానా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు యాభై వేల 116 రూపాయలు ఆకుల స్వామి నాఉడు యాభై వేలు రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. శుక్రవారం అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు ఎస్.వి.జి శ్రీనివారావు, అప్పికొండ ఆదిబాబు, లోలుగు రామచంద్రరావు, గంట్యాడ విష్ణుమూర్తిలకు భక్తులు 1,52 వేలు నగదును అందజేశారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలి



నెల్లిమర్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త :

విద్యార్దులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంఎల్ఎ లోకం నాగమాధవి అన్నారు. మండల కేంద్రంలోని సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పలువురు విద్యార్దులకు తన చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను అందించారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



**ఆముదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలంలోని సైలాడ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ పొగిరి కిషోర్‌పై ఏపీడి కె.లోకేష్ శుక్ర వారం సచివాలయంలో విచారణ చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలు నుంచి ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ పనికి రాకుండా కొందరు కూలీలకు వచ్చినట్లు మస్టర్లు వేసి సొమ్ము దోచుకున్నారని ఇటీవల ఆ పంచాయతీకి చెందిన వ్యక్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని సంవత్స రాల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్ తన బంధువులను, స్నేహితుల పేర్లతో తప్పుడు మస్టర్లు వేసి సొము దోచుకున్నారని గ్రామస్తులు తెలిపారు. ఏపీడి లోకేష్ విచారణలో గ్రామస్తులు తెలిపారు. లబ్ధిదారులను, ఉపాధి కూలీలను బహిరంగంగా విచారణ చేపట్టారు. గ్రామంలో చాలా మందికి దొంగ మస్టర్లు వేసినట్లు గుర్తించారు. అనంతరం ఏపీడి లోకేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్‌పై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగిందని నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎస్.అప్పలనరసమ్మ, కార్యదర్శి బహిరంగంగా విచారణ చేపట్టారు. గ్రామంలో చాలామందికి దొంగ మస్టర్లు వేసినట్లు గుర్తించారు. అనంతరం ఏపీడి లోకేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్‌పై గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగిందని, నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఎస్.అప్పలనరసమ్మ, కార్యదర్శి రాంబాబు, సర్పంచ్ సైలాడ దాసునాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఇరు వర్గాల మధ్య ఘర్షణ :** సైలాడ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ పొగిరి సతీష్‌పై విచారణ అనంతరం అధికారులు వెళ్లిన వెంటనే దివాంజిపేటలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ వర్గం ఫిర్యాదు చేసిన పొగిరి అప్పారావు వర్గం మధ్య మాట మాట పెరిగి చివరకు కొట్లాటకు దారితీసిన పరిస్థితి వచ్చింది. ఒకానొక సందర్భంలో రెండు వర్గాల వారు ఒకరిపై ఒకరు కొట్లాటకు సిద్ధంగా ఉన్న సమయంలో అక్కడున్న పోలీస్ సిబ్బంది వారిని అక్కడ నుంచి పంపించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## భువనేశ్వర్ వెళ్లి పెన్షన్ అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్



**కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

జాడుపూడి సచివాలయ వెల్ఫేర్ కృష్ణంరాజు భువనేశ్వర్‌లో ఉన్న పిలక సావిత్రి పేషెంట్ అయినందువల్ల తన సొంత ఖర్చులతో భువనేశ్వర్ వెళ్లి పెన్షన్ అందించారు. ఈ మేరకు వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణంరాజును సచివాలయ సిబ్బంది తరపున పిలక చిన్నబాబు, టీడీపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## శకాంబరిదేవిగా దర్శనమిచ్చిన పాతపట్నం అమ్మవారు



**పాతపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా 500 కేజీల పైబడి కూరగాయలు, పండ్లతో అమ్మవారికి శాకాంబరీదేవిగా ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది ముస్తాబు చేశారు. అమ్మవారు ముస్తాబుకు కూరగాయలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అమ్మవారు శాకాంబరిదేవిగా ఇచ్చిన నేపథ్యంలో చుట్టుప్రక్కల గ్రామాల భక్తులు అమ్మవారిని చూసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.

## ఎలక్ట్రోలైట్స్ డ్రింక్స్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభం

**టెక్కలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

హైడ్రేషన్, శక్తి, రోగ నిరోధకశక్తే లక్ష్యంగా ఓఆర్ఎస్ఎల్ ఆధ్వర్యంలో సరికొత్త ఎలక్ట్రోలైట్స్ డ్రింక్ 'అడ్వాన్జ్ కేర్' ప్రారంభమైంది. ఇది శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థకు మద్ధతు ఇవ్వనుంది. హైడ్రేషన్ అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది. సరైన మొత్తంలో చక్కెర, ఎలక్ట్రోలైట్స్, జింక్, సెలీనియం వంటి రోగ నిరోధక పోషకాలు ప్రత్యేకమైన మిశ్రమంతో రూపొందించబడింది. బలహీనమైన రోగ నిరోధకశక్తి ఉన్న వ్యక్తులకు రికవరీ చేస్తుంది. ఓఆర్ఎస్ఎల్ ఇమ్యూనిటీ+ అనేది బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న అన్ని వయసుల వారికి అనుకూలంగా ఉంటుంది.

## ఎస్సీల వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు హర్షనీయం

**- ఆది ఆంధ్ర ఎస్సీ జిల్లా కన్వీనర్, అడ్వకేట్ చలపతిరావు**



**శ్రీకాకుళం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఎస్సీ ఆది ఆంధ్ర జిల్లా కన్వీనర్ మరియు అడ్వకేట్ వై.చలపతిరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఉద్యోగులు లెక్కలు తీసి విద్య, ఉద్యోగాల్లో వెంటనే అమలు చేయాలని అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో వెనుకబాటు తనానికి మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు సదుపాయాలు కల్పించాలని ఎస్సీ కులంలో బాగా వెనుకబడిన ఈ సెక్షన్ల అభ్యున్నతికి తగు చర్యలు చేపట్టి నిర్మూలించినందుకు క్రిమిలేయర్ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష : సీడీపీఓ సుగుణ



**రణస్థలం, ఆగష్టు 2 ప్రభాతవార్త :**

తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్షలాంటిదని రణస్థలం ఐసిడి ఎస్ ప్రోజెక్టు అదనపు సీడీపీఓ సుగుణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం గరికిపాలేం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు అమృతంతో సమానమని కావున ప్రతిఒక్కరూ తల్లిపాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఇటు తల్లికి వాటిని తాగడం అటు బిడ్డకు చాలా మేలు చేస్తుందన్నారు. తల్లిపాలు తాగడం వలన బిడ్డ శారీరక, మానసిక ఎదుగులతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగమ్మ, బిపీసీ లోకేష్, అంగన్‌వాడీ వర్కర్ రూపసుధ, బాల బాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జలుమూరులో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి



**జలుమూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ పతాక రూపశిల్పి, స్వాతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు ఘనంగా జరిపినట్లు ప్రిన్సిపాల్ జె.సారిక తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం తన జీవిత చిరవి క్షణం వరకు పాటుపడిన మహా వ్యక్తి పింగళి వెంకయ్య అని నరసన్నపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మంత్రి నరసింహమూర్తి కొనియాడారు. దేశంలో ఎందరో మహానుభావులు త్యాగాలు వలన మన దేశానికి స్వాతంత్ర ఫలాలు సిద్ధించాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు జాతీయ భావాలు తెలియజేస్తూ నేటి పౌరులే దేశానికి వెన్నెముక. మీరంతా దేశ భావి పౌరులుగా ఎదగాలని మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దొంపాక వేణుగోపాలరావు, ఎన్.ప్రసాద్, దుర్గాప్రసాద్, ముద్దాడ భీమారావు, పి.ఉమామహేశ్వర రావు, ఎస్.కాంతారావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు రామారావు మృతి



**కోటబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలం రాయిపాడు గ్రామానికి చెందిన విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు ప్రముఖ ప్రవచనకారులు కోట రామారావు శుక్ర వారం అనారోగ్యంతో తన స్వగ్రామంలో మృతి చెందారు. ఈయన మృతి పట్ల ప్రవచన కారులు సనపల కరుణ్‌కుమార్, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, పేడాడ వెంకటరావు, బమ్మిడి గణపతిస్వామిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

## సమస్యపై వచ్చిన ప్రతి వారికి న్యాయం చేస్తా : తహశీల్దార్



**కోటబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

తహశీల్దార్ కార్యాలయానికి న్యాయమైన సమస్యపై వచ్చిన ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలతో పాటు న్యాయం చేస్తానని తహశీల్దార్ ఆర్.అప్పలరాజు అన్నారు. ఆయన శుక్రవారం కోటబొమ్మాళి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆయనకు రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు ఎలాంటి పనిపై కార్యాలయానికి వచ్చిన వారి పని వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం : ఐసిడిఎస్ పిఓ నాగరాణి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఐసిడిఎస్ పీఓ నాగరాణి అన్నారు. తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా బెల్లుపడ కాలనీ రామేశ్వర వీధి, గొల్లవీధి, ఏఎస్‌పేట, బూర్జపాడు, ఈదుపురం, బాలకృష్ణాపురం, నీలాపు పుట్టుగ, మండపల్లి, సన్యాసిపుట్టుగ, టి.బరంపురంలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రిపాలు ఇస్తే మంచిదని గర్భిణీలకు వివరించారు. బదకల జగన్నాథం, నీలవేణి తదితరులు పాల్గొన్నారు. 23వ వార్డు బెల్లుపడ కాలనీలో కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్, టీడీపీ ఇన్‌చార్జ్ సంతోష్ రథో, పుష్ప, లాలిత్య, కమల, శాంతి, నందిని, 21వ వార్డు గొల్లవీధిలో కౌన్సిలర్ ప్రతినిధి కాళ్ల జయదేవ్ యాదవ్, కాళ్ల జయ, ఉమారాణి, రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్ర పిహెచ్‌సిలో అభివృద్ధి పనులు



**సంతబొమ్మాళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలంలో బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడునేడు పనులలో భాగంగా బోరుభద్ర పిహెచ్‌సిలో పనులు ప్రారంభించినప్పటికీ పూర్తి కాక ఆసుపత్రి అస్తవ్యస్తంగా మారింది. అనంతరం డాక్టర్ రెడ్డీస్ కంపెనీ చేస్తున్న అభివృద్ధి పనులలో బోరుభద్ర పిహెచ్‌సిని ఎంపిక చేశారు. ఈ అభివృద్ధి పనులను వైద్యాధికారి డాక్టర్ అవని పర్యవేక్షణలో చేస్తున్నారు. పిహెచ్‌సిలో అన్ని గదులలో పనులు ప్రారంభం పూర్తి అయిన వెంటనే వైద్య సిబ్బంది రోగులు ఇక్కట్లు తొలుగుతాయని వైద్యాధికారి అవని తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మరమ్మతులు, కొత్త నిర్మాణం, గోడలకు ప్లాస్టింగ్, ప్లంబింగ్, విద్యుత్, ఫ్లోర్, టైల్స్ రంగులు, తలుపులు, కిటికీలకు మర్మతులు, నీటి సరఫరా మరుగుదొడ్లు తదితర పనులు డాక్టర్ రెడ్డి కంపెనీ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని తెలిపారు.

## సచివాలయంలో చోరీపై పోలీసులు విచారణ



**రేగిడి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలంలోని తోకలవలస గ్రామ సచివాలయంలో బుధ వారం అర్ధరాత్రి జరిగిన చోరీకేసులో శుక్రవారం ఎస్సై ఈ.శ్రీని వాసరావు తన సిబ్బందితో గ్రామానికి చేరుకుని సచివాలయాన్ని చోరీపై క్షుణ్ణంగా పరిశీలించారు. దుండగులు సచివాలయం తాళాలు పగులగొట్టి బీరువాను విరగ్గొట్టారు. అన్నిటిని పరిశీలించారు. సచివాలయ కార్యదర్శి రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రేగిడి పోలీసులు విచారణ చేపట్టారు. అయితే వాలంటీర్ల వద్ద తీసుకున్న 16 సెల్ ఫోన్లు, ఒక లామినేషన్ యంత్రాన్ని తీసుకు వెళ్లినట్లు గుర్తించారు. అయితే దుండగులు ఆగస్టు 1న పెన్షన్లు బట్వాడలో భాగంగా బీరువాలో నగదు ఉంటుందని భావించిన దుండగులు 31 అర్ధరాత్రి సచివాలయంలోకి చొరబడిఆ బీరువాలో నగదు లేకపోవడంతో సెల్‌ఫోన్లు, లామినేషన్ యంత్రాన్ని చోరీ చేసినట్లు ఎస్సై గుర్తించారు. ఎస్పీ, డిఎస్పీ, సీఐలకు సమాచారం అందించినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. క్లూస్ టీం రప్పించి వేలిముద్రలు ఆధారంగా దుండగులను పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

## నూతన ధారావాహిక ప్రారంభం

**అరసవిల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

నమ్మకద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ ఆకట్టుకునే కుటుంబ కథగా ప్రేక్షకుల ముందుకు జీ తెలుగులో రాబోతుం దని తండ్రీ కూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య ఉద్వేగభరితంగా సాగే ఈ సరికొత్త సీరియల్ ఆగస్టు 5న ప్రారంభమవుతుందని, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. కూతురు భవిష్యత్తు కోసం ఆరాట పడే తండ్రి, ఆయన సంతోషం కోసం పాటుపడే కూతురు, తండ్రి కోరికను గౌరవించడం తప్ప మరో కల లేని కనకమహాలక్ష్మి కథే ఈ సీరియల్ అని, ప్రేమ, పెళ్లి, విధి నడుమ సాగే కథ ఉత్కంఠ రేపే మలుపులతో ఆకట్టుకుంటుందన్నారు.

## అన్నదాతకు అన్ని వేళలా అండగా ఉంటాం



**కాశీబుగ్గ, ఆగస్టు 2 ప్రభాతవార్త :**


అన్నదాతను అన్నివేళలా అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భరోసా ఇచ్చారు. పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో శుక్రవారం చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా అభివర్ణించారు. గత ఐదేళ్లు సాగునీటి కోసం రైతులు ఎన్నో అవస్థలు పడ్డారని, తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి బాధలను నేరుగా చూశానని, వారి బాధలను తొలగించేందుకు తాను ఎమ్మెల్యేగా చిత్తశుద్ధితో పని చేసినట్లు చెప్పారు. నిర్ణీత సమయం కంటే ముందుగానే రైతులకు పుష్కలంగా సాగునీటిని అందించామన్నారు. సకాలంలో సాగునీరు రావడంతో రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారని, ఈ మేరకు అందుబాటులో ఎరువులను కూడా ఉంచినట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణానికి కాల రామారావు దంపతులు విరాళం



**మెళియాపుట్టి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

శ్రీషిరిడీసాయిబాబా వారి ధన్య నిలయం దర్శించిన నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావును సగర్వంగా పూర్ణకుంభం భాజా భజంత్రీలతో ఆహ్వానించి అతిథ్యం అందజేశారు. ఈ మేరకు తన వంతు సహకారంగా రూ.20వేలును ఆలయ ట్రస్టీ ప్రసాద్‌కు అందజేశారు. ఈమేరకు ప్రసాద్ బాబు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఇప్పుడు కాదు ఎమ్మెల్యే కాకముందు కూడా చాలా సమాజ సేవలు చేస్తూ వచ్చారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఎంజీఆర్ ఉండేవారని తెలిపారు. బాబా ఎంజీఆర్ రూపంలో సమస్యలను తీర్చేందుకు వచ్చారని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణం కొరకు 50వేల రూపాయలు ప్రసాద్ ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు ఇవ్వడం జరిగింది.



## బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

**రేగిడి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలంలోని చిన్నశిర్లాం గ్రామ దళిత కాలనీలో ఉన్న త్రాగునీటి బావిలో ఆర్.ఆముదాలవలస గ్రామానికి చెందిన కుమిలి రాంబాబు (32) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు కుమిలి రాంబాబు గ్రామదేవత వారాలకు అత్తవారింటికి కుటుంబ సభ్యులతో వెళ్లారు. అత్తవారింటిలో ఏమి జరిగిందో కానీ ఆకస్మాత్తుగా బావిలో దూకారు. రాంబాబు బావిలో దూకడంతో స్థానికులు, కుటుంబ సభ్యులకు రేగిడిపోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ఈ.శ్రీనివాసరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. బావిలో ఎక్కువ నీరు ఉండడంతో రాంబాబు మృతదేహం తేలకపోవడంతో అక్కడ ఉన్న వారి సంప్రదించి ఇంజన్ సహకారంతో నీటిని తోడించారు. రాంబాబు మృతదేహం లభించడంతో అక్కడ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రాజాం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

శ్రీకాకుళం వార్త



## అక్రమంగా ఇసుక దోపిడీ..!

**- చంద్రబాబు అనుచరులమంటూ హల్చల్**

**- అర్ధరాత్రి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వైసీపీ నాయకులు చింతాడ రవికుమార్**

**- కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చేరుకుని నిలుపుదల**



**ఆముదాలవలస, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

వందల సంఖ్యలో లారీలు గురువారం బూర్జ మండలం నారాయణపురం గ్రామం వద్ద నాగాశలి నదిలో ఇసుక దోపిడీకి పాల్పడిన తెదేపా నాయకులు బయటకు వచ్చి గురివింద కథలు చెబుతున్నారని, ఈ దోపిడీ అంతా చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగుతుందని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆముదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ తెదేపా నాయకులు వారి అసలు రంగు బయట పెడుతున్నారని, వారి ధనదాహం, ఖనిజ సంపదను హరించి వేస్తుందన్నారు. నిన్న రాత్రి నారాయణపురం గ్రామానికి వందల సంఖ్యలో లారీలు చేరుకుని నదిలో 5 మెషిన్లు దించి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, ఈ విషయం తెలుసుకున్న బూర్జ మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఫోటోలు, వీడియోలు తీసి తనకు పంపించారని, వాటిని వెంటనే కలెక్టర్‌కు పంపించి ఫోన్‌లో మాట్లాడానని, తర్వాత కలెక్టర్ ఆదేశాలతో అధికారులు అక్కడకు చేరుకుని పరిశీలించి ఇసుక అక్రమ తవ్వకాల్ని నిలుపుదల చేశారని రవికుమార్ తెలిపారు. కాని అక్రమ తవ్వకాలు జరుపుతున్న మెషిన్లు, లారీలు సీజ్ చేసి కేసులు ఎందుకు నమోదు చేయలేదో దీని వెనుకన ఉన్న తెదేపా పెద్దల వ్యవహారం బయటకు తెలియాల్సి ఉందని రవికుమార్ అన్నారు. నారాయణపురం ఆనకట్ట ఎగువన గల పేరుకుపోయిన మట్టి, బురద, ఇసుకను తొలగించడానికి ఇరిగేషన్ అధికారులు అనుమతి కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కు ధరఖాస్తు చేసియున్నారని, ఇంకా అనుమతులు రాలేదని, ఆ పేరు చెప్పి తెదేపా పెద్దలు అక్రమ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, అలాగే వర్షాకాలంలో మట్టి, బురద తొలగింపునకు ఎలా ధరఖాస్తు చేస్తారని, దీనిపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేస్తామని రవికుమార్ అన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, వైసీపీ నాయకులు అన్నెపు కృష్ణ,రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కూటమి ప్రభుత్వం

## ఆరోగ్యశ్రీ నిర్వీర్యం చేసే యోచనలో ఉన్నారు

**- మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**పాతపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

టీడీపీ కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసే యోచనలో ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2007లో అప్పటి ముఖ్యమంత్రిగా ఆరోగ్యశ్రీని ప్రారంభించారు. దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న కుటుంబాలకు నాణ్యమైన ఆరోగ్యం అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. కేవలం దురదృష్టవశాత్తు కుటుంబంలో ఎవరికైనా జబ్బు చేసినా, ప్రమాదం సంభవించినా ఈ పథకం కింద ఉచితంగా చికిత్సలు పొందవచ్చు. ఆరోగ్యశ్రీని ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగంలో గత ఐదేళ్లలో చేపట్టిన సంస్కరణలను చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసేలా అడుగులు వేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా కనివిని ఎరుగని విధంగా హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్లు మరియు సిబ్బందిని దాదాపు 55వేల మందిని నియమించారు. దేశంలోనే తొలిసారిగా కోవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చి విపత్తు వేళ భరోసా కల్పించిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో నాడునేడు పనులలో భాగంగా తొమ్మిది పిహెచ్‌సి భవనాల్లో మరమ్మతులు మరియు ఆధునీకరణ నిమిత్తం సుమారు 5కోట్ల రూపాయలతో పనులు పూర్తయ్యాయని, అలానే సిహెచ్‌సిల ఆధునీకరణ నిమిత్తం పాతపట్నం, కొత్తూరు సిహెచ్‌సిలకు సుమారు రూ.8.50 కోట్ల నిధులు మంజూరు చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని రెడ్డి శాంతి గుర్తు చేశారు.

## ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**కంచిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

బూరగాం ఉన్నత పాఠశాలలో చదువు తున్న 6వ తరగతి విద్యార్థులు తమ పాఠ్యపుస్తకంలో ఉన్న మన మహనీయులు అనే పాఠ్యాంశం నుంచి పింగళి వెంకయ్య జీవన రహస్యములను తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలను ప్రదర్శింపజేస్తూ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా గేయాన్ని కూడా పాడారు. రివ్వు రివ్వున సాగిపోవు రంగు రంగుల జెండా మన మూడు రంగుల జెండా రండి ఓ బాలలార బండి బయలుదేరా ఇక జెండా ఎగురవేయ అంటూ జెండా వెంకీగా ప్రసిద్ధుడైన పింగళి వెంకయ్య 1878 ఆగస్టు 2వ తేదీన కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారు. 1960 సంవత్సరంలో కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభలకు పింగళి వెంకయ్య హాజరయ్యారు. అక్కడ బ్రిటిష్ జెండా ఎగురవేయడం వీరికి నచ్చలేదు. బ్రిటిష్ వారి సార్వభౌమాధికారం తెలిపే వారి జెండా మనకు జాతీయ పతాకం ఎలా అవుతుందన్న ప్రశ్న వెంకయ్యకు తలెత్తింది. జాతీయ జెండా రూపకల్పనకు వెంకయ్యను పురి గొల్పింది. 1921వ సంవత్సరంలో విజయవాడలో జరిగిన అఖిల భారతీయ కాంగ్రెస్ సమావేశంలో గాంధీజీ పింగళి వెంకయ్యను జాతీయ పతాకం చిత్రించి ఇవ్వమని అడిగారు. మూడు గంటల వ్యవధిలో జెండాను రూపొందించి ఇచ్చారు. జెండాలోకి కాషాయ రంగు త్యాగానికి, దేశభక్తికి ప్రతీకగా, తెలుపురంగు శాంతికి, సత్యానికి చిహ్నంగా, ఆకుపచ్చ రంగు సమృద్ధికి, నమ్మకానికి గుర్తుగా త్రివర్ణపతాకం రూపొందించారు. తర్వాత దాని స్థానంలో అశోక ధర్మచక్రం చేర్చారు. కార్యక్రమంలో విద్యార్థులు వెంకయ్య జీవన వృత్తాంతాన్ని చక్కగా తెలిపారు.

## రాజకీయ కక్షతోనే తాగునీటి పంపునకు తాళం



**బూర్జ, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

మండలంలోని గంగంపేట గ్రామంలో వైసీపీ పార్టీకి చెందిన సర్పంచ్ రాజకీయ కక్ష సాధిస్తున్నారని గ్రామస్తులు రోడ్డెక్కారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలల్లో గ్రామస్తులంతా అధిక శాతం తెలుగుదేశం పార్టీకి మద్ధతు పలికారన్న కారణంతో త్రాగునీటి బోరుకు గురు వారం స్థానిక సర్పంచ్ బూరి శ్రీరామ్మూర్తి తాళం వేశారని, రెండు రోజులుగా త్రాగునీరు లేక నానా అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికినీటి కాలువల్లో పూడికను తొలగించకుండా తాత్సారం చేశారని, వీధిలైట్లు వేయకుండా చాలా రోజులు గంగంపేటను చీకటిలో మగ్గేలాచేశారని పంచాయతీ సెక్రటరీ చొరవతో సమస్యను పరిష్కరించుకోగలిగామని వాపోయారు. సర్పంచ్ కక్ష సాధింపునకు పంచాయతీ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురౌతున్నారు. సర్పంచ్ నిర్లక్ష్య ధోరణిపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టి గ్రామానికి త్రాగునీరు అందించాలని పోలీసులకు, సంబంధిత అధికారులను కోరారు.

# ఇంకొక్క అడుగులో హ్యాట్రిక్ పతకం



## మూడో విభాగంలోనూ ఫైనల్‌కు షూటర్ మను

## పతకానికి చేరువలో అంకిత, ధీరజ్ ఆర్చరీ టీమ్

## 1972 తర్వాత ఆస్ట్రేలియాపై భారత్ హాకీ గెలుపు

## జూడోలో భారత్ అథ్లెట్ తులికా ఓటమి

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ యంగ్ షూటర్ మను బాకర్ దూకుడు చూపిస్తోంది. తాజాగా మరో పతకంపై కన్నేసి దాన్ని సాధించడంపై ఆమె కన్నేసింది. ఇప్పుడు మూడో విభాగంలోనూ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో టాప్ 2లో నిలిచింది. తద్వారా తుది పోరుకు దూసుకెళ్లింది. అయితే భారత్‌కే చెందిన మరో షూటర్ ఇషా సింగ్ మాత్రం ఈ ఈవెంట్‌లో నిరాశపరిచింది. కాగా తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచిన మను ప్యారిస్‌లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. అనంతరం సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ రెండో కాంస్య పతకం కైవసం చేసుకుంది. తద్వారా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు చెలిచిన భారత్‌షూటర్‌గా 22ఏళ్ల మను చరిత్ర సృష్టించింది.

తాజాగా ఇప్పుడు 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో 600కు గాను 590 పాయింట్లు సాధించింది. తద్వారా క్వాలిఫయర్స్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచి మెడల్ రౌండ్‌కు అర్హత సాధించింది. ఇక తెలంగాణకు చెందిన షూటర్ ఇషాసింగ్ 581 పాయింట్లకే పరిమితమై 18వ స్థానంతో సరిపెట్టుకుని ఫైనల్ రేస్ నుండి నిష్క్రమించింది.

**క్వార్టర్స్‌లోకి ఆర్చరీ జోడీ అంకిత-ధీరజ్**

పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీలో భారత్ టీమ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అంకిత భక్త్, బొమ్మదేవర ధీరజ్ ఆధిపత్యాన్ని కనపరచారు. ఇండోనేసియా బృందంపై 5-1 తేడాతో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. తయానంద చోయిరునిసా-ఆరిఫ్ పంగేస్తు జోడీపై గెలుపొందారు. భారత్ ఆర్చర్లు ధీరజ్, అంకితలు వరుసగా 9, 10 పాయింట్లు షాట్ చేశారు. అంకిత మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. చివరి మూడు ప్రయత్నాలు ఆమె 10 పాయింట్లు స్కోర్ చేసింది. దీంతో భారత్‌న మిక్స్‌డ్ ఈవెంట్‌లో క్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది.

**గ్రూప్ చివరి మ్యాచ్‌లో హాకీ టీమ్ గెలుపు**

పారిస్ ఒలింపిక్స్‌లో గ్రూప్ చివరి మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై 3-2 తేడాతో గెలుపొందింది. శుక్రవారం పూల్ బి నుండి ఇప్పటికే భారత్, బెల్జియం, ఆస్ట్రేలియా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించడం 1972 తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. చివరిగా జర్మనీ వేదికగా జరిగిన 1972 ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా హాకీ జట్టును భారత్ ఓడించింది. మళ్లీ ఇప్పుడు ప్యారిస్‌లో ఆస్ట్రేలియాను భారత్ హాకీ జట్టు చిత్తు చేసింది. ఇక ఈ విజయంతో టీమిండియా లీగ్ స్టేజి (పూల్-బి)ని రెండో స్థానంతో ముగించింది. పూల్-బిలో బెల్జియం తొలి స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే భారత్ విజయంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ మరోసారి కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో హర్మన్ ప్రీత్ మెరిశాడు. అతడితో పాటు, అభిషేక్ ఓ గోల్ సాధించాడు. మరోవైపు ఆస్ట్రేలియా సెకెండ్ క్వార్టర్‌లో ఓ గోల్ సాధించగా, ఆఖరి క్వార్టర్‌లో మరో గోల్ చేసింది. ఇక క్వార్టర్ ఫైనల్లో భారత్ జర్మనీ లేదా గ్రేట్ బ్రిటన్‌తో తలపడనుంది.

**జూడోలో తులికా పరాజయం**

జూడో మహిళల +78 కేజీల ఈవెంట్‌కు సంబంధించి భారత్‌కు నిరాశ ఎదురైంది. భారత్ అథ్లెట్ తులికా మాన్ క్యూబాకు చెందిన ఇడలీస్ ఓర్టీజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొంది.




# పాక్‌కు బంగ్లాదేశ్ ఝలక్

## మరో దెబ్బ కొట్టిన బిసిసిఐ

## పాకిస్థాన్‌కు షాక్‌ల మీద షాక్‌లు

## ఎసిసి, ఐసిసి ద్వారా పెరుగుతున్న ఒత్తిడి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో భారత్ పట్ల తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పాకిస్థాన్ పరిస్థితి గందరగోళంలో పడింది. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని ఘనంగా నిర్వహించాలని, తమ గడ్డపై టీమిండియా తిరిగి అడుగు పెట్టించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న పాకిస్థాన్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పాకిస్థాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లమని క్రికెట్ కౌన్సిల్‌కు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తేల్చి చెప్పింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని భారత్ క్రికెట్ బోర్డు డిమాండ్ చేస్తోంది. దీనిపై పాక్ స్పందిస్తూ తమ దేశంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లకు రాకుంటే, వచ్చే ఏడాది భారత్‌లో జరిగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్‌కు రాబోమని పాకిస్థాన్ భయపెట్టే ప్రయత్నం చేసింది.

ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఝులక్ ఇచ్చేలా భారత్ క్రికెట్ బోర్డు మరో షాక్ ఇచ్చింది. వచ్చే ఏడాది మన దేశంలో జరిగే ఆసియా కప్‌కు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ తప్పక రావాల్సిన పరిస్థితిని భారత్ సృష్టించింది. ఇండియాకు వెళ్లాల్సిందేనని ఇప్పటి నుంచే ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఎసిసి), ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ద్వారా పాకిస్థాన్‌పై వత్తిడి మొదలయ్యేలా భారత్ క్రియేట్ చేస్తోంది. మరో వైపు తమ దేశానికి రావడానికి అంగీకరించని భారత్‌కు ఎలా వెళ్లతామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రశ్నలు షురూ చేసింది. అయితే ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌ను భారత్ క్రికెట్ బోర్డు రంగంలోకి దింపింది. పాకిస్థాన్‌లో శాంతి భద్రతల సమస్యలు ఉంటాయని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బిసిబి) నుండి పరోక్షంగా ప్రకటనలు విడుదల చేసింది. ఈ నెలలో జరగనున్న పాకిస్థాన్ పర్యటనలో తమ జట్టుకు సెక్యూరిటీ కన్సల్టెంట్‌ను ఇవ్వాలని బంగ్లాదేశ్ బోర్డు పాక్‌ను డిమాండ్ చేసింది.


దీంతో పాకిస్థాన్‌కు వెళ్లడానికి బంగ్లాదేశ్ బోర్డు కూడా భయపడుతుందనే సంకేతాలను ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లేలా వ్యవహరించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ టోరీ నిమిత్తం తమ దేశానికి విధిగా రావాల్సిందేనని డిమాండ్ చేసే అవకాశాన్ని పాకిస్థాన్ కోల్పోయింది.

ఈ నెల 21వ తేదీ నుండి పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ సజావుగా సాగినా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బంగ్లాదేశ్ సెక్యూరిటీ కన్సల్టెంట్ డిమాండ్‌తో సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భారత్ ఆటగాళ్లకు పాకిస్థాన్‌ల్ శాంతి భద్రతల సమస్యలు ఉంటా యోమోననే పరిస్థితిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కూడా పునరాలోచనలో పడింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో భారత్‌తో జరిగే మ్యాచ్‌లను హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహించాలని క్రికెట్ కౌన్సిల్ పాక్‌పై వత్తిడి పెంచుతున్నట్లు సమాచారం.

## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి

# రూ.584 కోట్లు

**బడ్జెట్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఆమోదం**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 70 మిలియన్ల డాలర్లు (584 కోట్ల రూపాయలు)ను బడ్జెట్‌లో కేటాయిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. దీనికి సంబంధించి జరిగిన కౌన్సిల్ సమావేశం ఈ మేరకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదంతెలిపింది. పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు, ఐసిసి సంయుక్తంగా రూపొందించిన బడ్జెట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జేషా నేతృత్వంలోని ఆర్థిక, వాణిజ్య కమిటీ పరిశీలించి ఆమోదించింది. ఇక అదనపు ఖర్చులకు 4.5 మిలియన్ల డాలర్లు (34 కోట్ల రూపాయలు) కేటాయించింది. అయితే టీమ్ ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించడానికి నిరాకరించిన నేపథ్యంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఈ బడ్జెట్ సరిపోకపోవచ్చని భావిస్తోంది.

# సన్ రైజర్స్ కెప్టెన్ ఔట్



## 12 మందిని రిటైన్ చేసుకున్న ఫ్రాంచైజీ

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా టీ 20 లీగ్-2025 సీజన్ కోసం రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ప్రకటించింది. కెప్టెన్ ఐడెన్ మారక్రమ్‌తో పాటు, 12 మంది ఆటగాళ్లను సన్ రైజర్స్ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకుంది. అదేవిధంగా ఏడుగురు ప్లేయర్లను సన్‌రైజర్స్ విడుదలచేసింది. ఈజాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమాతో పాటు, డేవిడ్ మలన్, ఎం డేనియర్ వోరాల్, డమ్ రోసింగ్టన్, అయాబులెలా గ్కమనే, సరెల్ ఎర్వీ, ట్రైడన్ కార్స్‌లు ఉన్నారు. మరో వైపు వచ్చే ఏడాది సీజన్ కోసం నెదర్లాండ్స్‌కు చెందిన రోలోఫ్ వాన్ డేర్ మెర్వే, ఇంగ్లండ్‌కు చెందిన క్రెయిగ్ ఓవర్టన్, జాక్ క్రాలేలతో సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ కొత్తగా ఒప్పందం కుదుర్చుకుంది. కాగా దక్షిణాఫ్రికా లీగ్ మూడో సీన్ వచ్చే ఏడాది జనవరి 9 నుండి ఫిబ్రవరి 8 వరకూ జరగనుంది. ఇక తొలి రెండు సీన్లలోనూ సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టునే ఛాంపియన్స్‌గా నిలిచింది. సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలో ఐడైన్ మార్క్రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మార్కో జాన్సెన్, ట్రిస్టన్ స్టబ్స్, టామ్ అబెల (ఓవర్సీస్, ఇంగ్లండ్), జోర్డాన్ హెర్మన్, పాట్రిక్ క్రూగర్, బేయర్స్ స్వాస్‌పోయెల్, సైమన్ హార్మర్, లియామ్ డాసన్ (ఓవర్సీస్, ఇంగ్లండ్), కాలేబ్ సెలెకా, అండిల్ సిమెలన్ ఉన్నారు.

# ఐటి రిటర్నులలో సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఐటి రిటర్నుల దాఖలులో సరికొత్త రికార్డు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31 నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఇదే అత్యధికమని పేర్కొంది. గతేడాది 6.77 కోట్లతో పోలిస్తే ఈ సారి దాదాపు 50 లక్షల రిటర్నులు అధికంగా దాఖలైనట్లు ఐటి శాఖ పేర్కొంది. 2024-25 మదింపు సంవత్సరంలో వచ్చిన 7.28 కోట్ల రిటర్నుల్లో 5.27 కోట్ల రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే దాఖలైనట్లు ఐటి శాఖ తెలిపింది. పాత పన్ను విధానంలో కేవలం 2.01 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయని పేర్కొంది. రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31న ఒక్కరోజే 69.92 లక్షల మంది దాఖలు చేసినట్లు తెలిపింది. మొత్తం రిటర్నుల్లో 58.57లక్షల మంది తొలిసారి రిటర్నులు ఫైల్ చేశారని వెల్లడించింది. పన్ను పరిధి పెరిగిందనడానికి ఇదే సంకేతంగా నిలుస్తోంది. పన్ను రిటర్నుల దాఖలును సులభతరం చేస్తూ కొత్త పన్ను విధానాన్ని కేంద్రం




తీసుకొచ్చిన విషయం విదితమే. ఎలాంటి మినహాయింపులూ చూపించుకోవడానికి వీల్లేని ఈ పన్ను విధానాన్ని యేఏటికాయేడు మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నారు. తాజా బడ్జెట్‌లోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను 50వేల రూపాయల నుంచి 75వేల రూపాయలకు పెంచారు. అలాగే ట్యాక్స్ స్లాబులను సవరించారు. దీంతో కొత్త పన్ను విధానం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. రిటర్నుల ఫైలింగ్‌లోనూ ఇది స్పష్టమవుతోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని సూచిస్తుండడం ఇన్వెస్టర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియాతో పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల నుంచి రూ.457లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా నష్టంతో 80,868.91 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 293 పాయింట్లు నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.60గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 79.62 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.



# టాటా స్టీల్‌లో 2,800 ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** టాటా స్టీల్ తన ఉద్యోగుల సంఖ్యలో కోత విధిస్తామన్న ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసిం ది. బ్రిటన్‌తయారీ యూనిట్‌లోని 'కార్బన్‌ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్' మూసివేత ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పింది. ఈ మేరకు టాటాస్టీల్ గ్లోబల్ సిఇఒ టివి నరేంద్రన్ ఓ ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటన్‌లోని టాటా స్టీల్ తయారీ ప్లాంట్‌లో ఉద్యోగుల కోత ఉండబోతుందని గతంలోనే ప్రకటించాం. ఆ ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదు. ఇప్పటికే ఒక కార్బన్-ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేస్తున్నట్లు చెప్పాం. ఆ మేరకు చర్యలు ప్రారంభమయ్యాయి. స్టీల్ ముడి సరుకుగా ఉన్న ఐరన్‌ఓర్ ధరలు భారీగా పెరిగాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడం లేదు. యూకే ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. తయారీ యూనిట్‌లోని మరో బ్లాస్ట్ ఫర్నేస్‌ను సెప్టెంబర్‌లో మూసివేసేలా చర్చలు జరుగుతున్నాయి. రెండు ఫర్నేస్‌లు మూతపడడంతో సౌత్‌వేల్స్‌లోని పోర్ట్ టాల్బోట్ యూనిట్‌లో 2,800 వరకు ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఉద్యోగుల తొలగితపు అంశం యూనియన్లు, కంపెనీ, ప్రభుత్వం సమష్టిబాధ్యత. కేవలం కంపెనీ నిర్ణయాలే వాటిని ప్రభావితం చేయవన్నారు.




# ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ షురూ

# వాణిజ్యం




**ముంబై, ఆగస్టు 2:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 2న ఐపిఒ ప్రారంభమైంది. ఇది 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. దీనిలో ఒక్కో షేరుకు రూ.72-76 ధర నిర్ణయించారు. కొనుగోలుదారులు కనీసం ఒక్క లాట్ 195 షేర్లను రూ.14,820తో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ ఉద్యోగులు కూడా ఈ ఐపిఒలో పాల్గొనవచ్చు. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.7 రాయితీ ఉంది. ఐపిఒ కేటాయింపు ఆగస్టు 7న ఉంటుంది. షేర్ల కేటాయింపులు జరగని వారికి రీఫండ్ తేదీ ఆగస్టు 8న జరుగుతుంది. మార్కెట్లో లిస్టింగ్ తేదీ ఆగస్టు 9న ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఓలా రూ.6,100 కోట్లు సమీకరించనుంది. వీటిలో రూ.5,500కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు తాజా ఇష్యూ ద్వారా జారీ చేశారు. ఈ ఐపిఒలో పెట్టుబడిదారులు, ప్రమోటర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 8.49 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నారు. వీటిలో భవిష్ అగర్వాల్, దాదాపు 3.8 కోట్ల షేర్లను అమ్మకానికి ఉంచారు. 75శాతం క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేశారు. ఓలా ఎలక్ట్రిక్ పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్‌కు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా రూ.2,763 కోట్లను సమీకరించింది. మొత్తం ఈ ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.1,227.6 కోట్లు దాని సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి, పరిశోధన, ఉత్ప త్తి అభివృద్ధికి 1600 కోట్ల రూపాయల, రుణాలను చెల్లించడానికి 800 కోట్ల రూపాయలను ఉపయోగించనున్నారు. ఈ ఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.